


visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శుక్రవారం | 24 నవంబర్ 2023 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 33

| పేజీలు 10+12+12 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - శరత్ ఋతువు, కార్తీక మాసం శుక్ల ద్వాదశి రా.6.18, రేవతి సా.4.02 వర్జ్యం. ఉ.6.14 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు, దుర్ముహూర్తం ఉ.8.22 నుంచి 9.07 వరకు తిరిగి మ.12.06 నుంచి 12.51 వరకు

## రాజస్థాన్‌లో
# ప్రచార పర్వం ముగింపు

- మోడీ- గెహ్లాట్ పోరులో విజేత ఎవరు ?
- గెహ్లాట్‌ను పదే పదే టార్గెట్ చేసిన ప్రధాని మోడీ
- రాజస్థాన్‌లో పాగాకు బీజేపీ గట్టి ప్రయత్నం
- మళ్లీ అధికార పీఠం కోసం కాంగ్రెస్ హామీల వర్షం
- రేపు పోలింగ్

ఉత్తరాది రాష్ట్రం రాజస్థాన్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి గురువారంతో తెర పడింది. రాజస్థాన్‌లోని 200 అసెంబ్లీ సీట్లకు శనివారం (25న) పోలింగ్ జరగనున్నది. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉన్న ఈ రాష్ట్రంలో ఎలా అయినా పాగా వేసేందుకు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న ఐదు రాష్ట్రాల ఎన్నికలలో బీజేపీ ఆశలు పెట్టుకున్న ఏకైక రాష్ట్రం కూడా ఇదే. దీంతో ప్రధాని నరేంద్ర మోడీ ఇక్కడ తీవ్రంగా ప్రచారం చేశారు. రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో మరొక సారి అధికారం నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఏడు గ్యారంటీలతో మ్యానిఫెస్టో ఇచ్చింది.



6 లో

## ఏపీలో ఆర్థిక అవకతవకలపై
# సీఎం జగన్‌కు హైకోర్టు నోటీసులు




2 లో

- ఎంపీ రఘురామకృష్ణ రాజు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ
- మంత్రులు, అధికారులు మొత్తం 41 మంది ప్రతివాదులకు నోటీసులు
- వ్యక్తిగత ఉద్దేశంతో పిటిషన్ వేశారని ఏజీ శ్రీరామ్ వాదనలు
- ప్రభుత్వం రికార్డులను ధ్వంసం చేసిందని పిటిషన్

## ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు



5 లో

- అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ ఫలితాల ప్రభావం
- 5 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
- 9 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ

## రాహుల్‌కు ఈసీ నోటీసులు



6 లో

- మోడీపై పనౌతీ (దుష్టశక్తి) వ్యాఖ్యలు చేసిన రాహుల్
- రాహుల్ వ్యాఖ్యలపై ఈసీకి బీజేపీ నేతల ఫిర్యాదు
- రేపటి లోగా వివరణ ఇవ్వాలని రాహుల్‌కు ఈసీ ఆదేశం

## ఓబీసీల్లోకి తూర్పు కాపులు?



6 లో

- ఎన్నికల వేళ కేంద్రం మరో బిగ్ ప్లాన్
- గతంలో తూర్పు కాపులను బీసీల జాబితాలో చేర్చిన ప్రభుత్వాలు
- విద్య, ఉద్యోగాల్లో ఓబీసీ రిజర్వేషన్ కోసం తూర్పు కాపుల డిమాండ్
- ఓబీసీ జాబితాలో వారి చేర్పునకు సిఫార్సు చేయనున్న జాతీయ బీసీ కమిషన్

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# పేదల కళ్లలో సంతోషం



2 లో

- గత ప్రభుత్వంలో మొక్కుబడిగా పథకాల అమలు
- పేదలందరికీ విద్య అందించడంలో భాగంగా విద్యాసంస్కరణలు
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి
- వైఎస్సార్ కళ్యాణమస్తు... షాదీ తోఫా నిధులు విడుదల
- వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా కింద ఇప్పటి వరకు 46,062 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.348.84 కోట్లు ప్రభుత్వం జమ

## మద్యం కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై
# విచారణ వాయిదా

- ప్రివిలేజ్ ఫీజు రద్దు చేయాలని ఎక్సైజ్ కమిషనర్ ప్రతిపాదన
- కమిషనర్ ప్రతిపాదనను కేబినెట్ ఆమోదం
- ప్రివిలేజ్ ఫీజు రద్దు చంద్రబాబు వ్యక్తిగత నిర్ణయం కాదు

మద్యం కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్పై హైకోర్టులో విచారణ సోమవారానికి వాయిదా పడింది. ఈ కేసులో ప్రభుత్వం తరపున ఏజీ శ్రీరామ్, చంద్రబాబు తరఫున నాగముత్తు, దమ్మాలపాటి శ్రీనివాస్ గురువారం వాదనలు వినిపించారు.




2 లో

## అంతా ఇంతే!




పదేళ్లుగా రమ్మనని వాళ్లు ఇప్పుడు రమ్మంటున్నారేటి సార్

## బీఆర్ఎస్‌కు
# 70 నుంచి 82 సీట్లు

- కాంగ్రెస్ అంతా గతం
- టీఆర్ఎస్ అంటే భవిష్యత్తు
- ఎవరైనా సుస్థిరమైన సర్కారులని కోరుకుంటారు
- మా పార్టీ వల్లే అది సాధ్యం
- బిజెపి, కాంగ్రెస్‌తో ఒరిగేది ఏమీ లేదు
- మా పాలన, పరిపాలన బ్రహ్మాండం
- అలాంటప్పుడు మమ్మల్ని ఎందుకు ప్రజలు కాదనుకుంటారు
- రాష్ట్ర మంత్రి కేటీఆర్



7 లో

## కేసీఆర్‌తోనే
## గిరిజనులకు సాధికారత



7 లో

- రిజర్వేషన్ల పెంపుతో విద్యా సంస్థల్లో గిరిజన బిడ్డలకు పెరిగిన అడ్మిషన్లు
- 3300 తండాలను గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దిన ఘనత సీఎం కేసీఆర్‌ది
- అంతర్జాతీయ గిరిజన విద్యార్థుల జామ్ కాన్ఫరెన్సులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

## తెలంగాణ ఉద్యమకారులను కేసీఆర్ మోసం చేశారు : బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ఉద్యమకారులను ముఖ్యమంత్రి కేసీఆర్ మోసం చేశారని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. గురువారం ఆయన నిజామాబాద్లో నిర్వహించిన సకల జనుల సంకల్ప సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతోమంది బలిదానాలు అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. నీళ్లు నిధులు నియామకాలు అనే టాత్ తో ప్రారంభమైన తెలంగాణ ఉద్యమం తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత వాటిని పూర్తిగా మరిచిపోయారని విమర్శించారు. తెలంగాణ వస్తే మొదటి ముఖ్యమంత్రి దళితుడే సిఎం అవుతారని ప్రకటించి అధికారంలోకి వచ్చాక కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యారని ఆరోపించారు. తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే తెలంగాణ రూపురేఖలు మారిపోతాయన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా అవినీతిమయమైందని ఆరోపించారు. ఈ పదేళ్లలో ఆయన కుటుంబం మాత్రమే అభివృద్ధి చెందిందని విమర్శించారు. దళితబంధులో ప్రజాప్రతినిధులు 30 శాతం కమీషన్ తీసుకుంటున్నారన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను తెలంగాణలో అమలు చేయడం లేదని ధ్వజమెత్తారు. నరేంద్ర మోదీ హయాంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ ఐదో స్థానానికి ఎగబాకిందన్నారు. గరీబ్ కల్యాణ్ యోజన ద్వారా 80 కోట్లమందికి ఉచిత రేషన్ పంపిణీ చేస్తున్నామన్నారు. కుటుంబ పాలన నుంచి పలు రాష్ట్రాలకు విముక్తి కల్పించామన్నారు. అదే మాదిరి ఇక్కడ కూడా కుటుంబ పాలన నుంచి విముక్తి కల్పిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో సైతం కుటుంబ పాలన అంతమొందించి భారతీయ జనతా పార్టీని గెలిపించాలని కోరారు. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రి చేస్తామని ఈ సందర్భంగా జేపీ నడ్డా హామీ ఇచ్చారు.

# పేదల కళ్లలో సంతోషం



**● గత ప్రభుత్వంలో మొక్కుబడిగా పథకాల అమలు ● పేదలందరికీ విద్య అందించడంలో భాగంగా విద్యాసంస్కరణలు ● ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ● వైఎస్సార్ కల్యాణమస్తు... షాదీ తోఫా నిధులు విడుదల ● వైఎస్సార్ కల్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా కింద ఇప్పటి వరకు 46,062 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.348.84 కోట్లు ప్రభుత్వం జమ**

గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : పేద వర్గాల ప్రజలకు ఆర్థిక సాయం అందించడం సంతోషంగా ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఇప్పటివరకూ మూడు పర్యాయాలు కళ్యాణమస్తు, షాదీ తోఫా అందించామని, గత ప్రభుత్వంలో మొక్కుబడిగా పథకాలు అమలు జరిగాయన్నారు. పేదలు విద్యావంతులు కావాలనే ఈ పథకానికి 10వ తరగతి అర్హత అని, వయసు పరిమితి పెట్టడం వల్ల బాల్య వివాహాలు తగ్గుతాయన్నారు. పేదలందరికీ విద్య అందించడంలో భాగంగా విద్యాసంస్కరణలు తీసుకొచ్చామని, ప్రజలంతా ఉన్నత విద్య వైపునకు వెళ్లడానికే మోటివేషన్ చేయడం ఈ పథకం లక్ష్యం అన్నారు. ఎస్సీ, ఎస్టీ ఆడపిల్లల కుటుంబాలకు రూ.లక్ష ఆర్థిక సాయం, బీసీ కుటుంబాలకు రూ. 50వేల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు వివరించారు. చదువులకు మరింత ఊతమిస్తూ వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా ఆర్థిక సాయాన్ని సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి గురువారం విడుదల చేశారు. ఈ ఏడాది జూలైసెప్టెంబర్ త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన 10,511 జంటలకు వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా కింద రూ. 81.64 కోట్ల ఆర్థిక సాయాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గురువారం క్యాంపు కార్యాలయం నుంచి బటన్ నొక్కి వధువుల తల్లుల ఖాతాల్లో జమ చేశారు. పేద తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించి, వారి వివాహాన్ని గౌరవ ప్రదంగా జరిపించడానికి అండగా నిలుస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని ఆడపిల్లలకు వైఎస్సార్ కళ్యాణమస్తు ద్వారా, మైనార్టీ వర్గాల ఆడపిల్లలకు వైఎస్సార్ షాదీ తోఫా ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్న విషయం తెలిసిందే. పేదల పిల్లలు పెద్ద చదువులు చదవాలన్న ఆలోచనతో వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫాలకు అర్హతలు నిర్ణయించారు. వధూవరులిద్దరు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించాలి. బాల్య వివాహాల నివారణకు పెళ్లి నాటికి అమ్మాయికి 18, అబ్బాయికి 21 సంవత్సరాలు దాటి ఉండాలన్న నిబంధన పెట్టారు. ఇప్పుడు అందిస్తున్న సాయంతో కలిపి వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా కింద ఇప్పటి వరకు 46,062 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.348.84 కోట్లు ప్రభుత్వం జమ చేసింది.

**గతానికీ నేటికీ తేడా :** గత ప్రభుత్వంలో ఈ పరిస్థితి ఎలా ఉండేదని ఒక్కసారి బేరీజు వేసుకుంటే కొన్నివిషయాలు ఆశ్చర్యకరంగా అనిపిస్తాయి. గత ప్రభుత్వం ఏనాడూ నిజాయితీతో, చిత్తశుద్ధితో ఒక మంచి పథకం తీసుకురావాలని, దానివల్ల పేదవాళ్లకు మంచి జరగాలని అడుగులు పడలేదు. ఒక పథకం తీసుకొస్తే ఒక ఉండాలి. ఆ ఉద్దేశం, సంకల్పం మంచిదైతే దేవుడు ఆ సంకల్పాన్ని ఆశీర్వదిస్తాడు. చేసే మంచి మనసుని ఆశీర్వదిస్తాడు. పరిస్థితులు దాన్ని చేయడానికి అన్ని రకాలుగా కలిసి వస్తాయి. అటువంటి మంచి సంకల్పంతో అడుగులు ముందుకు వేసిన పథకం ఈ కళ్యాణమస్తు, షాదీ తోఫా పథకం.

**ఓట్లు కోసం కాదు– విజన్తో అడుగులు :** ఈ పథకం ప్రకటించేటప్పుడు ఎందుకు పదో తరగతి సర్టిఫికెట్, 18 సంవత్సరాలు తప్పని సరి అని నాతో చాలా మంది అన్నారు. అందరికీ ఇస్తే ఎక్కువ ఓట్లు వస్తాయన్నారు. నేను ఒకటే అన్నాను. ఓట్లు అన్నది, ఎన్నికలన్నవి సెకండరీ. లీడర్లుగా మనం ఉన్నప్పుడు మన సంకల్పం మంచిదై ఉండాలి. విజన్ మోస్ట్ ఇంపార్టెంట్. ఈరోజు మనం వేసే ప్రతి అడుగులోనూ విత్తనం వేస్తున్నాం. ఈరోజు ఇదొక ప్రేరణ అంశం కావాలి. 10వ తరగతి సర్టిఫికెట్, 18 ఏళ్లు వధువుకు, 21 ఏళ్లు వరుడికి కనీస వయస్సు ఉండాలని చెబుతామో దానివల్ల బాల్య వివాహాలు పూర్తిగా తగ్గిపోవడమన్నది వాస్తవరూపం దాల్చుతుంది. ఇదొక పరిష్కారం. రెండోది 10వ తరగతి సర్టిఫికెట్ తప్పనిసరి చేయడం వల్ల ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల్ని చదివించేందుకు మరింత ఊతం ఇస్తుంది. అమ్మఒడి అనే పథకం ఇప్పుడు ప్రతి తల్లిని మోటివేట్ చేయిస్తూ తమ పిల్లలను చదివించే విధంగా అడుగులు వేయిస్తుంది.

**విద్యా వ్యవస్థ– సమూల మార్పులు :** ఇప్పుడు గవర్నమెంట్ బడుల రూపురేఖలు మారుతున్నాయి. వాటిలో ఇంగ్లీషు మీడియం చదువులు వచ్చాయి. నాడు నేడుతో రూపురేఖలు మారుతున్నాయి. 6వ తరగతి నుంచి ఏకంగా డిజిటల్ బోధనను క్లాస్రూమ్లోనే అందుబాటులోకి తీసుకువస్తూ ఐఎఫ్పీల బోధన కూడా అందుబాటులోకి వచ్చింది. 3వ తరగతి నుంచి సబ్జెక్ట్ టీచర్ కాన్సెప్ట్, 8వ తరగతి పిల్లలకు ట్యాబ్స్, బైలింగువల్ టెక్ట్స్బుక్స్తో పిల్లలు గొప్పగా ఎదగాలని తాపత్రయపడుతూ అడుగులు వేస్తున్నాం.

**తల్లులనూ మోటివేట్ చేస్తూ :** వీటన్నింటికీ తోడుగా పిల్లలను బడులకు పంపేవిధంగా తల్లులను మోటివేట్ చేస్తూ అమ్మ ఒడి తెచ్చాం. దీనివల్ల తల్లులు తమ పిల్లలను బడులకు పంపేలా మోటివేట్ అవుతున్నారు. 10వ తరగతి సర్టిఫికెట్ తప్పనిసరి చేయడం వల్ల కచ్చితంగా పదో తరగతి వరకు చదువుతారు. 18 సంవత్సరాల వరకు ఆగాలి, అమ్మ ఒడి వర్తిస్తుంది కాబట్టి పిల్లలను ఇంటర్ కూడా చదివిస్తారు. దానివల్ల తల్లిదండ్రులకు నష్టం లేదు. అమ్మ ఒడి ద్వారా ఆదాయం వస్తుంది. ఒక్కసారి ఇంటర్ వరకు పిల్లలను చదివించాక ఆ తర్వాత విద్యా దీవెన, వసతి దీవెన అందుబాటులో ఉన్నాయన్నది మెదడుకు తడుతుంది. అప్పుడు విద్యాదీవెన వీటి ద్వారా పూర్తి ఫీజు అందుతుందని, రూపాయి కూడా ఖర్చు లేకుండా పిల్లలను చదివించగలమని తడుతుంది. అంతే కాకుండా కాలేజీలలో పిల్లలను చేరిస్తే... వసతి దీవెన కింద రూ.20 వేల వరకు సంవత్సరానికి వస్తుందన్నది తడుతుంది. అప్పుడు పిల్లల్ని గ్రాడ్యుయేషన్ వరకు చదివించేందుకు తల్లిదండ్రులు మోటివేట్ అవుతారు. అప్పుడు గ్రాడ్యుయేట్స్ అయ్యే దాకా పిల్లలను తీసుకుపోయే కార్యక్రమం జరుగుతుంది. ఒక్కసారి పిల్లలు గ్రాడ్యుయేట్ స్థాయిలోకి చదివించగలగడం వల్ల అప్పుడు జనరేషన్ చేంజ్ వస్తుంది.

**చదువు– పిల్లల తలరాతలు మార్చే అస్త్రం :** చదువు అనే అస్త్రంతో పిల్లల తలరాతలు మార్చే గొప్ప వ్యవస్థ పరిస్థితి ఏర్పడుతుంది. పిల్లలు పేదరికం నుంచి బయటపడే గొప్ప పరిస్థితి కూడా ఏర్పడుతుంది. వీటన్నింటినీ మనసులో పెట్టుకొని ఈ పథకం తెచ్చాం. గతంలో మనం అధికారంలోకి రాక మునుపు ఇదే పథకానికి పదో తరగతి ఇన్సిస్ట్ చేసే పరిస్థితి లేదు. అది కూడా అరకొరగా ఇచ్చారు. 2018కి పథకమే పక్కన పడేశారు. ఇంత మందికి ఇచ్చే పరిస్థితి ఎప్పుడూ లేదు, ఎప్పుడిస్తారో తెలియదు. ఇచ్చేదాంట్లో పారదర్శకత, మోటివేషన్, చిత్తశుద్ధి లేదు. కానీ ఈరోజు మనం చిత్తశుద్ధి, మోటివేషన్తో పారదర్శకతతో ప్రతి ఒక్కరికీ మంచి చేయాలని, ఏ ఒక్కరు మిస్ కాకూడదనే తపన, తాపత్రయంతో ప్రతి క్వార్టర్ అయిపోయిన వెంటనే ఒక నెల వెరిఫికేషన్, దాని తర్వాత మరుసటి నెల కల్యాణమస్తు, షాదీ తోఫా తల్లుల ఖాతాల్లో జమ చేసే పద్ధతి తెచ్చాం. దీనివల్ల గొప్ప మార్పు జరుగుతుంది.

**చదువులను ప్రోత్సహించేందుకు :** ఇక ఈ కార్యక్రమంలో గతంలో మైనార్టీలకు రూ.50 వేలు మాత్రమే.. కొంత మందికే ఇచ్చారు. అది కూడా ఎప్పుడిస్తారో తెలియదు. ఇవాళ మనం మైనార్టీలకు ఏకంగా లక్ష రూపాయలు ఇస్తున్నాం. అది కూడా పదో తరగతి పాస్ అయ్యుండాలని చెబుతున్నాం. పిల్లలను చదివించడం కోసం ఈ రూ. 1లక్ష మైనార్టీలకు ఊతమిచ్చే అంశం అవుతుంది. వికలాంగులకు రూ. 1.50 లక్షలు ఈ పథకం ద్వారా ఇస్తున్నాం. ఎస్సీలకు గత ప్రభుత్వం రూ.40వేలు మాత్రమే ఇస్తే మనం రూ.1లక్ష ఇస్తున్నాం. ఎస్టీలకు కూడా గత ప్రభుత్వంలో రూ.50 వేలు ఇస్తే మనం రూ.1లక్ష ఇస్తున్నాం. బీసీలకు రూ.35వేలు మాత్రమే ఇచ్చే పరిస్థితి నుంచి ఇప్పుడు రూ.50 వేలు ఇస్తున్నాం. ఎస్సీ ఎస్టీలకైతే... కులాంతర వివాహాలకు అయితే ఏకంగా రూ.1.20 లక్షలు ఇస్తున్నాం. ఇలా చదువులను ప్రోత్సహించడం కోసం, తల్లిదండ్రులంతా పిల్లల్ని చదివించే దిశగా అడుగులు వేయించేలా చేస్తున్నాం. దీనివల్ల ఇప్పుడు పెళ్లి చేసుకుంటున్న వాళ్లందరికీ కూడా మంచి జరగాలని మనసారా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమం ఇంకా ప్రజల్లోకి పోయే కొద్దీ చాలా మందికి మోటివేషన్ దిశగా అడుగులు వేయించాలని తపన, తాపత్రయం పడుతున్నాం. దేవుడు ఇటువంటి మంచి కార్యక్రమానికి ఎప్పుడూ ఆశీర్వదించాలని కోరుతూ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం అన్నారు.

# కాంగ్రెస్ పార్టీని పాతరేద్దాం

**● కారును గెలిపిద్దాం! ● కాంగ్రెస్ వస్తే మూడు గంటల కరెంట్ ● వికారాబాద్లో గెలువని వారు జహీరాబాద్లో గెలుస్తారా? ● అభివృద్ధి బిఆర్ఎస్తోనే సాధ్యం ● 50 ఏళ్ళు పాలించి ఏం చేశారు..? ● ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్**




జహీరాబాద్/ సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, ప్రజా సేవలో ప్రజల్లోనే ఉంటూ ఎప్పుడు నిరుపేదల అభివృద్ధి కోసం ప్రజలతో కలిసి మెలసి ఉంటూ, వారిని పలుకరిస్తూ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ప్రజా నాయకుడు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొనింటి మాణిక్ రావు అని సీఎం కేసీఆర్ అని, జహీరాబాద్ గడ్డపై మరోసారి బిఆర్ఎస్ పార్టీ విజయం ఖాయమని సీఎం కేసీఆర్ అన్నారు. గురువారం జహీరాబాద్ లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ ఆత్మ స్థైర్యంతో అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రజల మధ్య ఉంటూ ప్రజా సేవకు అంకితమైన నాయకుడు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాణిక్ రావుఅని, జహీరాబాద్ నియోజకవర్గంలో ప్రజలకు సేవకునిగా ఉండాలనే మంచి మనస్సు కలిగిన వ్యక్తి అని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నాయని, 50 పాలించిన కాంగ్రెస్ పార్టీని పాతరేద్దామని ప్రజలకు పిలువునిచ్చారు. పల్లె పల్లెనా పల్లేర్లు మొలిచే తెలంగాణ లోనా, పల్లె కన్నీరు పెడుతుందో కనిపించని కుట్రల అమ్మా తెలంగాణమా.. ఆకలి కేకల రాజమా..? అంటూ ప్రజా వాగ్గేయ కారులు... నాటి తెలంగాణ ప్రజల కన్నీటి గాథలను కళ్లకు కట్టారని, రైతుల కష్టాలపై గళమెత్తారని, నాడు వలసలు ఎట్లుండె..? పల్లె అస్థిత్వం ఎట్లుండె..? కూలన్న బ్రతుకు ఎట్లుండె..? డ్రైవర్ అన్న కుటుబం ఎట్లుండె. .? తెలంగాణ ఉద్యమ సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆంధ్ర పాలకుల మోచేతి నీళ్లు తాగినోళ్ళు ఇప్పుడు నీతులు చెబుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ 50ఏళ్ళు పాలించి ఏం అభివృద్ధి చేశారని, తలుచుకుంటే గుండె ముక్కలైతది కదూ... కానీ ఉద్యమ లక్ష్యం నీళ్లు, నిధులు, నియమాలు, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేపట్టిన తరువాత వ్యవసాయం, సాగునీటి రంగంపై దృష్టి సారించి, వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం జరిగిందన్నారు. మిషన్ కాకతీయ పథకం అమలు చేసి చెరువులను ప్రతిష్టం చేశారని, తూములు, పంట కాలువలకు మరమ్మతులు, చేయించారని, నదులపై ప్రాజెక్టులు, వాగులపై వీలైన ప్రతి చోట చెక్ డ్యామ్ లు నిర్మించారని గుర్తు చేశారు. అభివృద్ధి సంక్షేమ పథకాలలో తెలంగాణ రోల్ మోడల్ అని, ప్రాజెక్టులు, చెక్ డ్యామ్ ల నిర్మాణంతో సాగు నీటి కొరత తీరిందన్నారు. ప్రతి పేద వాడికి సొంతింటి కలను నేరవేర్చేందుకు ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకాన్ని ప్రవేశ పెట్టిందని, ఖాళీ స్థలం ఉన్న వారికి గృహలక్ష్మి పథకంతో రూ. 3లక్షల పథకాన్ని అమలు చేసిందని గుర్తు. రైతులకు 24 గంటల వ్యవసాయాని కరెంట్ ఇచ్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. సంగమేశ్వర ప్రాజెక్టు, బసవేశ్వర ప్రాజేక్టు ద్వారా జహీరాబాద్, నారాయణఖేడ్ ప్రాంతాలకు సాగు నీరు ఇవ్వడం జరుగుతుందన్నారు. స్వర్గీయ మాజీమంత్రి నా మిత్రుడు మహ్మద్ పరీదుద్దిన్ మన నుంచి దూరం కావడం చాల భాదకరమని, వారి తనయుడు మహ్మద్ తన్వీర్ కార్పొరేషన్ చైర్మన్ పదవీ ఇవ్వడం జరిగిందని, ప్రజా సేవను గుర్తించి వారికి మంచి ఉన్నతమైన పదవులు త్వరలోనే ఇవ్వడం జరుగుతుందని, జహీరాబాద్ ప్రాంతం ప్రజలు మాణిక్ రావు ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. జహీరాబాద్ గడ్డ గులాబీ జెండా అనే నినాదంతో కదం తొక్కలని, వికారాబాద్ లో చెల్లని వారు... జహీరాబాద్ లో చెల్లుతారా.. అని ప్రశ్నించారు.? మరోసారి మాణిక్ రావును భారీ మెజారిటీతో గెలిపిస్తే జహీరాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధిలో ప్రపంచంలోనే నెం. 1గా చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజ మంత్రి హరీష్ రావు, ఎంపి బి బి పాటిల్, కార్పొరేషన్ చైర్మన్ లు తన్వీర్, నరోత్తమ్, మాజీ చైర్మన్ దేవి ప్రసాద్, మండలాల పార్టీ అధ్యక్షులు, ఎంపిపి లు, జడ్పీటీసీలు, ఎంపిటిసిలు, సర్పంచ్ లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంలో సర్కార్ సక్సెస్

**● మరోసారి ఆశీర్వదించండి ● రాబోయే రోజుల్లో గీత కార్మికులకు లూనాలు ఇప్పిస్తాం ● మంత్రి హరీశ్ రావు ● కాంగ్రెస్, బిజెపి దొందు దొందే అని వ్యాఖ్య ● రెండు పార్టీల కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపు**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు వచ్చాక ప్రజల ఇబ్బందులను తీర్చడంలో విజయవంతం కావడం జరిగిందని రాష్ట్ర ఆర్థిక, వైద్య ,ఆరోగ్యశాఖల మంత్రి హరీష్ రావు తెలియజేశారు.ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో మరోసారి భారత రాష్ట్ర సమితి పార్టీని ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు .గురువారం ఆయన సంగారెడ్డి తో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన పార్టీ ప్రచార కార్యక్రమాలలో విస్తృతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ,బిజెపిల వాగ్దానాలు అన్ని బూటకమని ఆరోపించారు. వాళ్ళ మాటలు నమ్మవద్దని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అధికారం కోసం ప్రజలను మోసం చేయడం, అడ్డగోలు వాగ్దానాలకు దిగడం అవసరమా అంటూ ఆయన ఆ రెండు పార్టీలను సూటిగా నిలదీశారు.తాటిచెట్టుకి పన్ను రద్దు చేశాం,కాంగ్రెస్ ప్రభుత్వంలో అయితే నెల నెలా మామూళ్లు కట్టాలన్నారు. కానీ కల్లు డిపోల వైపు కన్నెత్తి చూడకుండా చేసిందని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు.రాబోయే రోజుల్లో గీతా కార్మికులకు లూనా లు ఇప్పిస్తామన్నారు.సంగారెడ్డిలో జగ్గారెడ్డి గెలిచి హైదరాబాద్లో పడ్డాడని,ఓడిపోయిన చింతా ప్రభాకర్ జనాలతోనే ఉన్నాడని పేర్కొన్నారు. ఈ ఐదేళ్లలో జగ్గారెడ్డి ఒక్క ఊరు కూడా తిరగలేదని విమర్శించారు. మూడు కోట్ల రూపాయలతో ట్యాంక్ బండ్ పై సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహం పెడుతున్నామన్నారు. గౌడల సంక్షేమానికి బీఆర్ఎస్ కట్టుబడి ఉందన్నారు. శ్రీనివాస్ గౌడ్, స్వామి గౌడ్లకు రాజకీయ ప్రాధాన్యత ఇచ్చిందని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో పని చేసే వారిని దీవించాలని విజ్ఞప్తి చేశారు.

ఎన్నికలు రాగానే కాంగ్రెస్ ,బిజెపిలు ప్రజల మీద పడుతున్నారని ఎద్దేవా చేశారు. ఇన్ని రోజులు ఆ రెండు పార్టీలు ఎక్కడున్నాయని మంత్రి సూటిగా నిలదీశారు .కాంగ్రెస్ పార్టీ కల్లబొల్లి మాటలు చెబుతూ ప్రజలను పెద్ద ఎత్తున మరోసారి చీటింగ్ చేయడానికి ముందుకు వస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి లాంటి వాళ్ళ నాయకత్వంలో కాంగ్రెస్ ఉండడం దుర్మార్గమని చెప్పారు. ఓటు అనే ఆయుధంతో ఇలాంటి స్వార్థపరులకు, తెలంగాణ ద్రోహులకు బుద్ధి చెప్పి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని పిలువునిచ్చారు

### ఏపీలో ఆర్థిక అవకతవకలపై

## సీఎం జగన్కు హైకోర్టు నోటీసులు



వెలగపూడి, సూర్య బ్యూరో ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్లో ఆర్థిక అవకతవకలు జరిగాయంటూ ఎంపీ రఘురామకృష్ణ రాజు దాఖలు చేసిన పిటిషన్పై హైకోర్టు విచారణ చేపట్టింది. ముఖ్యమంత్రి జగన్ సహా పలువురు మంత్రులు, అధికారులు మొత్తం 41 మంది ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. అనంతరం విచారణను డిసెంబర్ 14కి వాయిదా వేసింది. రాష్ట్రంలో అమలవుతున్న పథకాల మాటున ఆర్థిక అవకతవలు జరుగుతున్నాయని, దీనిపై సీబీఐతో విచారణ జరిపించాలని రఘురామ తన పిటిషన్లో పేర్కొన్న సంగతి తెలిసిందే. ప్రభుత్వం తరవున ఏజీ శ్రీరామ్ వాదనలు వినిపించారు. ప్రజా ప్రయోజనం లేకుండా వ్యక్తిగత ఉద్దేశంతో పిటిషన్ వేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. పిటిషన్కు విచారణ అర్హత లేదని వివరించారు. మరోవైపు పిటిషన్ వేయగానే ప్రభుత్వం కొన్ని రికార్డులను ధ్వంసం చేసిందని పిటిషన్ తరవు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం 41 మంది ప్రతివాదులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశిస్తూ విచారణను వాయిదా వేసింది.

### మద్యం కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్పై

## విచారణ వాయిదా




అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : మద్యం కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్పై హైకోర్టులో విచారణ సోమవారానికి వాయిదా పడింది. ఈ కేసులో ప్రభుత్వం తరవున ఏజీ శ్రీరామ్, చంద్రబాబు తరఫున నాగముత్తు, దమ్మాలపాటి శ్రీనివాస్ గురువారం వాదనలు వినిపించారు. ప్రివిలేజ్ ఫీజు రద్దు చేయాలని ఎక్సైజ్ కమిషనర్ ప్రతిపాదన పంపారని, కమిషనర్ ప్రతిపాదనను కేబినెట్ ఆమోదించిందని న్యాయవాది నాగముత్తు కోర్టుకు తెలిపారు. ఫైల్పై అప్పటి రెవెన్యూ స్పెషల్ సీఎస్ సంతకాలు చేశారని వివరించారు. ప్రివిలేజ్ ఫీజు రద్దు చంద్రబాబు వ్యక్తిగత నిర్ణయం కాదని పేర్కొన్నారు. ఇరు వైపులా వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను ఈనెల 27కి వాయిదా వేసింది.

### అరాచక పాలనపై తీర్పు ఇచ్చే

## సమయం ఆసన్నమైంది : విజయశాంతి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః అరాచక బీఆర్ఎస్ పాలనపై తీర్పు ఇచ్చే సమయం ఆసన్నమైందని కాంగ్రెస్ మహిళా నేత విజయశాంతి అన్నారు. వరంగల్ వెస్ట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి తరవున విజయశాంతి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి ఆమె మాట్లాడారు. భూ, మైనింగ్ మాఫియాను కేసీఆర్ ప్రోత్సహించారు. ప్రాజెక్టుల పేరుతో అవినీతి చేశారు. డబుల్ బెడ్రూం ఇళ్ల పథకం పేరుతో అవినీతికి పాల్పడ్డారు. టీఎస్పీఎస్ పేపర్ లీక్లో కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయే పరిస్థితికి వచ్చింది. ప్రజలు ఏమైపోయినా పర్వాలేదు... కేసీఆర్కు డబ్బే ముఖ్యం. లిక్కర్ స్కామ్లో ఇతరులను అరెస్టు చేశారు కానీ... కవితను అరెస్టు చేయలేదు. కేసీఆర్ కుటుంబం బరితెగించింది. అందరికీ చుక్కలు చూపించే నా వరంగల్ వాసులను కూడా కేసీఆర్ మోసం చేశారు. వరంగల్ వాసులు కేసీఆర్కు గుణపాఠం చెప్పాలి. కేసీఆర్ను గద్దె దించాల్సిందే. ఒక్కరికి కూడా డబుల్ బెడ్రూం ఇల్లు ఇవ్వని స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యేను ఓడించాలి. అని విజయశాంతి పిలువునిచ్చారు. సంక్షేమం అంటేనే కాంగ్రెస్. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్. బీజేపీ వాళ్లు సామదాన దండోపాయాలు ఉపయోగించి బీఆర్ఎస్ను అధికారంలోకి తేవాలని చూస్తున్నారు. అవినీతి కేసీఆర్పై చర్యలు తీసుకోకుండా బీజేపీ కాపాడుతోంది. బీఆర్ఎస్–బీజేపీ తోడు దొంగలు. అని విజయశాంతి విమర్శించారు.

## కేసీఆర్ ఉద్యోగాలు భర్తీ చేస్తానని.. మాట తప్పాడు

### పాండిచ్చేరి మాజీ ముఖ్యమంత్రి నారాయణస్వామి

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ సీఎం కేసీఆర్ఉద్యోగాలు భర్తీ చేస్తానని.. మాట తప్పాడని పాండిచ్చేరి మాజీ ముఖ్యమంత్రి నారాయణస్వామి అన్నారు. గురువారం నాడు ఆయన కామారెడ్డి జిల్లాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ...పదేళ్ల క్రితం సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ ఒక్కటి కూడా నెరవేర్చలేదు. దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని సీఎం కేసీఆర్ మాట తప్పడు. దేశంలోనే సచివాలయానికి పోకుండా ఇంటి నుంచి పని చేసే ఏకైక ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ మాత్రమే. ఉద్యోగాలు భర్తీ చేస్తా అని మాట తప్పి, నిరుద్యోగ భృతిని ప్రకటించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారెంటీలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తాం అని నారాయణస్వామి పేర్కొన్నారు

### తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి

## రావడం ఖాయం : భట్టి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని ప్రకటించారు. మహేశ్వర నియోజకవర్గం, తుప్పగూడలో జరిగిన పార్టీ బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ప్రతిపక్షాల భూటకపు మాటలను తిప్పి కొట్టాలని కాంగ్రెస్ శ్రేణులకు భట్టి విక్రమార్క పిలుపిచ్చారు. తెలంగాణ ఆర్థిక పరంగా బలమైన రాష్ట్రం అయినందున సుభిక్షమైన పాలన అందించాలన్నది తమ లక్ష్యమని స్పష్టం చేశారు. తర్వాత పార్టీ అభ్యర్థి కేఎల్ఆర్ మాట్లాడతూ మహేశ్వరంలో కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు. కేఎల్ఆర్ను ఎమ్మెల్యేగా గెలుపించుకుంటే అందరికీ మేలు జరుగుతుందని పలువురు కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులను కేసీఆర్ మోసం చేశారు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ఉద్యమకారులను ముఖ్యమంత్రి కేసీఆర్ మోసం చేశారని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. గురువారం ఆయన నిజామాబాద్లో నిర్వహించిన సకల జనుల సంకల్ప సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతోమంది బలిదానాలు అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. నీళ్లు నిధులు నియామకాలు అనే టాక్ తో ప్రారంభమైన తెలంగాణ ఉద్యమం తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత వాటిని పూర్తిగా మరిచిపోయారని విమర్శించారు. తెలంగాణ వస్తే మొదటి ముఖ్యమంత్రి దళితుడే సిఎం అవుతారని ప్రకటించి అధికారంలోకి వచ్చాక కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యారని ఆరోపించారు. తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే తెలంగాణ రూపురేఖలు మారిపోతాయన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా అవినీతిమయమైందని ఆరోపించారు. ఈ పదేళ్లలో ఆయన కుటుంబం మాత్రమే అభివృద్ధి చెందిందని విమర్శించారు. దళితబంధులో ప్రజాప్రతినిధులు 30 శాతం కమీషన్ తీసుకుంటున్నారన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను తెలంగాణలో అమలు చేయడం లేదని ధ్వజమెత్తారు. నరేంద్ర మోదీ హయాంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ ఐదో స్థానానికి ఎగబాకిందన్నారు. గరీబ్ కల్యాణ్ యోజన ద్వారా 80 కోట్లమందికి ఉచిత రేషన్ పంపిణీ చేస్తున్నామన్నారు. కుటుంబ పాలన నుంచి పలు రాష్ట్రాలకు విముక్తి కల్పించామన్నారు. అదే మాదిరి ఇక్కడ కూడా కుటుంబ పాలన నుంచి విముక్తి కల్పిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో సైతం కుటుంబ పాలన అంతమొందించి భారతీయ జనతా పార్టీని గెలిపించాలని కోరారు. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రి చేస్తామని ఈ సందర్భంగా జేపీ నడ్డా హామీ ఇచ్చారు.

# రాష్ట్రం తెచ్చినం -మార్పు చూసినం

- పాలన పరాయి వాళ్ళ చేతుల్లోకి వెళ్లొద్దు
- వాళ్లదంతా ఢిల్లీ రిమోట్ కంట్రోల్
- ఆలోచించి ఓటెయ్యండి
- బి ఆర్ ఎస్ ను ఆశీర్వదించండి1
- సొంత రాష్ట్రంలో ఇంకా అద్భుతాలు సృష్టించాలి
- మరిన్ని ఆవిష్కరణలకు సిద్ధమవుదాం కాంగ్రెస్ పార్టీతో జాగ్రత్త
- ఎన్నికల సమయంలో దండులా వచ్చింద్రు ఇష్టం వచ్చినట్టుగా అబద్ధాలు చెబుతున్నరు
- 70 ఏళ్లలో ఏం చేసింద్రు ధరణి వుండాలంటే బీఆర్ఎస్ మళ్లీ రావాల్సిందే

తెలంగాణ బ్యూరో ప్రతినిధి, హైదరాబాద్/పటాన్ చెరు/రంగారెడ్డి: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితరెడ్డికి తాను ఒక మంత్రిననే గర్వమే లేదు. ఆమె తన నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎంతో కష్టపడి పని చేశారు. ఇలాంటి ఎమ్మెల్యేను నేను ఇప్పటి వరకు ఎక్కడ చూడలేదు. సబితకు భూదేవికి ఉన్నంత ఓపిక ఉంది. అని గురువారం నాడు మహేశ్వరం నియోజకవర్గంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ సబితమ్మను ప్రశంసలతో ముచ్చెత్తారు. ఉదయం వర్షం పడుతున్నా... మీరంతా సబితమ్మకు మద్దతుగా ఇచ్చి ఈ సభను సక్సెస్ చేసిన తీరు చూస్తుంటేనే సబిత గెలుపు ఖాయమైపోయింది. ఇక మీరంతా కలిసి సబితకు మద్దతుగా ఉండి భారీ మెజార్టీ వచ్చేలా చూడాలి. ప్రతిరోజు మీతో కలిసి ఉండే వ్యక్తి సబితమ్మ. ఆమెకు ఎంత ఓపిక ఉంటదో మీకు తెలుసు. భూదేవీకి ఎంత ఓపిక ఉంటదో సబితకు కూడా అంత ఓపిక ఉంటుంది. మహేశ్వరం నియోజకవర్గం ప్రజల బాగోగులు తప్పా... ఆమెకు వేరే వ్యాపకం లేదు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉంది. పొద్దున్నే తెల్లారి నుంచి మొదలుకుంటే రాత్రి 12 గంటల వరకు మీతోనే ఉండి అర్ధరాత్రి ఇంటికి చేరుకుంటారు. అనునిత్యం మీతో కలుస్తారు. మాట్లాడుతారు. వారి పరిధిలో ఉన్న పని వారే మంత్రిగా దగ్గరుండి చేయిస్తరు. వారి పరిధి దాటి ఉంటే పట్టుబట్టి ఆ పని తన దగ్గరకు తీసుకొచ్చి చేయించే దాకా వదిలిపెట్టరు అని కేసీఆర్ తెలిపారు. అంతకు ముందు ప్రజా ఆశీర్వాద సభకు విచ్చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్కు మంత్రి సబితా ఇంద్రారెడ్డి పలువురు నాయకులతో కలిసి హెలిప్యాడ్ వద్ద స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ తీగల అనిత రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, యువ నాయకులు కార్తీక్ రెడ్డి, కౌశిక్ రెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రాన్ని తేవడమే కాకుండా, అద్భుతమైన మార్పులు కూడా చూస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పేర్కొన్నారు. మరిన్ని వినూత్నమైన ఆవిష్కరణలు సృష్టించే దిశగా తెలంగాణ సమాజం ముందుకు సాగాల్సిన అవసరం ఎం తైనా ఉందని చెప్పారు. కన్న కలలన్నీ సహకారం కావాలి అంటే ప్రస్తుత ఎన్నికల్లో కచ్చితంగా భారత రాష్ట్ర సమితి పార్టీని మూడోసారి గెలిపించాల్సిన చారిత్రాత్మకమైన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని స్పష్టం చేశారు. గురువారం ఆయన వికారాబాద్, మహేశ్వరం, పటాన్ చెరు, జహీరాబాద్ లలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలలో పాల్గొన్నారు. మరోసారి కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగారు. ఈ రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ రూపంలో శని పట్టు కున్నట్టుగా కనిపి స్తున్నదని మండి పడ్డారు. ఓటు అనే వజ్రాయుధంతో ప్రజ లు విశ్వ రూపాన్ని ప్రదర్శించాలని, కాం గ్రెస్ పార్టీకి శంకరగిరి మాన్యాలు పట్టించాలని పిలువునిచ్చారు. ఎన్ని కలు రాగానే ఇష్ట మొచ్చినట్లుగా అబ ద్ధాలు చెబుతున్నా రని మండిపడ్డారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, ధరణి వుండాలంటే బీఆర్ఎస్నే గెలిపించాలని ముఖ్యమంత్రి పిలువునిచ్చారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచినా రావాల్సినంత పరిణతి రాలేదన్నారు. ఎన్నికల్లో అభ్యర్థులతో పాటు వారి పార్టీ చరిత్ర కూడా చూడా లని, ప్రజల గురించి ఏ పార్టీ ఎలా ఆలోచిస్తుందో గమనించి ఓటు వేయాలని కేసీఆర్ పిలువునిచ్చారు. గడిచిన పదేళ్లకాలంలో తెలంగాణలో ఏం మార్పు వచ్చిందో బేరీజు వేయాలని, కంటి వెలుగు కార్యక్రమం కింద 3 కోట్ల మందికి కంటి పరీక్షలు చేయించామని



కేసీఆర్

తెలిపారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, ధరణి వుండా లంటే బీఆర్ఎస్నే గెలిపించాలని ముఖ్య మంత్రి పిలువునిచ్చారు. ధరణి తీసేస్తే మళ్లీ లంచాల కాలం వస్తుందని కేసీఆర్ హెచ్చరించారు. కాంగ్రెస్ తీరు వంటలు చేసి పెట్టండి, మేము వడ్డిస్తా మన్న చందంగా వుందని విమర్శించారు. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తున్నం దునే రాష్ట్రంలో సంపద పెరిగిందని, ఇందుకోసం బీఆర్ఎస్ ఎంతో శ్రమించిందని కేసీఆర్ తెలిపారు. కానీ దానిని తుంచడానికి కాంగ్రెస్ పార్టీ మళ్లీ కుట్రలు చేస్తోందని,బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే పింఛన్ పెంచుతామని కేసీఆర్ హామీ ఇచ్చారు. ఫాక్స్కాన్ పరిశ్రమతో లక్ష మంది యువతకు ఉద్యోగాలు వస్తాయని, ఔటర్ చుట్టూ త్వర లోనే పైప్లైన్ రాబోతోందని కేసీఆర్ వెల్లడిం చారు. రైతుబంధును ఎకరానికి రూ.16 వేలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ధరణిని తీసేసి కాంగ్రెస్ దాని స్థానంలో భూమాతను తెస్తామంటోం దని,అది భూమాత కాదని భూమేత అంటూ కేసీఆర్ ఎద్దేవా చేశారు.వికారా బాద్లో చెల్లని రూపాయి జహీరాబాద్లో చెల్లుతుందా అని సీఎం కేసీఆర్ ప్రశ్నిం చారు. ఇక్కడ కాంగ్రెస్ నుంచి పోటీచేసే ఆయనది వికారాబాద్. మన దగ్గర లీడర్లు లేరని వికారా బాద్ నుంచి సేపోయి తెచ్చు కోవన్నా ? ఏం అవసరం ఉన్నది మనకు? ఒక్కమాట ప్రజలు చెప్పాలి. వికారాబాద్లో చెల్లని రూపాయి జహీరాబాద్లో చెల్లుతుందా? వాళ్లకే వికారం అనిపించి వాళ్లే అక్కడి నుంచి వెళ్లగొట్టారు. రెండుసార్లు ఓడగొట్టారు. మళ్లీ జహీరా బాద్లో చెల్లుతదా? లోకల్ లీడర్ మాణిక్రావు కావాలా..? వికారాబాద్ ఆయన కావాలా? ఇది జహీరాబాద్ ప్రజల ఆత్మగౌరవ పరీక్ష ఇది అని సీఎం అన్నారు. లోకల్ మనిషిని వదిలి పరయోడిని గెలిపిస్తే ఇజ్జత్ ఉంటదా? లోకల్ మని షిని వదిలి పరాయోడిని గెలిపిస్తే మనకు ఏమన్నా ఇజ్జత్ ఉం టదా అని సూటిగా ప్రశ్నించారు. మాణి క్రావు సౌమ్యుడు, చాలా పద్ధతి మనిషి, ఎవరినీ నష్టపెట్టేవాడు కాదు,అందరితో కలిసి ఉండేవాడు అన్నారు. ఎమ్మెల్యేగా గెలువంగనే హైద రాబాద్లోపోయి పడేటోడు కాదని, ప్రజల మధ్యనే ఉం టడని ,మంచి వ్యక్తి అయిన మణిక్రావును భారీ ఓట్ల మెజారిటీతో గెలిపించాల న్నారు. తాను చెప్పిన విష యాలపై ఆలోచించి ప్రజల్లో చర్చ పెట్టాలని,మంచి ఏ రోజుకైనా మంచే అవుతుందని ,చెడు చెడే అయితది కాబట్టి జాగ్రత్త అంటూ ఆయన హెచ్చరించారు.



# కేసీఆర్కు చర్లపల్లి జైలులో డబుల్బెడ్ రూం కట్టిస్తా

- కల్వకుంట్ల కుటుంబానికే బంగారు తెలంగాణ
- ప్రజలకు బొందల తెలంగాణగా మారింది
- దుబ్బాకకు రావలసిన నిధులు మామ అల్లుళ్ళు సిద్దిపేటకు తరలించుకు పోయిండ్రు

తెలంగాణ బ్యూరోప్రతినిధి: దుబ్బాకకు రావలసిన నిధులు మామ అల్లుళ్లు సిద్దిపేటకు తరలించుకు పోయింద్రని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావుపై ఆరోపించారు. గురువారం దుబ్బాక నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ విజయభేరీ సభలో రేవంత్ మాట్లాడారు. మూడేం డ్లలో రఘునందన్ రావు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన మాట తప్పిన బీజేపీ ఎమ్మెల్యేకు ఓటు అడిగే హక్కు లేదన్నారు. బీజేపీ రాజకీయ కుమ్ములాటల్లో రఘునం దన్ మునిగిపోయారని అన్నారు. కేసీఆర్ కుటుంబానికే బం గారు తెలంగాణ అని, ప్రజలకు బొందల తెలంగాణగా మారిం దని రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను బక్కోన్ని అని అంటున్నాడు కేసీఆర్. బక్కోనికి బుక్కెడు బువ్వ, రెండు పెగ్గుల మందు కావాలి. కానీ 10 వేల ఎకరాలు మింగినవ్. ఆ పక్క హరీశ్ రావు, మరోపక్క కేటీఆర్ ఉండి దుబ్బాకను ఎందుకు బంగారు తునుక చేయలేదు అని టీపీసీసీ చీఫ్ ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500 లకే గ్యాస్ సిలిండర్, ఆడపిల్ల పెళ్లికి లక్ష రూపాయలు, తులం బంగారం, వ్యవసాయానికే కాదు గృహావసరాలకు 200 యూనిట్ల కరెంట్ ఉచితంగా అందజేస్తామన్నారు. కాంగ్రెస్ వస్తే రైతుబంధు రాదని కేసీఆర్ చెబుతున్నారని... కేసీఆర్ మతిపోయి మాట్లాడుతుండో.. మందేసి మాట్లాడుతుండో తెలియడం లేదని విరుచుకు పడ్డారు. రైతుకే కాదు.. భూమి లేని పేదలకు కూడా రూ.12 000 రైతు బంధు ఇస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల విద్యకు రూ.5 లక్షలు అందజేస్తామ న్నారు. ఈ నెల కేసీఆర్ ఉంటే 2 వేలే అని.. వచ్చేనెల కేసీఆర్ సర్కారును బొంద పెడితే రూ.4 వేలు ఇస్తానని హామీ ఇచ్చారు. కేసీఆర్కు కూడా చర్ల పల్లి జైలులో డబుల్ బెడ్ రూం ఇల్లు కట్టిస్తానని సెటైర్ విసి రారు. కేసీఆర్తో పాటు ఆయన కొడుకు, బిడ్డ ఉండడానికి ఖచ్చితంగా ఇలు కట్టిస్తానన్నారు. కేసీఆర్ దోచుకున్న లక్ష కోట్లు కక్కిస్తానని రేవంత్ రెడ్డి హెచ్చరించారు



# అరాచక పాలనపై తీర్పు ఇచ్చే సమయం ఆసన్నమైంది -విజయశాంతి

తెలంగాణ బ్యూరోప్రతినిధిః అరాచక బీఆర్ఎస్ పాలనపై తీర్పు ఇచ్చే సమయం ఆసన్నమైందని కాంగ్రెస్ మహిళా నేత విజయశాంతి అన్నారు. వరంగల్ వెస్ట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి తరఫున విజయశాంతి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ప్రజలనుద్దేశించి ఆమె మాట్లాడారు. భూ, మైనింగ్ మాఫియాను కేసీఆర్ ప్రోత్స హించారు. ప్రాజెక్టుల పేరుతో అవినీతి చేశారు. డబుల్ బెడ్రూం ఇళ్ల పథకం పేరుతో అవినీతికి పాల్పడ్డారు. టీఎస్పీఎస్ పేపర్ లీక్లో కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయే పరిస్థితికి వచ్చింది. ప్రజలు ఏమైపోయినా పర్వాలేదు... కేసీఆర్కు డబ్బే ముఖ్యం. లిక్కర్ స్కామ్లో ఇతరులను అరెస్టు చేశారు కానీ... కవితను అరెస్టు చేయలేదు. కేసీఆర్ కుటుంబం బరితెగించింది. అందరికీ చుక్కలు చూపించే నా వరంగల్ వాసులను కూడా కేసీఆర్ మోసం చేశారు. వరంగల్ వాసులు కేసీఆర్కు గుణపాఠం చెప్పాలి. కేసీఆర్ను గద్దె దించాల్సిందే. ఒక్కరికి కూడా డబుల్ బెడ్రూం ఇల్లు ఇవ్వని స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యేను ఓడించాలి. అని విజయశాంతి పిలువునిచ్చారు. సంక్షేమం అంటేనే కాంగ్రెస్. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్. బీజేపీ వాళ్లు సామదాన దండోపాయాలు ఉపయోగించి బీఆర్ఎస్ను అధికారంలోకి తేవాలని చూస్తున్నారు. అవినీతి కేసీఆర్పై చర్యలు తీసుకోకుండా బీజేపీ కాపాడుతోంది. బీఆర్ఎస్-బీజేపీ తోడు దొంగలు. అని విజయశాంతి విమర్శించారు.



# కేసీఆర్ ఉద్యోగాలు భర్తీ చేస్తానని.. మాట తప్పాడు

## పాండిచ్చేరి మాజీ ముఖ్యమంత్రి నారాయణస్వామి

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ సీఎం కేసీఆర్ ఉద్యోగాలు భర్తీ చేస్తానని.. మాట తప్పాడని పాండిచ్చేరి మాజీ ముఖ్యమంత్రి నారాయణస్వామి అన్నారు. గురు వారం నాడు ఆయన కామారెడ్డి జిల్లాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లా డుతూ...పదేళ్ల క్రితం సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ ఒక్కటి కూడా నెరవేర్చ లేదు. దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని సీఎం కేసీఆర్ మాట తప్పడు. దేశంలోనే సచివాల యానికి పోకుండా ఇంటి నుంచి పని చేసే ఏకైక ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ మాత్రమే. ఉద్యో గాలు భర్తీ చేస్తా అని మాట తప్పి, నిరుద్యోగ భృఎతిని ప్రకటించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారెంటీలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తాం అని నారాయణస్వామి పేర్కొన్నారు.



# కేసీఆర్, కేటీఆర్ అబద్ధాలు ఆడుతున్నారు: అజయ్ కుమార్

కర్ణాటకలో అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం 200 యూనిట్ల వరకు ఉచితంగా ఇస్తుందని ఏఐసీసీ మీడియా ఇంచార్జి అజయ్ కుమార్ తెలిపారు. తెలంగాణలో కేసీఆర్ అన్నీ అబద్ధాలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఛత్తీస్ఘడ్ నుంచి పవర్ ఎందుకు కొంటుందని ప్రశ్నించారు. అంటే తెలంగాణలో ఇక్కడ పవర్ ఉత్పత్తి అవడం లేదన్నారు. ఇక్కడి ప్రభుత్వం కర్ణాటక డిస్కమ్స్కు 3 వేల కోట్ల రూపాయలు బకాయి ఉందని తెలిపారు. కర్ణాటక ప్రభుత్వం అమలు చేస్తున్న కరెంట్పై కేసీఆర్, కేటీఆర్ అబద్ధాలు ఆడుతున్నారని మండిపడ్డారు. ఇక్కడ కర్ణాటక మంత్రి ఉన్నారని.. కరెంట్పై చర్చలకొస్తే ఈ రోజు సాయంత్రం 6 గంటల వరకు వేచి చూస్తామని చర్చలకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

# పోలింగ్ కోసం ఏర్పాట్లు ముమ్మరం

- పరిశీలకుల నియామకం పూర్తి
- సజావుగా ఎన్నికల నిర్వహణకు సహకరించండి
- రాష్ట్రంలో తొలిసారిగా హెూం ఓటింగ్
- 80 ఏళ్లకు పైగా వృఎద్ధులు, దివ్యాంగులు, అత్యవసర సేవల్లో పనిచేసేవారికి అవకాశం
- తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్రాజ్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :
రాష్ట్రంలో పోలింగ్ కోసం ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయని ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ తెలియజేశారు. దీనికి సంబంధించి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. గురువారం నాడు ఇక్కడ ఆయన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ పోలింగ్ ఏర్పాట్లపై వివరించారు. రాష్ట్రస్థాయిలో మరియు స్థానిక స్థాయిలో కూడా అబ్జర్వర్లను నియమించినట్లు చెప్పారు. రాష్ట్రంలో తొలిసారిగా హోం ఓటింగ్ నిర్వహిస్తు న్నామన్నారు. 80 ఏళ్లకు పైగా వృఎద్ధులు, దివ్యాంగులు, అత్యవసర సేవల్లో పనిచేసేవారికి హోమ్ ఓటింగ్ వేసేందుకు అనుమతిస్తున్నట్లు వికాస్ రాజ్ తెలిపారు. రాష్ట్రంలో తొలిసారిగా హోం ఓటింగ్ నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే 86 శాతం ఓటరు స్లిప్పులను పంపిణీ చేశామన్నారు. రాష్ట్రంలో 18 నుంచి 19 ఏళ్ల మధ్య వున్న ఓటర్లు 9.9 లక్షల మంది వున్నారని ఆయన చెప్పారు. ఈసారి కొత్తగా 51 లక్షల ఓటరు కార్డులు ముద్రించి పంపిణీ చేశామని వికాస్ రాజ్ వెల్లడించారు. 60 మంది వ్యయ పరిశీలకులను నియమించామని, మూడు కేటగిరీల వారికి హోం ఓటింగ్ అవకాశం కల్పించామని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే 9 వేలకు పైగా ఓటర్లు హోం ఓటింగ్ వేశారని వికాస్ రాజ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో మొత్తం 35,635 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని ఆయన వెల్లడించారు. పోలింగ్ సిబ్బందికి పోలింగ్ కేంద్రంలోనే అన్ని సదుపాయాలు కల్పిస్తామని వికాస్ రాజ్ స్పష్టం చేశారు. ఆరు నియోజకవర్గాల్లో 5 వేలకు పైగా పోలింగ్ కేంద్రాలు వున్నాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో ముగ్గురు అబ్జ ర్వర్లు వున్నారని,అలాగే ప్రతి కౌంటింగ్ సెంటర్కు ఒక పరిశీలకుని చొప్పున వున్నారని ఆయన చెప్పారు. తెలంగాణలో మహిళా ఓటర్లు ఎక్కువగా వున్నా రని, ఇప్పటికే 36 వేల ఈవీఎంలను సిద్ధం చేశామని వికాస్ రాజ్ వెల్లడిం చారు. సజావుగా ఎన్నికల నిర్వహణకు సహకరించాలని ఆయన అన్ని రాజ కీయ పార్టీలకు మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. ఎన్ని కల సిబ్బంది ఇప్పటికే విధుల్లో నిమగ్నం అయ్యారని కూడా వికాస్ రాజు తెలి యజేశారు. ఎవరైనా నిబంధనలు కచ్చితంగా పాటించాల్సిందేనని స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఎక్కడికి రమ్మన్నా వస్తా కేసీఆర్, కేటీఆర్కు కర్ణాటక మంత్రి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: కర్ణాటక కరెంట్పై ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్కు కర్ణాటక విద్యుత్శాఖ మంత్రి కేజే జార్జ్ సవాల్ విసిరారు. కర్ణాటక కరెంట్పై చర్చించడానికి సిద్ధమని స్పష్టం చేశారు. కేసీఆర్, కేటీఆర్ కోసం సాయంత్రం 6 గంటల వరకు గాంధీ భవన్లో ఎదురుచూస్తుంటా నని చెప్పారు. చర్చలకు ఎక్కడికి రమ్మన్నా తాను సిద్ధమేనని జార్జ్ ప్రకటించారు. గురువారం గాంధీభవన్లో మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. కర్ణాట కలో కరెంట్ లేదని కేసీఆర్ అబద్ధాలు చెప్తుతున్నారని మండిపడ్డారు. కర్ణాటకలో రైతులకు అవసరమైన కరెంట్ ఇస్తున్నామని, కొన్ని అవాంతరాలు వచ్చినా కూడా వాటిని అధిగమించి రైతులకు అవసరమైన కరెంట్ అందిస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇక్కడ 24 గంటల కరెంట్ ఇస్తున్నామని చెబుతున్నారంటే అది గత కాంగ్రెస్ ప్రభుత్వ కృఎషి ఫలితమేనని కర్ణాటక మంత్రి చెప్పుకొ చ్చారు. జార్జ్ ఇంకా మాట్లాడుతూ.. కర్ణాటకలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలలో 90 శాతం అమలులోకి తెచ్చామని తెలిపారు. కర్ణాటకలో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో పాదయాత్ర చేసినప్పుడు అనేక మందితో ప్రత్యేకంగా కలిశారన్నారు. ప్రజల నుంచి వచ్చిన అన్ని విజ్ఞప్తులను ఆయన మేనిఫెస్టోలో పెట్టి అమలు చెయ్యాలని చెప్పారని తెలిపారు. మన్మోహన్ సింగ్, సోనియాగాంధీ ఇద్దరూ ప్రజల సంక్షేమం కోసం కృఎషి చేశారన్నారు. కర్ణాటకలో తాము 5 గ్యారంటీలు ఇచ్చామని.. వాటిని అమలు చేస్తున్నామని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొదటి క్యాబినెట్ సమావేశంలో వాటిని అమలు చేస్తున్నామని తెలిపారు. అన్న భాగ్య పథకం కింద 10 కిలోల బియ్యం పేదలకు ఉచితంగా ఇస్తామన్నామని చెప్పారు. కానీ కేంద్ర ప్రభుత్వం బియ్యం సరఫరా చేయకపోవడంతో తాము పేదలకు బియ్యం డబ్బులు ఇస్తున్నామని తెలిపారు.

Muthoot Finance

వేలం ప్రకటన ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్

GSTN -36AABCT0343B1ZZ

Registered Office: 2nd Floor, Muthoot Chambers, Banerji Road, Kochi-682 018, Kerala, India. CIN:L65910KL1997PLC011300, Ph:+91 484 2396478.2394712, Fax:+91 484 2396506. mails@muthootgroup.com, www.muthootfinance.com

బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టిన అన్ని సంబంధిత సమాచారం కోసం ప్రకటన నోటీసు ఇవ్వబడింది. సంస్థ యొక్క పేర్కొన్న శాఖల క్రింద, విముక్తి కోసం మీరినవి మరియు పదేపదే నోటీసులు ఉన్నప్పటికీ ఇప్పటివరకు విమోచించబడనివి, సంబంధిత శాఖలలో **30.11.2023** న **10.00 AM** వద్ద వేలం వేయబడతాయి.

(ఖమ్మం జిల్లా) ఖమ్మం - డిపో రోడ్డు (5036)- MAL- 710, 741, 821, 911, 929, 1001, 1003, 1012, 1038, 1055, 1070, 1141, 1176, 1251, 1256, 1257, 1276, 1281, 1296, 1303, 1315, 1319, 1371, MDD- 70, MDL- 79, 127, MHL- 41, 145, 172, 186, 209, 230, 319, 409, 413, 429, 505, MHP- 26, 54, MSL- 1195, 1280, 1302, 1324, 1359, 1372, 1439, 1491, 1492, 1541, 1556, 1575, 1579, SRS- 20, 22, 34, 48, 76, 90, 119, 121, 130, TON- 15, ఖమ్మం - ముస్తఫా పట్టణం(3638)- BVS- 8, MAL- 6991, 7426, 7690, 7754, 7802, 7849, 7884, 7885, 7908, 7946, 7994, 8020, 8100, 8123, 8233, 8296, 8326, 8382, 8401, 8402, 8441, 8469, 8495, 8506, 8518, 8526, 8631, 8644, MDD- 48, 117, 119, 125, 159, 179, MDL- 17, 18, 48, 176, 191, 271, 288, 289, 313, 337, MHL- 35, 166, 179, 180, 193, 223, 253, 265, MSL- 11971, 11986, 12023, 12024, 12078, 12099, 12100, 12174, 12204, 12237, 12259, 12299, 12342, 12381, 12404, 12438, 12472, 12485, 12529, 12621, 12629, 12660, 12661, 12664, 12700, 12763, SRS- 23, 35, 96, 114, 132, 174, 179, 197, 204, 207, TCB- 2, TON- 15, ఖమ్మం(1015)- MAL- 9068, 9069, 9559, 9580, 9648, 9694, 9696, 9718, 9739, 9771, 9874, 9883, 9919, 9932, 9940, 9941, 9949, 9983, 10011, 10060, 10073, 10227, 10282, 10302, 10304, 10324, 10339, 10361, MDL- 9, 102, 334, 452, MHL- 121, 195, 252, 288, 344, 485, 509, 512, 571, 680, MHP- 267, MSL- 18851, 18895, 18997, 19156, 19158, 19182, 19209, 19264, 19356, 19365, 19427, 19442, 19471, SRS- 16, 40, 63, 64, 71, 96, 140, 150, 187, 198, 239, 240, 262, 282, 284, 291, 305, 328, 343, 355, 357, TCB- 2, మధిర-(AP)(2311)- MAL- 7922, 7937, 8274, 8325, 8353, 8478, 8579, 8628, 8663, 8759, 8801, 8812, 8836, 8897, 8932, 8936, 8941, 8964, 9007, 9012, 9029, 9035, 9040, 9066, 9072, 9076, 9092, 9105, 9143, 9146, MDD- 20, 26, 93, 111, 141, 157, MDL- 165, 193, 295, 300, MHL- 36, 132, 146, 188, 214, 219, 261, 266, 332, 360, 361, 362, 380, 383, 421, 447, 484, 499, 500, 513, 532, MSL- 13798, 13855, 13863, 14048, 14087, 14132, 14224, 14246, 14256, 14271, 14276, 14280, 14302, 14310, 14318, 14332, 14333, 14343, 14383, 14414, 14416, 14418, 14437, 14504, 14514, 14522, 14548, 14632, NCA- 50, SRS- 17, 20, 23, 26, 32, 33, 34, 36, 48, 49, 50, 55, 56, 58, 60, 64, 73, 74, 78, 80, 84, 86, 94, 95, 126, 149, 152, 153, 161, 162, 178, 187, 189, 193, 197, 203, 221, 230, 256, 272, 281, 282, 286, 298, 299, 312, 315, TMS- 50, TON- 2, 7, 10, WBP- 172, 189, సేలకొండపల్లి - (TE)(4755)- MAL- 1263, 1335, 1368, 1383, 1427, 1432, 1437, 1441, 1449, 1459, 1527, 1580, 1615, 1669, MDD- 45, MDL- 93, 118, 119, MHL- 33, MSL- 1728, 1950, 1959, 1973, 1983, 1988, 2037, 2078, 2168, SRS- 8, 14, 16, 21, 26, 52, 74, 77, 100, పాల్ బాల్ - (AP)(3138)- MAL- 7622, 8629, 8651, 8784, 8815, 8825, 8842, 8862, 8910, 8952, 8956, 8993, 9013, 9048, 9063, 9064, 9073, 9081, 9173, 9175, 9203, 9207, 9218, 9220, 9221, 9279, 9352, 9355, 9380, 9408, 9450, 9451, 9453, 9459, 9472, 9499, 9508, 9537, 9594, 9600, 9647, 9728, 9786, 9800, MDD- 47, 92, MDL- 182, 255, 355, 360, 361, MHL- 87, 245, 292, 399, 452, 466, 497, 499, 576, 605, 675, 691, 702, 779, 856, 866, 879, 952, 989, 1088, 1177, MHP- 108, MSL- 12971, 12998, 13000, 13001, 13088, 13122, 13228, 13324, 13347, 13396, 13398, 13469, 13474, 13558, 13579, 13600, 13602, 13608, 13644, 13657, 13692, 13717, 13729, 13738, 13779, 13802, 13855, 13859, 13861, 13863, 13867, 13892, 13894, 13897, 13899, 13908, 13916, 13954, 13955, 13956, 13982, 14038, 14073, 14078, SBS- 26, 33, SRS- 11, 15, 31, 42, 60, 65, 73, 74, 75, 79, 84, 89, 90, 104, 115, 125, 156, 168, 174, 175, 223, 253, 263, 276, 292, 307, 308, 309, 317, 319, 320, 324, 355, WYRA - (TE)(4751)- MAL- 1966, 1977, 2153, 2154, 2377, 2378, 2439, 2489, 2648, 2711, 2718, 2719, 2739, 2742, 2770, 2798, 2813, 2821, 2860, 2865, 2941, 2991, 3000, 3007, 3008, 3027, MDL- 57, 95, 103, 149, MHL- 113, 114, 115, 138, 191, 210, 266, 401, 413, 420, 426, 445, 446, MHP- 46, MSL- 2066, 2640, 2791, 2834, 2905, 2948, 2954, 2969, 2984, 2994, 2999, 3030, 3037, 3058, 3084, 3100, 3110, 3142, 3150, 3151, 3158, 3188, 3201, 3268, 3340, 3377, WYRA ROAD - ఖమ్మం(4265)- MAL- 7957, 8077, 8328, 8414, 8487, 8668, 8673, 8681, 8824, 8864, 8943, 8998, 9043, 9052, 9053, 9054, 9066, 9196, 9331, 9413, 9417, 9465, 9554, 9561, 9631, 9656, 9702, 9703, 9704, 9705, 9745, 9755, 9803, 9828, 9829, 9837, 9863, 9955, 10011, 10029, 10030, 10128, MBL- 2084, MDD- 58, 114, MDL- 397, 491, MHL- 35, 61, 180, 208, 240, 245, 254, 396, 487, MSL- 13633, 13818, 13837, 13839, 13847, 13851, 13869, 13882, 13890, 13896, 13904, 13931, 13941, 13963, 14029, 14053, 14071, 14122, 14131, 14155, 14160, 14165, 14184, 14213, 14222, 14299, 14304, 14345, 14352, 14356, 14370, SRS- 8, 42, 43, 50, 58, 62, 68, 76, 81, 82, 86, 93, 94, 96, 98, 99, 102, 103, 117, 120, 121, 150, 151, 159, 168, 173, 188, 215, 250, 257, WBP- 154,
(కొత్తగూడెం జిల్లా) అశ్వారావుపేట - (AP)(3279)- MAL- 5877, 5879, 6048, 8162, 8243, 8244, 8327, 8328, 8399, 8812, 8814, 8830, 8832, 8854, 8877, 8903, 8912, 9079, 9095, 9128, 9241, 9259, 9487, 9569, MDL- 38, 55, 196, MHL- 82, 128, 157, 185, 187, 225, 227, 243, 304, 446, 450, 461, MHP- 112, MSL- 7307, 7326, 7448, 7451, 7560, 7599, 7626, 7627, 7649, 7681, 7683, 7702, 7732, 7739, 7763, 7818, SRS- 6, 10, 36, 71, 89, 92, 122, 137, 138, 141, 145, 155, 206, 236, 237, 242, 243, 250, 275, TMS- 35, భద్రాచలం(4223)- MAL- 8820, 10315, 11004, 11119, 11131, 11219, 11247, 11296, 11301, 11324, 11382, 11408, 11459, 11469, 11482, 11507, 11565, 11595, 11616, 11751, 11847, 11849, 11865, 11873, 11885, 11897, 11907, 11958, 11974, 12024, 12046, 12051, 12053, 12082, 12097, MDD- 22, MDL- 141, 283, 355, 557, MHL- 165, 273, 361, 362, 384, 386, 387, 410, 437, 477, 482, 681, 952, 1014, 1212, 1213, MSL- 12799, 13528, 13551, 13629, 13809, 14104, 14251, 14277, 14349, 14405, 14460, 14535, 14699, 14700, 14719, 14740, 14745, 14762, 14782, 14805, 14828, 14858, 14860, 14892, 14919, 14920, 14959, 15012, 15078, 15117, SRS- 60, 69, 71, 72, 116, 130, 149, 201, 220, 227, 242, 249, 252, 258, 270, 271, 274, 303, 304, 327, 350, 355, 362, 388, 395, 396, 403, 419, 421, 432, 450, 464, 466, 485, WBP- 183, కొత్తగూడెం - బార్లపేట (4357)- MAL- 137, 7071, 7206, 7265, 7282, 7324, 7326, 7358, 7496, 7548, 7551, 7587, 7631, 7733, 7758, 7807, 7846, 7861, 7889, 7972, 8058, MDD- 139, MDL- 315, 415, MHL- 44, 129, 220, 313, 432, 570, 590, 675, 728, 757, 902, MSL- 11099, 11351, 11368, 11620, 11680, 11688, 11728, 11738, 11742, 11912, 11938, 11950, 11955, 11956, 12050, 12172, 12180, 12189, 12215, 12227, 12243, 12269, 12319, 12363, 12393, 12440, 12481, 12509, 12516, 12537, 12538, 12571, SBS- 19, SRS- 17, 19, 24, 29, 30, 31, 34, 55, 63, 64, 65, 119, 120, 131, 235, 236, 237, 246, 252, 271, 272, 278, 296, 301, TMS- 21, 22, TON- 14, కొత్తగూడెం (AP)(1627)- MAL- 7893, 7966, 8119, 8175, 8216, 8339, 8407, 8420, 8434, 8439, 8440, 8472, 8483, 8620, 8662, 8726, 8737, 8756, 8764, 8802, 8926, MDL- 339, MHL- 115, 188, 329, 385, MSL- 12146, 12385, 12425, 12449, 12472, 12609, 12613, 12616, 12632, 12698, 12713, 12764, 12809, 12818, 12821, 12822, 12836, 12856, 12867, 12949, SRS- 48, 54, 90, 92, 95, 107, 110, 139, 159, 182, 190, 203, మణుగూరు - (TE)(4602)- MAL- 4209, 4317, 4482, 4797, 4826, 4901, 4902, 4952, 5112, 5120, 5140, 5170, 5194, 5198, 5221, 5259, 5268, 5285, 5314, 5321, 5365, 5377, 5396, 5411, 5447, 5485, 5582, 5593, 5601, 5633, 5650, 5677, 5693, 5708, 5761, 5764, 5766, 5785, 5801, 5833, 5834, MDD- 29, 45, 162, MDL- 102, 124, 195, 201, 417, 443, 583, 650, 696, 708, MHL- 64, 95, 124, 212, 263, 365, 377, 383, 402, 482, 591, 683, 689, 720, 736, 807, 813, 831, 833, 866, 869, 878, 919, 922, 926, 989, 990, 1044, 1045, 1061, 1068, 1082, 1083, 1133, 1235, MHP- 258, 259, 260, MSL- 10705, 11029, 11120, 11161, 11281, 11625, 11695, 11716, 11762, 11797, 11819, 11831, 11894, 11917, 11988, 12014, 12039, 12045, 12086, 12092, 12102, 12137, 12142, 12151, 12154, 12155, 12158, 12165, 12166, 12173, 12191, 12250, 12264, 12270, 12272, 12282, 12306, 12330, 12332, 12387, 12391, 12431, 12486, 12494, 12569, NCA- 102, SBS- 55, SRS- 17, 24, 27, 45, 50, 68, 77, 78, 79, 80, 99, 102, 148, 154, 155, 164, 179, 180, 184, 187, 188, 190, 191, 199, 203, 281, 304, 305, 314, 315, 318, 321, 331, 332, 336, 337, TMS- 23, TON- 13, పాల్వంచ (AP)(2492)- MAL- 15648, 16062, 16412, 16413, 16451, 16943, 16991, 17037, 17041, 17159, 17326, 17371, 17374, 17382, 17428, 17504, 17523, 17562, 17586, 17588, 17598, 17611, 17623, 17690, 17691, 17723, 17782, 17783, 17787, 17844, 18006, 18007, MDL- 8, 11, 87, 95, MHL- 77, 184, 197, 216, 308, MSL- 17023, 17292, 17300, 17766, 17775, 17915, 17970, 18012, 18106, 18107, 18229, 18257, 18279, 18332, 18345, 18352, 18353, 18482, SRS- 8, 26, 62, 66, 95, 108, 118, 122, 127, 130, 131, 132, 133, 134, 170, 206, 208, TWS- 15, WBP- 258, ఇల్లందు - (AP)(3435)- MAL- 15783, 17433, 18155, 18211, 18770, 19951, 20214, 20216, 20351, 20456, 20525, 20535, 20557, 21246, 21440, 21471, 21514, 21517, 21584, 22038, 22059, 22075, 22111, 22249, 22264, 22278, 22304, 22329, 22356, 22387, 22535, 22573, 22585, 22643, 22695, 22762, 22763, 22786, 22925, 22969, 22996, 23141, 23214, 23262, 23277, MDL- 148, MHL- 116, 261, 351, 358, 450, MSL- 23969, 23990, 24021, 24113, 24420, 24595, 24787, 24851, 24873, 24885, 24892, 24932, 24953, 24959, 24989, 25061, 25082, 25111, 25116, 25135, 25176, 25214, 25394, 25442, 25449, 25463, 25499, 25506, 25540, 25592, 25639, 25831, 25849, 25895, SBS- 40, SRS- 47, 49, 60, 61, 62, 74, 95, 96, 105, 114, 138, 178, 204, 220,

ఒకవేళ మేము నోటిఫైడ్ తేదిన బ్రాంచ్లో వేలం నిర్వహించలేకపోతే, అదే శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, **(SAMIL)** ద్వారా వారి ప్లాట్ఫారమ్ పై **http://gold.samil.in, 07.12.2023** న **12:30 PM - 3:30 PM** వరకు వేలం నిర్వహించి బకాయి మొత్తాన్ని వసూలు చేయబడును. **07.12.2023** న వేలం ప్రక్రియ పూర్తి కాకపోతే, అదే వేలం ఏ ఇతర నోటీసు లేకుండా అదే నిబంధనలు మరియు షరతులపై 7 పని దినాలలో తిరిగి వేలం వేయబడుతుంది.

మరింత సమాచారం కోసం, నిబంధనలు & షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి నమోదు చేసుకోవడానికి, ఆసక్తిగల కొనుగోలుదారులు వెబ్సైట్లోకి లాగిన్ అవ్వవచ్చు లేదా వేలం పోర్టల్ను సంప్రదించవచ్చు

గమనిక:- వేలం వేసే తేదీ (30.11.2023) కి ముందు కస్టమర్ గోల్డ్ ఆభరణాలను విడుదల చేయవచ్చు.

Place : వరంగల్
Date : 24.11.2023

For Muthoot Finance Ltd,
Shriram Auto mall India Ltd., Board approved Auctioneer

ప్రసార భారతి అనేది భారతదేశ అతిపెద్ద ప్రసార సంస్థ. దీని ప్రధాన కార్యాలయం న్యూ ఢిల్లీ లో ఉంది. ఇది పార్ల మెంటు ద్వారా ఏర్పాటు చేయబడిన చట్టబద్ధమైన స్వయం ప్రతిపత్తి సంస్థ. దూరదర్శన్, టెలివిజన్ నెట్వర్క్, ఆల్ ఇండియా రేడియోలను కలిగి ఉంటుంది. బ్రిటీష్ రాజ్ సమయంలో జూన్ 1923 లో భారత దేశంలో ప్రసారం ప్రారంభమైంది. 1927 జూలై 23 న జరిగిన ఒక ఒప్పం దం ప్రకారం, ప్రైవేట్ ఇండియన్ బ్రాడ్కాస్టింగ్ కంపెనీ లిమిటెడ్ (ఐబిసి) రెండు రేడియో స్టేషన్లను నిర్వహించ డానికి అధికారం ఇచ్చింది. 1927 జూలై 23 న బొంబాయి స్టేషన్, కలకత్తా స్టేషన్ 1927. ఆగస్టు 26 న ప్రారంభ మైనాయి. 1930 మార్చి 1 న కంపెనీ పరి సమాప్తి లోకి వెళ్లింది. ప్రభుత్వం ప్రసార సదుపాయాలను స్వాధీనం చేసుకుంది, 1930 ఏప్రిల్ 1 న రెండు సంవత్సరాలపాటు ప్రయోగాత్మక ప్రాతి పదికన ఇండియన్ స్టేట్ బ్రాడ్కాస్టింగ్ సర్వీస్ ను ప్రారం

**విద్యా హక్కు పరి రక్షణ అందరి బాధ్యత**

భించింది. 1936 జూన్ 8 న ఆల్ ఇండియా రేడియోగా మారింది. ఆకాశ వాణి ప్రపంచం లోని అతిపెద్ద రేడియో ప్రసార వ్యవస్థలో ఒకటి. దీని ప్రధాన కార్యాలయము కొత్త ఢిల్లీ లోని పార్ల మెంటు వీధిలో భారత పార్లమెంటు ప్రక్కనే ఉన్న ఆకాశ వాణి భవన్ లో ఉంది. ఆలిండియా రేడియో ప్రభుత్వ అధికారిక రేడియో ప్రసార సంస్థ. ఇది భారత ప్రభుత్వ సమాచార యంత్రాంగం ఆధ్వర్యములో స్వయం ప్రతిపత్తి కలిగిన ప్రసార భారతి యొక్క విభాగము. దూరదర్శన్ కూడా ప్రసార భారతిలో భాగమే. ప్రసార భారతి చట్టంను పార్ల మెంటు ఏకగ్రీవంగా ఆమోదించిన తరువాత 1990 సెప్టెంబర్ 12న భారత రాష్ట్రపతి అంగీ కారం పొందింది. ఇది చివరకు నవంబర్ 1997 లో అమలు చేయబడింది. భారత ప్రభుత్వ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆధీనంలో 1997 నవంబరు 23న స్థాపించ బడింది. ప్రసార భారతి చట్టం, 1990లో పేర్కొన బడిన ప్రసార భారతి కార్పొరేషన్ సంబంధిత ప్రధాన లక్ష్యాలు... దేశ ఐక్యతను, సమగ్రతను, రాజ్యాంగం ప్రసాదిం చిన విలువలను నిలబెట్టడం. జాతీయ లేదా అంతర్జాతీయ ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అన్ని విషయాలపై స్వేచ్ఛగా, నిజాయితీగా మరియు నిష్పక్ష పాతంగా తెలియ జేయడానికి పౌరుడి హక్కును పరిరక్షిం చడం మరియు దాని స్వంత అభిప్రా యాన్ని లేదా భావజాలాన్ని సమర్థించకుండా విరుద్ధమైన అభిప్రాయాలతో సహా సరసమైన మరియు సమతుల్య సమాచారాన్ని అందించడం. జాతీయ సమైక్య తను ప్రోత్సహించడానికి, అక్షరాస్యత, వ్యవసా యం, గ్రామీణాభివృద్ధి, పర్యావరణం, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం మరియు సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాలలో విద్య వ్యాప్తిపై ప్రత్యేక శ్రద్ధ చూపడం. మహిళల సమస్యలపై అవ గాహన కల్పించడం మరియు సమాజంలోని పిల్లలు, వృద్ధులు మరియు ఇతర బలహీన వర్గాల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం. విభిన్న సంస్కృతులు, క్రీడలు మరియు ఆటలు మరియు యువత వ్యవహారాలకు తగిన కవరేజీని అందించడం. సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించడం, శ్రామిక వర్గాలు, మైనారిటీలు మరియు గిరిజన వర్గాల హక్కులను పరిరక్షించడం. పరిశోధనను ప్రోత్సహించ డానికి మరియు ప్రసార సాంకేతికతలో బ్రాడ్కాస్టింగ్ ఫ్యాకల్టీలను అభివృద్ధిని విస్తరించడం లక్ష్యాలుగా ప్రసార భారతి స్థాపన జరిగింది. భారత ప్రభుత్వ సమాచార, ప్రసార యంత్రాంగం ఆధ్వర్యములో స్వయం ప్రతిపత్తి కలిగిన ప్రసార భారతి చట్టం ద్వారా, అన్ని ఆస్తులు, అప్పులు, బాధ్యతలు, చెల్లించాల్సిన డబ్బు చెల్లిం పులు, లాభాలు ఆకాశవాణి, దూరదర్శన్ లు అన్ని చట్టపరమైన చర్యలు ప్రసార భారతికి భారత ప్రభుత్వ సమాచార, ప్రసార యంత్రాంగ అనువర్తింప జేసింది. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చేనరికి 6 ఆకాశవాణి కేంద్రాలు (కలకత్తా, ఢిల్లీ, బొంబాయి, మద్రాసు, లక్నో, తిరుచిరాపల్లి) మాత్రమే ఉన్నాయి. ఇప్పుడు 215 ఆకాశవాణి కేంద్రాలు 337 ప్రసార కేంద్రాలతో 99.13 శాతం ప్రజలకు ప్రస్తుతం సమాచారాన్ని, విజ్ఞానాన్ని, వినోదాన్ని అందిస్తున్నాయి. దూరదర్శన్ ఇండియా, దూరదర్శన్ అంతర్జాతీయ ఛానెల్ డిడి ఇండియా 37 దేశాలలో అందుబాటులో ఉంది. ఇది ఇప్పుడు యునైటెడ్ స్టేట్స్లోని హాట్బర్డ్, ఐటివి ప్లాట్ఫా రమ్స్లో కూడా అందుబాటులో ఉంది. న్యూస్ ఆన్ఎయిర్ యాప్, యాప్2 మిలియన్ కంటే ఎక్కువ డౌన్లోడ్లను కలిగి ఉంది. ఇది 270 కంటే ఎక్కువ రేడియో, టీవీ ప్రత్యక్ష ప్రసా రాలను అందిస్తుంది. డిడి ఫ్రీ డిష్ దేశంలోనే అతిపెద్ద డిటిహెచ్ ఆపరేటర్ 40 మిలి యన్లకు పైగా గృహాలకు చేరువైంది. ప్లాట్ఫార్మ్లో 50ప్లస్ అంకితమైన విద్యా ఛానెల్లతో సహా 116 టివి ఛానెళ్లు ఉన్నాయి. 2020- 21లో రూ.700 కోట్లకుపైగా ఆదాయాన్ని ఆర్జించింది. ప్రసార భారతి న్యూస్ సర్వీసెస్ టెలిగ్రామ్ ఛానెల్, ట్విట్టర్ హ్యాండిల్ ద్వారా ప్రసార భారతి డిజిటల్ న్యూస్ వింగ్ను స్థాపించింది. దీని ట్విట్టర్ హ్యాండిల్లు ఎంద కెప్షన్ అనువదించు న్నాయి. టెలిగ్రామ్ ఛానెల్లు 15కె ప్లస్ వినియోగ దారులున్నారు. ఆల్ ఇండియా రేడియో సేవలు దేశవ్యాప్తంగా 420 స్టేషన్లను కలిగి, దేశ విస్తీర్ణంలో దాదావు 92 శాతం మొత్తం జనాభాలో 99.19శాతానికి చేరుకుంటున్నది. 23 భాషలలో, 179 మాండలికాలలో ప్రసారాలు జరుగుతున్నాయి.

# శాంతి ఒప్పందం చేసుకోవాలి

**● రష్యా - ఉక్రెయిన్ దేశాలు ఇందుకు సిద్ధం కావాలి ● ఉక్రెయిన్ వైవిధ్యభరితమైన ఆర్థికవ్యవస్థలో తీవ్రపరిణామాలు ● యుద్ధం దీర్ఘకాలిక సంఘర్షణగా పరిణమించే ప్రమాదం ● ఇప్పటికి 560 మంది చిన్నారులతో సహా 10,000 మంది మరణం ● రెండు నెలల్లో క్షిపణి దాడులతో అతలాకుతలం**

జనక మోహన రావు దుంగ
8247045230

ఉక్రెయిన్ దీర్ఘకాలంగా విస్తారమైన సారవంతమైన వ్యవసాయ భూములను కలిగి ఉన్న ప్రపంచ బ్రెడ్బాస్కెట్, ప్రపంచంలోని అతిపెద్ద ధాన్యం ఎగుమతిదారులలో ఒకటిగా ఉండేది. ఉక్రెయిన్ వైవిధ్యభరితమైన ఆర్థికవ్యవస్థలో ముఖ్యంగా అంతరిక్ష, పారిశ్రామిక పరికరాల తయారీ భారీ పరిశ్రమలు ఉన్నాయి. ఫిబ్రవరి 2022కి ముందు ప్రపంచ గోధుమ ఎగుమతుల్లో తొమ్మిది శాతం, మొక్కజొన్న ఎగుమతుల్లో 15 శాతం, పొద్దుతిరుగుడు నూనె ఎగుమతుల్లో 44 శాతం ఉక్రెయిన్దే. మరి ఇప్పటి పరిస్థితి ఇందుకు భిన్నంగా తయారయ్యింది. దీనికి కారణం యుక్రెయిన్ మీద రష్యా యుద్ధానికి దిగడమే. యుద్ధం తరువాత ఈ పరిస్తితులు తారుమారయ్యాయి. ఒకప్పటి ఈ దేశం చరిత్ర గమనిస్తే, ఉక్రెయిన్ లేదా యుక్రెయిన్ తూర్పు ఐరోపా లోని ఒక గణతంత్ర దేశము. ఇది తూర్పు ఐరోపాలో ఉన్న సార్వభౌమాధికారం ఉన్న దేశం. 1922 నుండి 1991 వరకు ఉక్రెయిన్ సోవియట్ యూనియన్లో భాగంగా ఉండేది. క్రిమీన్ ద్వీపకల్పం విషయంలో రష్యా, ఉక్రెయిన్ మధ్య వివాదాలు ఉన్నాయి. 2014లో రష్యా ఫెడరేషన్ క్రిమీన్ ద్వీపకల్పాన్ని విలీనం చేసుకున్నది. కానీ దీనిని ఉక్రెయిన్ చాలా అంతర్జాతీయ సమాజాలు ఉక్రేనియన్ భూభాగంగా గుర్తించాయి. క్రిమియాతో సహా, ఉక్రెయిన్ 6,03,628 చ.కి.మీ విస్తీర్ణం కలిగి ఉంది. క్రిమియాను చేర్చితే ఉక్రెయిన్ ఐరోపా లోపల, ప్రపంచంలో 46వ అతిపెద్ద దేశంగా ఉంటుంది. క్రిమియా మినహాయిస్తే ఉక్రెయిన్ 42.5 మిలియన్ల జనాభాను కలిగి ఉంది. ఇది ప్రపంచంలోని 32వ అత్యధిక జనాభా కలిగిన దేశంగా ఉంటుంది. క్రీ.పూ. 32,000 నుండి ఆధునిక ఉక్రెయిన్ భూభాగం మానవనివాసిత ప్రాంతంగా ఉంది.

1991 లో ప్రచ్ఛన్న యుద్ధం ముగియడంతో యుక్రెయిన్ సోవియట్ యూనియన్ నుండి స్వాతంత్ర్యం పొందింది. 1994 లో నాటో భాగస్వామ్యంతో ఒక పరిమిత సైనిక భాగస్వామ్యాన్ని ఏర్పరచుకుంది.

ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల పర్యవేక్షణ మిషన్ ప్రకారం రష్యా గత ఏడాది ఫిబ్రవరిలో ఉక్రెయిన్పై పూర్తి స్థాయి యుద్ధం ప్రారంభించినప్పటి నుండి 560 మంది చిన్నారులతో సహా కనీసం 10,000 మంది పౌరులు మరణించారు మరియు 18,500 మందికి పైగా గాయపడ్డారు. ఈ సంఖ్య పద్ధతి ప్రకారం ధృవీకరించబడిన మరణాలను సూచిస్తుందని, వాస్తవ గణాంకాలు ఇంకా ఎక్కువగా ఉండవచ్చని పర్యవేక్షణ మిషన్ తెలిపింది. పది వేల మంది పౌరుల మరణాలు ఉక్రెయిన్కు సంబంధించి చాలా భయంగొలిపే విషయం. ఇప్పుడు 21వ నెలలోకి ప్రవేశిస్తున్న యుద్ధం దీర్ఘకాలిక సంఘర్షణగా పరిణమించే ప్రమాదం ఉంది. తీవ్రమైన మానవ మరణాలు చాలా బాధాకరమైన విషయం. పర్యవేక్షణా మిషన్ కూడా గణనీయమైన సంఖ్యలో పౌర మరణాలు ఫ్రంట్లైన్లకు మించి సంభవించాయని చూపించింది. రష్యా దళాలు పాక్షికంగా ఆక్రమించుకున్న ఉక్రెయిన్లోని నాలుగు ప్రాంతాల నుండి 6-17 సంవత్సరాల వయస్సు గల 2,400 మంది ఉక్రేనియన్ పిల్లలను బెలారస్కు తీసుకువెళ్లినట్లు యేల్ విశ్వవిద్యాలయం అధ్యయనం కనుగొంది. ప్రధానంగా రష్యా సాయుధ దళాలు సుదూర క్షిపణులను మోహరించడం మరియు దేశవ్యాప్తంగా జనాభా ఉన్న ప్రాంతాలలో లక్ష్యాలకు వ్యతిరేకంగా మందుగుండు సామగ్రిని మోహరిస్తున్నాయి. గత మూడు నెలల్లో దాదావు సగం పౌర మరణాలు ఫ్రంట్లైన్లకు దూరంగా జరిగాయి. ఫలితంగా ఉక్రెయిన్లో ఏ ప్రదేశమూ పూర్తిగా సురక్షితం కాదు అని చెప్పొచ్చు. న్యూయార్క్లో ఉక్రెయిన్లో పరిస్థితిని చర్చించడానికి ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి సమావేశంలో అక్కడ రాయబారులకు సీనియర్ అధికారులు అందించిన సమాచారం మేరకు రాబోయే అతి శీతల కాలంలో ఉక్రెయిన్లో పౌరులు మరియు పౌర మౌలిక సదుపాయాలపై దాడులు మరింత పెరిగే సూచనలు ఉన్నాయని పొలిటికల్ అఫైర్స్ విభాగం తెలిపింది. ఇటీవలి పరిణామాలు సంఘర్షణ యొక్క కనికరంలేని స్వభావాన్ని తెలియజేస్తున్నాయి. రష్యా వైమానిక దాడులు దేశవ్యాప్తంగా కొనసాగుతున్నాయి. ఉక్రెయిన్ రాజధాని నగరం కైవ్ నవంబర్ 11న రెండు నెలల్లో మొదటిసారిగా క్షిపణి దాడులను ఎదుర్కొంది. రాజధాని ఆ రాత్రి ప్రాణనష్టం నుండి



తప్పించుకున్నప్పటికీ వారాంతంలో డ్రోన్ దాడులతో సహా కైవ్ మరియు దాని పరిసరాలపై దాడులు కొనసాగాయి. ఖేర్సన్ నగరంతో సహా ఉక్రెయిన్లోని ఇతర ప్రాంతాలు సాధారణ తీవ్రమైన బాంబు దాడుల ఫలితంగా పౌరులు మరణించారు. శక్తి అవస్థాపనపై దాడులు మరియు శీతల వాతావరణ పరిస్థితుల అంచనాల కారణంగా మానవతావాద పరిస్థితి వేగంగా క్షీణిస్తోంది. యుక్రేనియన్ అధికారుల సహకారంతో ఐక్యరాజ్యసమితి మరియు దాని భాగస్వాములు అభివృద్ధి చేసిన వింటర్ రెస్పాన్స్ ప్లాన్ పూర్తి స్వింగ్లో ఉంది. అవసరమైన 1.7 మిలియన్ల ప్రజలకు అవసరమైన వనరులను అందించడానికి తక్షణ అంతర్జాతీయ మద్దతు అవసరం . పరిమిత ప్రాప్యత కారణంగా ఉక్రెయిన్లోని డోనెట్స్క, లుహాన్స్క, ఖేర్సన్ మరియు జాపోరిజ్జియా ప్రాంతాలలో రష్యన్ నియంత్రణలో ఉన్న నాలుగు మిలియన్ల ఉక్రేనియన్లను మానవతావాద ఏజెన్సీలు చేరుకోలేకపోయాయి. మానవతా భాగస్వాములుకు తగిన అందుబాటు మరియు మద్దతు ఇచ్చినట్లయితే వారు ఈ ప్రాంతాల్లో కార్యకలాపాలను విస్తరించడానికి సిద్ధంగా ఉన్నారు. ఉక్రేనియన్లు ఆహారాన్ని కొనుగోలు చేయడానికి మార్కెట్లు అందుబాటులో లేవు. ఉక్రెయిన్ లోని రైతులు తగినంత ఆహారాన్ని ఉత్పత్తి చేయలేకపోతున్నారు. ఈ పరిస్థితులు ఉక్రెయిన్ లోపల మరియు వెలుపల నాటకీయ ప్రభావాన్ని చూపిస్తున్నాయి. ఫ్రంట్ లైన్స్కు సమీపంలో ఉన్న స్థావరాలలో పరిస్థితి భయంకరంగా ఉంది. ఇది శీతాకాలంలో మరింత తీవ్రమవుతుంది. ఐదు ఉక్రేనియన్ కుటుంబాలలో ఒకటి తీవ్రమైన ఆహార అభద్రతను ఎదుర్కొంటోంది. ఎవరైనా శత్రుత్వాలకు ఎంత దగ్గరగా జీవిస్తే, ఆ అవసరాలు అంత క్లిష్టంగా ఉంటాయి అనడానికి ఉదాహరణగా ఈ పరిస్థితులు నిలుస్తున్నాయి. ఉక్రెయిన్లోని పొలాలు మరియు గనులు యుద్ధంలో పేలని ఆయుధాలతో కలుషితమయ్యాయి. కుటుంబాలు తమను తాము పోషించుకోవడానికి తగినంత ఆహారాన్ని పెంచుకోలేకపోతున్నాయి. అటువంటి ఆహార మౌలిక సదుపాయాలపై దాడులు మరియు సముద్ర ఎగుమతి మార్గాలను అడ్డుకోవడం కొనసాగితే రాబోయే సంవత్సరాల్లో వ్యవసాయ ఉత్పత్తి ధృవీకృతాన్ని అది నాటకీయంగా ప్రభావితం చేస్తుంది. అందువల్ల ఈ యుద్ధం ఇక్కడితో ఆగడానికి ప్రపంచ దేశాలు కృషి చేయాలి.

# ప్రజాస్వామ్యంలో యువ ఓటర్లదే కీలక పాత్ర

**● యువశక్తి ప్రజాస్వామ్య ప్రగతికి ఉత్ప్రేరకం ● ఎన్నికల ఫలితాలపై తీవ్ర ప్రభావితం ఖాయం ● విద్య, ఉపాధి - ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక సవాళ్లు షురూ ● యువత సమస్యలను తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ● యువకుల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వాలు స్పందించాలి**

– అతుల్ మలిక్రామ్
97550 20247

భారతదేశంలోని యువ ఓటర్ల ప్రాముఖ్యత కీలకమైనది, వారి గణనీయమైన సంఖ్యలు మరియు ప్రజాస్వామ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేసే సామర్థ్యంతో నడపబడుతుంది. కీలకమైన జనాభాగా, యువత ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపుతుంది, విధానాలను రూపొందించడం మరియు దేశం యొక్క భవిష్యత్తును సూచించే రాజకీయ దృశ్యంభారతదేశ ఎన్నికలలో, వారి ప్రమేయం చాలా ముఖ్యమైనది, ముఖ్యంగా మొదటి సారి ఓటర్లకు, భావజాలాలను అధిగమించడానికి మరియు అర్థవంతమైన నిశ్చితార్థం ద్వారా భవిష్యత్తును చురుకుగా రూపొందించడానికి అవకాశాన్ని అందిస్తుంది.

భారతదేశం యొక్క యువ జనాభా ఒక శక్తివంతమైన ఓటింగ్ కూటమిని ఏర్పరుస్తుంది, ఇది ఎన్నికల ఫలితాలను తీవ్రంగా ప్రభావితం చేయగలదు మరియు దేశం యొక్క రాజకీయ పథాన్ని రూపొందించగలదు. ఓటర్లలో కీలకమైన విభాగంగా, యువత యొక్క సామూహిక స్వరం దేశ పాలనకు మార్గనిర్దేశం చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉంది.

యువత కేవలం పరిశీలకులు కాదు; అవి తాజా దృక్కోణాలు మరియు పరివర్తన కోసం ఆత్రుతతో గుర్తించబడిన మార్పు యొక్క డైనమిక్ ఏజెంట్లు. కొత్త సిద్ధాంతాల పట్ల వారి నిష్కాపట్యత వారిని రాజకీయ భూభాగంలో పురోగతికి ఉత్ప్రేరకాలుగా ఉంచుతుంది.

విద్య, ఉపాధి మరియు ఆరోగ్య సంరక్షణలో ప్రత్యేక సవాళ్లను ఎదుర్కొంటూ, యువత ఎన్నికలలో పెద్ద సంఖ్యలో పాల్గొనడం ద్వారా విధాన ప్రాధాన్యతలను ప్రభావితం చేయవచ్చు. వారి భాగస్వామ్యం యువ తరం ఎదుర్కొంటున్న నిర్దిష్ట సమస్యలను పరిష్కరించడానికి రాజకీయ పార్టీలపై ఒత్తిడిని కలిగిస్తుంది.

తక్కువ యువత ఓటింగ్ శాతం యొక్క చారిత్రక పోకడలను ఎదుర్కోవడానికి, ఓటరు ఉదాసీనతను ఎదుర్కోవడానికి మరియు మరింత ప్రాతినిధ్య ప్రజాస్వామ్యాన్ని పెంపొందించడానికి అవసరమైన చర్యలు అవసరం. యువత ఓటు సామర్థ్యాన్ని గుర్తించి, రాజకీయ పార్టీలు సంబంధిత సమస్యలపై దృష్టి సారిస్తాయి మరియు యువ ఓటర్లను ఆకర్షించడానికి ప్రోత్సాహకాలను అందిస్తాయి, వారి ఆందోళనలను విధాన అజెండాల్లో చేర్చాయి..

యువత భాగస్వామ్యం మరింత కలుపుకొని, ప్రగతిశీల మరియు యువత-కేంద్రీకృత విధానాలను రూపొందించడంలో చురుకుగా దోహదపడుతుంది. ప్రజాస్వామ్య ప్రక్రియలో నిమగ్నమై, యువత తమ ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగేలా చూస్తారు, దానిలోని యువకుల అవసరాలకు అనుగుణంగా ప్రతిస్పందించే సమాజాన్ని ప్రోత్సహిస్తారు.

బలమైన యువత ఓటింగ్ శాతం ప్రజాస్వామిక నిర్మాణాన్ని బలపరుస్తుంది, ప్రభుత్వం ప్రజల అభీష్టానికి ప్రాతినిధ్యం వహిస్తుందని, వారి విభిన్న అవసరాలు మరియు డిమాండ్లకు జవాబుదారీగా ఉండాలనే సూత్రాన్ని



బలపరుస్తుంది.

రాజకీయ పార్టీలు మరియు విధాన నిర్ణేతలు యువత సమస్యలను తీవ్రంగా పరిగణించాలి, వారి నిర్దిష్ట సమస్యలు మరియు ఆకాంక్షలను పరిష్కరించేందుకు చురుకుగా పని చేయాలి. దేశం యొక్క విధిని చెక్కడంలో యువత కీలక పాత్రను గుర్తిస్తూ ఈ అంగీకారం చాలా కీలకమైనది.

యువ ఓటర్ల చురుకైన మరియు సమాచారంతో పాల్గొనడం అనేది ప్రజాస్వామ్యం యొక్క సామర్థ్యానికి నిదర్శనం మాత్రమే కాదు, శక్తివంతమైన, అందరినీ కలుపుకొని మరియు ముందుకు ఆలోచించే భారతదేశానికి ఉత్ప్రేరకం. వారి స్వరాలు, ఎంపికలు మరియు ఆకాంక్షలు దేశం యొక్క మార్గాన్ని ఆకృతి చేస్తాయి, దాని అభివృద్ధి చెందుతున్న యువత జనాభా యొక్క డైనమిక్ అవసరాలకు అనుగుణంగా భవిష్యత్తును నిర్ధారిస్తాయి.

# దౌత్యనీతిలో నరేంద్రుడి నవ్య అడుగులు

**● నరేంద్ర మోదీ 2.0 పాలనలో సరికొత్త విదేశాంగ విధానం ● ప్రతి చిన్న అంతర్జాతీయ సమస్య పరిష్కారానికి భారత్ బాటలు ● ఫార్మసీ క్యాపిటల్ ఆఫ్ ది వరల్డ్ గా మన భారతం ● ఉక్రెయిన్ - రష్యా, ఇజ్రాయిల్ - పాలస్తీనా యుద్ధంలో పరిణితి నిర్ణయాలు ● విదేశీ సంబంధాల విస్తరణలో ముందడుగు అమోఘం**

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

ఐదు వేల సంవత్సరాల నాగరికత కలిగిన భారతం 1947-2023 మధ్య కాలపు 76-ఏండ్ల విదేశాంగ విధానంలో ఎన్నో మార్పులను చవిచూసింది. 1947లో భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరపు కాలంలో యూయస్-రష్యాల మధ్య అగ్రదేశాలుగా ఆదిపత్య విభేదాలు, రష్యా విచ్ఛిన్నమైన తరువాత అమెరికా ఏకైక అగ్రదేశాంగా కొనసాగడం, అనంతరం చైనా-యూయస్ల మధ్య ఆదిపత్య విభేదాలు నేడు పొడచూపడం చరిత్ర చవి చూసింది. గత తొమ్మిదేండ్లకు పైగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారతదేశ సనాతన సహృదయాన్ని, మానవీయ కోణాన్ని ప్రపంచ దేశాలకు రుచి చూపడం, ప్రతి చిన్న అంతర్జాతీయ సమస్య పరిష్కారానికి ప్రపంచం ఇండియా వైపు చూడడం సర్వసాధారణం కావడం నరేంద్ర మోదీ చూపిన విదేశాంగ దౌత్య బాటయే అని గట్టిగా నమ్మాలి. 2014లో జరిగిన సాధారణ ఎన్నికల్లో 282 యంపీ సీట్లను గెలిచిన భాజపా పూర్తి మెజారిటీ కలిగిన ఏకైక పార్టీగా గెలుపొందడం (మూడు దశాబ్దాల అనంతరం) చూసాం. భారత 14వ ప్రధానమంత్రిగా మే 26, 2014న ప్రమాణం చేసిన నరేంద్ర మోదీ సాంప్రదాయ ఆలోచనలకు భిన్నంగా విలక్షణ రీతిలో దేశ హితం కోరి తనదైన విభిన్నమైన విదేశాంగ విధానాన్ని భారత ప్రజలకు, ప్రపంచ దేశాలకు పరిచయం చేశారు. ప్రధానిగా పదవీ ప్రమాణం చేసిన వెంటనే భూటాన్తో మొదలై నేపాల్, మయన్మార్ లాంటి ఇతర పొరుగు దేశాల్లో పర్యటించి, మిత్రుత్వాన్ని ఆశించి విమర్శకుల నోరు మూయించడం చూశాం. తొలి రెండేళ్లలోనే యూయస్, రష్యా, చైనా, ఫ్రాన్స్, జపాన్, జర్మనీ లాంటి దేశాలతో సంబంధాలను పటిష్ట పరచడంలో కృతకృత్యులయ్యారు. మొత్తంగా 41 దేశాల ప్రతినిధులు పాల్గొన్న ఇండో-ఆఫ్రికన్ సమిట్ను 2015లో నిర్వహించి తన సత్తా చాటుకున్నారు. బరాక్ ఒబామా, డొనాల్డ్ ట్రంప్లతో చేతులు కలిపి అమెరికాతో సంబంధాలను మెరుగుపరచడంతో వ్యాపార వాణిజ్యాలు పెరగడం, హిందూ మహాసముద్రంలో చైనా ప్రవేశించకుండా తన చతురతను ప్రదర్శించి పాకిస్థాన్ను ఏకాకిని చేయడంలో విజయం సాధించారు. పాకిస్థాన్, చైనాలు దగ్గరయితే జరిగే ప్రమాదాన్ని పసిగట్టిన మోదీ చైనా తలపెట్టిన బెల్ట్ రోడ్ను వ్యతిరేకించారు. పాకిస్థాన్ను చైనాకు, యూయస్కు దగ్గర కాకుండా ఏకాకిని చేయడంలో నరేంద్రుడి చాణక్య నీతి అర్థం అవుతుంది. చైనాకు దగ్గర కాకుండా జపాన్, వియత్నామ్, థైవాన్ లాంటి దేశాలను తన వైపుకు చూసేలా పథక రచన చేశారు. పాకిస్థానీ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని కట్టడి చేయటానికి భారత సాయుధ దళాలకు మోదీ ప్రభుత్వం స్వేచ్ఛను ఇచ్చింది. యూరీ/పుల్వామా దుర్ఘటనకు ప్రతీకారంగా పాకిస్థానీ బాలాకోట్ పై సర్జికల్ ఎయిర్ స్ట్రైక్ నిర్వహించి దాదావు 200లకు పైగా ఉగ్రవాదులను, స్థావరాలను, ముఖ్య నేతలను మట్టుపెట్టగలిగారు. ఆర్టికల్ 370ని రద్దు చేసిన మోదీ ఉగ్రవాదులకు, పాకిస్థాన్కు గట్టి జవాబు చెప్పగలిగారు. తొలి విడత ప్రధానిగా మోదీ తీసుకున్న విదేశాంగ నిర్ణయాలు పొరుగు దేశాలతో మైత్రి భావనలతో మన దేశానికి ఎనలేని మేలునే కాకుండా అంర్జాతీయ వేదికల్లో దేశ ప్రతిష్ట ఇనుమడించడం గమనించాం. ప్రధానిగా తొలి 18 మాసాల్లో ముడి చమురు ధర బారెల్కు 109 డాలర్లలో 79 డాలర్ల వరకు తగ్గించగలిగారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా 2070 వరకు శూన్య ఉద్గార దేశంగా భారతం అవతరిస్తుందని ప్రపంచానికి చాటారు. ఉగ్రవాదాన్ని ఉపేక్షించేది లేనేలేదనే భారత గంభీర స్వరాన్ని మోదీ వినిపిస్తూ ఉగ్రవాదాన్ని కట్టడి చేయగలిగారు. 2017లో డోక్లామ్ ప్రాంతంలో చైనా సైన్యం నిర్మించ తలపెట్టిన రోడ్డును ప్రతిఘటించి ఆపరేషన్ జుపీటర్లో భాగంగా చైనాను నిలువరించగలగడం భారత దౌత్య నీతి విజయంగా పేర్కొంటారు.

దేశ 16వ ప్రధానిగా 30 మే 2019న ప్రమాణ స్వీకారం చేసిన మోదీ నాటి విదేశాంగ మంత్రిగా సుష్మ స్వరాజ్ నేతృత్వంలో జాతీయ భద్రత సలహాదారు అజిత్ దోవల్ సలహాలతో విదేశీ సంబంధాలను పటిష్ట పరచడానికి కృషి చేశారు. రెండవ టర్మ్లో ప్రధానమంత్రిగా పదవి చేపట్టగానే బంగ్లాదేశ్, అఫ్ఘానిస్థాన్ దేశాలను పర్యటిస్తూ ఆశ్చర్యకరంగా పాకిస్థాన్లో కూడా ఆకస్మికంగా పర్యటించి అందరి అంచనాలను తలక్రిందులు చేశారు. 76 ఏండ్ల స్వతంత్ర భారతంలో తొలిసారి ఇండియా ఫస్ట్ అనే భావనకు ప్రాధాన్యం ఇవ్వడంతో జాతీయ భద్రత, దేశ ప్రయోజనాలతో కూడిన విదేశాంగ విధానానికి చొరవ చూపారు. ఆత్మవిశ్వాసం నిండిన ఇండియాకు పునాదులు వేయడంతో మోదీ విదేశాంగ విధాన్ని గట్టి అడుగులు పడ్డాయి. దేశ విదేశాంగ విధానాలతో భారత ఆర్థిక సంబంధాలు మెరుగుపడ్డాయి. క్వాడ్ (క్వాడ్రీలాటరల్ సెక్యూరిటీ డైలాగ్-యూయస్/ఆస్ట్రేలియా/జపాన్/ఇండియా) కూటమితో మొదలు ఐ2యు2 (ఇండియా, ఇజ్రాయిల్, యూయస్, యూఏఈ), జి20, బ్రిక్స్ (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, సౌత్ ఆఫ్రికా) కూటమి, జి20 కూటమి, షాంగై కొఆపరేషన్ ఆర్గనైజేషన్ (చైనా, రష్యా, ఇండియా, పాకిస్థాన్ లాంటి 8 దేశాల) కూటమి వరకు భారత్ తనదైన ప్రత్యేకతను, ప్రాధాన్యాన్ని పొందడంతో సఫలీకృతం అయ్యింది. జి20 కూటమి అధ్యక్ష భాద్యతలను సహితం ఇండియా ప్రధాని మోదీ చేతుల్లోకి చేరడం, సమర్థవంతంగా కూటమి సమావేశాలను విజయవంతంగా ఢిల్లీలో నిర్వహించడం గమనార్హం, అమెరికాతో వ్యూహాత్మక సంబంధాలను కొనసాగిస్తూనే పలు దేశాలతో సంతులిత సంబంధాలను కొనసాగిస్తున్నది. ఇతర దేశాల అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోకుండా, భారత్ అంతర్గత విషయాల్లో ఎవరూ జోక్యం చేసుకోకుండా ఉండేలా తన చతురతను చాటుకుంటున్నది.

గత 9 ఏండ్ల మోదీ నాయకత్వ పాలనలో భారత విదేశాంగ విధానం అద్భుత ఫలితాలను ఇవ్వడం, అన్ని దేశాలు ఇండియా వైపు చూడడం జరుగుతున్నది. ఐరాస భద్రత మండలిలో శాశ్విత సభ్యత్వం కోసం అనేక దేశాలు తమ సమ్మతిని వెల్లడిస్తూనే ఉన్నాయి. ఐరాస భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం లేకపోయినా పలు దేశాలు అనేక సందర్భాల్లో మోదీ అభిప్రాయానికి విలువను ఇవ్వడం భారత్కు శుభ పరిణామంగా మారింది. మోదీ విదేశాంగ విధానాన్ని నేటి విదేశాంగ మంత్రి యస్. జైశంకర్ సమర్థవంతంగా నిర్వహించడం చూస్తున్నాం. ఒకనాడు మెతక వైఖరి ప్రకటిస్తో వచ్చిన భారతం నేడు తనదైన నిర్దిష్ట విధానాన్ని ధైర్యంగా ప్రకటించడం ఆనందదాయకం. 2017లో మోదీ తొలిసారి డోక్లాం లోయలో అడుగు పెట్టిన తరువాత గత్యంతరం లేని పరిస్థితుల్లో చైనా వెనకడుగు వేయడం, గల్వాన్ లోయ దుర్ఘటన అనంతరం చైనా తన దురాలోచనకు చరమగీతం పాడి దారికి రావడం చూసాం. చైనాను ఎదురించడంలో సఫలమైన ఇండియాను చూసిన విదేశాలు భారత్ వైపు మర్యాదగా చూడడం జరుగుతోంది. కోవిడ్-19 విపత్తు కల్లోలంలో ప్రపంచ దేశాలకు భారతీయ రక్తంలోని మానవత్వం అవగతం కావడం, 65 మిలియన్ల కోవిడ్-19 టీకా డోసులను 100కు పైగా దేశాలకు అందించిన మోదీ అంతర్జాతీయ స్థాయిలో మానవతా మూర్తిగా అవతారం ఎత్తడం ఫార్మసీ క్యాపిటల్ ఆఫ్ ది వరల్డ్గా పేరు తెచ్చుకోవడం భారతీయులకు గర్వకారణం. ఉక్రెయిన్పై రష్యా దాడితో 24 ఫిబ్రవరి 2022న మొదలైన యుద్ధం దాదావు 21 నెలలుగా కొనసాగుతూ ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలను చిన్నాభిన్నం చేయడం చూస్తున్నాం. ఈ సంధి కాలంలో ఇండియా విదేశాంగ విధానంలో రష్యాపై ఎలాంటి ఆంక్షలు విధించకుండా వ్యాపార సంబంధాలను కొనసాగిస్తూనే యుద్ధాన్ని అంతం చేయాలనే తన అభిప్రాయాలతో ఆ దేశాలను కోరటం జరుగుతున్నది. ఈ దశలో యూయస్, యూరోప్ దేశాలు ఉక్రెయిన్కు చేయూతను ఇవ్వడం, భారతదేశం రష్యాకు వ్యతిరేకంగా నిలవాలనే ఒత్తిడులను తట్టుకొని తనదైన వినూత్న విధానాన్ని ప్రదర్శించడం హర్షదాయకం. చైనా అగ్ర దేశంగా ఎదగడం, రష్యాకు దగ్గర కావడం చూస్తున్న అమెరికా నేతృత్వ నాటో కూటమి దేశాలు కొంత ప్రమాదాన్ని పసిగడుతున్నాయి. నేడు రష్యా, అమెరికాలతో సమతుల్యత చూపడం భారత్కు కొంత కష్టంగా కనిపిస్తున్నప్పటికీ ఇండియా తనదైన నిర్ణయాలతో ఇరు దేశాలకు సమాన దూరంలో నిలవడం మన విదేశాంగ విధాన విజయమని, దీనితో భారత్కు చవకగా ముడి చమురు రష్యా నుంచి పొందడం మోదీ ఘనవిజయంగా చెప్పవచ్చు. 07 అక్టోబర్ 2023న పాలస్తీనాకు చెందిన హమాస్ సంస్థ ఆకస్మిక దాడిలో 1400లకు పైగా ప్రాణాలు వదలడంతో నివ్వెరపోయి, తేరుకొన్న ఇజ్రాయిల్ ప్రతి దాడులతో గాజా స్ట్రిప్ ప్రాంతం రక్తసిక్తం కావడం, ఆసుపత్రులు సహితం బాంబులతో నేలమట్టం కావడంతో దాదావు పది వేల మంది పాలస్తీనియన్ల ప్రాణాలను కోల్పోతున్న ఈ భీకర తరుణంలో భారతం తనదైన నిర్ణయం తీసుకోని తొలుత హమాస్ దాడిని ఖండించడం, అనంతరం ఇజ్రాయిల్ సైన్యం చేపడుతున్న బాంబు దాడులను ఖండిస్తూ మానవీయ కోణంతో ముందుకు సాగడం మోదీ ప్రత్యేకతగా విదేశాంగ నిపుణులు పేర్కొంటున్నాం.

ఇండియా అన్ని రంగాల్లో బలపడడం, తనదైన వాణిని వినిపించడం, శక్తివంతమైన నాయకత్వాన్ని నరేంద్ర మోదీ ప్రదర్శించడం, విదేశాంగ మంత్రి జై శంకర్తో కలిసి అద్భుత విదేశీ సంబంధాలు నెలకొల్పడం శుభ పరిణామం. రెండు విభిన్న ధృవాలుగా ఎదుగుతున్న యూయస్, చైనా అగ్ర దేశాల నడుమ భారతం సంతులితను చూపడం మన విజయంగా చెప్పవచ్చు. మోదీ నేతృత్వంలో భారతదేశం ఒక బలమైన ఆసియాలో ఓ ప్రాంతీయ శక్తిగా ఎదగడం హర్షించదగిన అంశంగా వివరిస్తున్నారు. అంతరిక్షాన్ని (స్పేస్) వ్యూహాత్మకంగా వాడుకోవడం, దేశం లోపలనే కాకుండా పొరుగు దేశాలతో సుస్థిర (స్టెబిలిటీ) సంబంధాలను పెంపొందించుకోవడం, ఆర్థిక/మిలటరీ/సాఫ్ట్ పవర్ లాంటి సామర్థ్యాలు కలిగిన భారతం నేడు ప్రపంచ దేశాల ముందు సగర్వంగా తనదైన విదేశాంగ విధానాన్ని అమలు చేస్తూ అన్ని దేశాలకు మిత్ర దేశంగా వెలుగొందుతున్నది. చైనా,అమెరికాల మధ్య విభేదాలు పెరుగుతున్న కొద్ది భారత-చైనా బంధాలు పటిష్టం అవుతున్నాయి. భారత్కు వాయవ్య ప్రాంత దేశాలతో బంధాలు బలపడటానికి ఇండియా-మయాన్మర్-థాయిలాండ్ హైవే, కలదన్ మల్టీ-మోడల్ ట్రాన్స్పోర్ట్ కారిడార్ లాంటి అమలులోకి వచ్చాయి. గత ఇండియా వలె అంతర్జాతీయ నియమాలను పాటించే (రూల్ ఫాలోయింగ్) దేశంగా కాకుండా నేటి ఇండియా నియమాలను నిర్ణయించే (రూల్ మేకింగ్) స్థాయికి ఎదగడంలో మోదీ పాత్ర అనన్య సామాన్యం, అద్వితీయం.






# రాజస్థాన్‌లో ప్రచార పర్వం ముగింపు

● మోడీ- గెహ్లాట్ పోరులో విజేత ఎవరు ? ● గెహ్లాట్‌ను పదే పదే టార్గెట్ చేసిన ప్రధాని మోడీ ● రాజస్థాన్‌లో పాగాకు బీజేపీ గట్టి ప్రయత్నం ● మళ్లీ అధికార పీఠం కోసం కాంగ్రెస్ హామీల వర్షం ● రేపు పోలింగ్



జైపూర్ : ఉత్తరాది రాష్ట్రం రాజస్థాన్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి గురువారంతో తెర పడింది. రాజస్థాన్‌లోని 200 అసెంబ్లీ సీట్లకు శనివారం (25న) పోలింగ్ జరగనున్నది. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉన్న ఈ రాష్ట్రంలో ఎలా అయినా పాగా వేసేందుకు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న ఐదు రాష్ట్రాల ఎన్నికలలో బీజేపీ ఆశలు పెట్టుకున్న ఏకైక రాష్ట్రం కూడా ఇదే. దీంతో ప్రధాని నరేంద్ర మోడీ ఇక్కడ తీవ్రంగా ప్రచారం చేశారు. రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో మరొక సారి అధికారం నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఏడు గ్యారంటీలతో మ్యానిఫెస్టో ఇచ్చింది. కాంగ్రెస్ ఇందులో కుల గణనతో పాటు పలు హామీలు ఇచ్చింది. తద్వారా రాష్ట్రంలో అత్యధిక బీసీల మద్దతు పొందేందుకు పార్టీ ప్రయత్నిస్తోంది. అయితే, బీజేపీ దీనిని కౌంటర్ చేసేందుకు గెహ్లాట్ సర్కార్ హయాంలో మహిళలపై దాడులు, అవినీతి వంటి అంశాలను తెరపైకి తెచ్చింది. ముఖ్యంగా ప్రధాని మోడీ ప్రసంగాల్లో గెహ్లాట్‌ను పదే పదే టార్గెట్ చేయడంతో మిగతా అంశాలన్నీ పక్కకు వెళ్లిపోతున్నాయి. రాజస్థాన్‌లో ఐదు సంవత్సరాల పాటు ప్రభుత్వాన్ని నడిపించిన అశోక్ గెహ్లాట్‌కు, సీఎం పదవిపై ఆశ పెట్టుకుని విఫలమైన సచిన్ పైలట్‌కు మధ్య పోరు నడిచింది.

అయితే, ఎన్నికల వేళ ఆ ప్రభావం పార్టీ అవకాశాలపై పడకుండా కాంగ్రెస్ అధిష్ఠానం చర్యలు తీసుకుంది. అయినా పైలట్ సామాజికవర్గమైన గుజ్జర్లతో పాటు ఎస్టీలు, ముస్లింలు కూడా ఆ పార్టీపై గుర్రుగా ఉన్నారు. అయితే, వారంతా బీజేపీకి ఓటు వేయకపోయినా కాంగ్రెస్‌కు దూరంగా ఉంటే చాలు ఆ పార్టీకి కష్టాలు తప్పవు. వారిలో గుజ్జర్లు మాత్రం కాంగ్రెస్‌పై కోపంతో బీజేపీ వైపు మొగ్గే అవకాశం ఉంది. అందుకే గెహ్లాట్, పైలట్ పోరును పదే పదే జనంలోకి పంపేందుకు ప్రధాని మోడీ ప్రయత్నించారు. అలాగే మహిళలపై పెరిగిన దాడులు, ఇతర వర్గాల పరిస్థితులు, కులం వంటి అంశాలను మోడీ ప్రస్తావించారు. దీనితో మోడీ వర్సెస్ గెహ్లాట్‌గా మారిపోయిన ఈ పోరు స్థానిక బీజేపీ నేతలను డమ్మీలుగా మార్చేసింది. ఇప్పుడు గెహ్లాట్ కావాలా మోడీ సర్కార్ కావాలా అన్నట్లు పరిస్థితి మారింది. తాజా పరిమాణాలపై చికాకుగా ఉన్న గెహ్లాట్ మోడీ రాజస్థాన్ ఎన్నికలను లోక్ సభ ఎన్నికల్లా ఫీలవుతున్నారని ఎద్దేవా చేశారు. ఇలా గెహ్లాట్ వర్సెస్ మోడీగా మారిన పోరులో ఓటర్లు ఎవరిని ఆదరించబోతున్నారో శనివారం తేలిపోనున్నది.

## రాజేష్ పైలట్‌పై నా ప్రశ్నలకు
# కాంగ్రెస్ స్పందించడం లేదు

● రాజేష పైలట్ ఒక్కసారి విమర్శించి నష్టపోయారు ● ఇప్పుడు సచిన్ పైలట్‌కూ అదే గతి పడుతుంది ● ఆయనను కాంగ్రెస్ బలిపశువు చేస్తుంది ● భిల్వారాలో ఎన్నికల ర్యాలీలో మోడీ ఆరోపణాస్త్రాలు

జైపూర్ : రాజస్థాన్ మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్ తండ్రి రాజేష్ పైలట్‌పై తాను వేసిన ప్రశ్నలకు కాంగ్రెస్ స్పందించడం లేదని ప్రధాని నరేంద్ర మోడీ గురువారం ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రాజస్థాన్ భిల్వారాలో జరిగిన బహిరంగ ర్యాలీలో మాట్లాడిన ప్రధాని మోడీ కాంగ్రెస్‌పై ఆ ఆరోపణ చేశారు. రాజేష్ పైలట్‌ను కాంగ్రెస్ పార్టీ ఉపయోగించుకొని తరువాత పాలల్లో ఈగలా పక్కన పెట్టిందని ప్రధాని ఇటీవల ఆరోపించారు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడారన్న కోపంతో తండ్రిపై శిక్ష విధించగా ఇప్పుడు సచిన్ పైలట్‌కు కూడా అదే శిక్ష విధిస్తున్నారని మోడీ దుయ్యబట్టుతూ, కాంగ్రెస్ పార్టీ విధానాలను విమర్శించిన వారందరికీ ఇలాగే చేస్తారా అని ప్రశ్నించారు. తన ప్రశ్నలపై కాంగ్రెస్ సమాధానం చెప్పకుండా తప్పించుకుంటోందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ఆడుతున్న నాటకంలో సచిన్ పైలట్ బలిపశువు అవుతారని మోడీ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'బుధవారం నుంచి కాంగ్రెస్ రాజకుటుంబం నన్నే విమర్శిస్తోంది. రాజేష్ పైలట్‌ను ఎప్పుడూ అవమానించలేదని కాంగ్రెస్ అవాస్తవాలు మాట్లాడుతోంది. కానీ నేను లేవనెత్తిన ప్రశ్నకు పార్టీ నేతలు సమాధానం ఇవ్వడం లేదు. ఒక గుర్జర్ కుమారుడు (సచిన్ పైలట్) రాజకీయాల్లో తన మార్క్ చాటడానికి కష్టపడుతున్నారు. కాంగ్రెస్‌కు తన జీవితాన్ని ఇచ్చారు. ఆయనను ఉపయోగించుకున్న తరువాత కాంగ్రెస్ రాజకుటుంబం పాలలో ఈగలా మారుస్తుంది. ఆ



పార్టీ నేతలు దివంగత రాజేష్ పైలట్‌తో కూడా అదే చేశారు. ఆయన కొడుకుతో కూడా అదే చేస్తున్నారు. రాజేష్ పైలట్ ప్రశ్నించడంతో ఆయన వైఖరి నచ్చక పక్కన పెట్టి ఇప్పుడు కుమారుడిపై కోపం తీర్చుకుంటున్నారు. మీకు కాంగ్రెస్ చరిత్ర తెలుసు. ఢిల్లీ హైకమాండ్ కారణంగా పార్టీలోని తప్పులకు వ్యతిరేకంగా స్వరం పెంచడానికి ఎవరు ప్రయత్నించినా రాజకీయంగా నష్టపోతారు. రాజేష్ పైలట్ ఒక్కసారి మాత్రమే కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా మాట్లాడారు. అది కూడా ఆ పార్టీ మంచి కోరి చేసిందే. కానీ పార్టీ ఇప్పటి వరకు సచిన్ పైలట్‌ను శిక్షిస్తోంది. తండ్రి మీద కోపంతో సచిన్ పైలట్ పట్ల ద్వేషపూరిత భావనతో ఉంది' అని ప్రధాని మోడీ విమర్శించారు. రాష్ట్రంలోని 200 అసెంబ్లీ స్థానాల్లో 30–35 స్థానాల్లో ఫలితాలను ప్రభావితం చేసే గుర్జర్ కమ్యూనిటీకి చెందిన పైలట్లు ఎన్నికల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. రాజస్థాన్ శాసనసభకు శనివారం ఎన్నికలు జరగనున్నాయి.



# ఓబీసీల్లోకి తూర్పు కాపులు ?

● ఎన్నికల వేళ కేంద్రం మరో బిగ్ ప్లాన్ ● గతంలో తూర్పు కాపులను బీసీల జాబితాలో చేర్చిన ప్రభుత్వాలు ● విద్య, ఉద్యోగాల్లో ఓబీసీ రిజర్వేషన్ కోసం తూర్పు కాపుల డిమాండ్ ● ఓబీసీ జాబితాలో వారి చేర్పునకు సిఫార్సు చేయనున్న జాతీయ బీసీ కమిషన్

న్యూఢిల్లీ/ అమరావతి : ఆంధ్ర ప్రదేశ్‌లో తూర్పు కాపుల ప్రస్తావన రాగానే వెంటనే గుర్తుకు వచ్చే ప్రాంతం ఉత్తరాంధ్ర. ఆ ప్రాంతంలోని మూడు ఉమ్మడి జిల్లాలు విశాఖ, విజయనగరం, శ్రీకాకుళంలో ఎక్కువగా తూర్పు కాపుల సామాజిక వర్గ ప్రభావం కనిపిస్తుంది. అలాగే ఇక్కడి వెనుకబాటు తనం కారణంగా ఇతర ప్రాంతాలకు వలసపోయిన తూర్పు కాపుల సంఖ్య కూడా ఎక్కువగానే ఉంది. అయితే, కాపులతో పోలిస్తే వీరిలో ఉన్న వెనుకబాటు తనం కారణంగా వారిని గతంలో ప్రభుత్వాలు బీసీల జాబితాలో చేర్చాయి. కానీ ఉత్తరాంధ్రలో ఉంటున్న తూర్పు కాపులకు మాత్రమే రిజర్వేషన్ ఫలాలు అందుతున్నాయి. 2014 ముందు వరకు ఉత్తరాంధ్రతో పాటు ఇతర ప్రాంతాల్లో ఉంటున్న తూర్పు కాపులకు కూడా కేంద్ర ప్రభుత్వ ఓబీసీ రిజర్వేషన్ ఫలాలు దక్కేవి. కానీ 2014లో కేంద్రం తీసుకున్న నిర్ణయంతో ఆ ప్రయోజనం కేవలం ఉత్తరాంధ్రకే పరిమితం అయింది. విద్య, ఉద్యోగాల్లో ఓబీసీ రిజర్వేషన్ ఇవ్వాలని మిగతా ప్రాంతాల్లో ఉంటున్న తూర్పు కాపులు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. దీనితో ఆ వ్యవహారాన్ని జాతీయ బీసీ కమిషన్‌కు కేంద్ర ప్రభుత్వం అప్పగించింది. జాతీయ బీసీ కమిషన్ అధ్యయనం తరువాత ఇప్పుడు తూర్పు కాపులు అందరినీ ఓబీసీ జాబితాలో చేరుస్తూ సిఫార్సు చేసేందుకు సిద్ధమైంది. ఈ విషయాన్ని బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు బుధవారం వెల్లడించారు.

జాతీయ బీసీ కమిషన్ కేంద్రానికి ఈ మేరకు సిఫార్సు చేస్తే తూర్పు కావులకు ఇక ఓబీసీ జాబితాలో చోటు దక్కినట్లేనని ఆయన తెలిపారు. దీనితో ఏపీలో లక్షల సంఖ్యలో ఉన్న తూర్పు కాపులకు అది శుభ వార్త కాబోతోంది. ఏపీలో ఇప్పటికే జనసేనతో పొత్తులో ఉన్న బీజేపీ తెలంగాణ ఎన్నికల తరువాత టీడీపీతోనూ పొత్తు పెట్టుకోవచ్చని భావిస్తున్నారు. అలాగే టీడీపీకి ఉత్తరాంధ్రలో ఉన్న తూర్పు కాపుల్లో మంచి పట్టు ఉంది. అలాగే జనసేనకు కాపుల్లో పట్టు పెరుగుతోంది. ఈ నేపథ్యంలో తూర్పు కాపులకు ఓబీసీ రిజర్వేషన్ కల్పించడం ద్వారా వారిని తమ వైపు పూర్తిగా తిప్పుకోవాలని బీజేపీ భావిస్తోంది. అసలే కుల రాజకీయాలు ఎన్నికలను శాసించే రాష్ట్రం కావడంతో జాతీయ బీసీ కమిషన్ ద్వారా బీజేపీ ఈ కసరత్తు పూర్తి చేయబోతున్నట్లు తెలుస్తోంది. అదే జరిగితే వచ్చే ఎన్నికల్లో ఉత్తరాంధ్రతో పాటు మిగతా ప్రాంతాల్లోనూ తూర్పు కాపులు కూడా ఆ కూటమికి అండగా నిలిచే అవకాశాలు ఉన్నాయి.

# ధర్మపురిలో త్రిముఖ పోటీ

లక్ష్మీనరసింహస్వామి కొలువైన నియోజకవర్గం ధర్మపురి. ఈ నియోజకవర్గం ఆవిర్భావం నుంచి గులాబీ జెండా ఎగురుతోంది. నియోజక వర్గాల వునర్విభజన తర్వాత దర్మపురి నుంచి 2009 సాధారణ ఎన్నికలోను, ఉప ఎన్నికలోను గెలుపొంది, ఆరేళ్లలో నాలుగుసార్లు ఎన్నికై రికార్డు సృష్టించారు. రెండుసార్లు తెలంగాణ ఉద్యమంలో భాగంగా రాజీనామా చేసి ఉప ఎన్నికలలో గెలుపొందారు. 2014, 2018తో సహా మొత్తం ఆరుసార్లు గెలిచారు. ధర్మపురి ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు టీఆర్ఎస్ తరవున బరిలో దిగుతున్న కొప్పుల ఈశ్వర్ కే ఇక్కడి ప్రజలు పట్టం కడుతున్నారు. మరోవైపు నియోజకవర్గంలో బీసీ ఓటర్లే అధికంగా ఉండడంతో వారిని ఆకర్షించే పనిలో పడ్డారు ఆయా పార్టీల అభ్యర్థులు. ఆరేళ్ళ వ్యవధిలో నాలుగుసార్లు గెలిచిన ముగ్గురు టిఆర్ఎస్ నేతల్లో ఈశ్వర్ ఒకరు కావడం విశేషం నాలుగు సార్లు గెలిచిన మంత్రి కొప్పుల ఈశ్వర్.. ఈసారి ఐదో విజయం కోసం సై అంటున్నారు. గడిచిన నాలుగున్నర ఏళ్ళలో నియోజకవర్గంలో జరిగిన అభివృాఏద్ధి పనులతోపాటు.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రజలు మరోసారి పట్టం కడతారని కొప్పుల ఈశ్వర్ ధీమాతో ఉన్నారు. అయితే పార్టీకి చెందిన నాయకులే తనకు వ్యతిరేకంగా పనిచేస్తుండడంతో ధర్మపురి నియోజకవర్గంలో మంత్రి కొప్పుల ఈశ్వర్కు మింగుడు పడకుండా చేస్తుందనే ప్రచారం జోరుగా జరుగుతోంది. కొప్పుల పేరుతో ఆయన అనుచరులు చేసే ఆగడాలు, భూ దందాలు, సెటిల్ మెంట్లు, అక్రమ కేసులతో మంత్రిపై వ్యతిరేకత పెరిగింది. నిను వీడను నీడను నేను అంటూ సుదీర్ఘ పోరాటం చేస్తున్న అడ్లూరి లక్ష్మణ్ కుమార్.. కొప్పులను ఢీ కొడుతున్నారు.



ఓడిపోయిన గత నాలుగున్నర ఏళ్లుగా ప్రజల మధ్య వుండడంతో పాటు, ప్రజల్లో సానుభూతి లక్ష్మణ్ కుమార్కు కలసి వచ్చే అంశం. తొమ్మిదిన్నర ఏళ్ల పాలనలో ధర్మపురి నియోజకవర్గం ఆశించిన స్థాయిలో అభివృాఏద్ధి జరగలేదని, ఈసారి తమ ఓటు కాంగ్రెస్కే వేస్తారంటూ లక్ష్మణ్





చెవుతున్నారు. బీజేపీ నుంచి ఎస్.కుమార్ పోటీలో నిలిచారు అయితే ఈ పోటీ నామమాత్రమేనని కొందరు చెవుతున్నారు. ఏదిఏమైనా. ధర్మపురిలో జరగబోయేది ధర్మ యుద్ధమని అధికార ప్రతిపక్షాలు ప్రచారం చేస్తున్న వేళ.. రాజకీయం ఆసక్తిని రేకెత్తిస్తోంది.

# వారసుల సవాళ్లతో దద్దరిల్లుతున్న కోరుట్ల

కోరుట్ల నియోజకవర్గం రెండువేల తొమ్మిది నుంచి కొత్తగా ఏర్పడిన కోరుట్ల నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీనే గెలిచింది. .. ఈసారి హేమాహేమీల వారసులు బరిలో ఉన్నారు. 2009 నుంచి 2018 వరకు బీఆర్ఎస్ నుంచి నాలుగుసార్లు గెలిచిన కల్వకుంట్ల విద్యాసాగర్రావు ఈసారి తనయుడు డాక్టర్ సంజయ్ను బరిలో నిలిపారు. కాంగ్రెస్ నుంచి మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్రావు కుమారుడు నర్సింగరావు, కమలం పార్టీ నుంచి డి.శ్రీనివాస్ తనయుడు, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ గట్టి పోటీనిస్తున్నారు. అన్ని పార్టీలు ఓటర్లను ఆకట్టుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. సీఎం కేసీఆర్ ప్రత్యేక దృాఎష్టి, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్రావు కృాఎషితో అభివృాఎద్ధి, సంక్షేమంలో ఆదర్శంగా నిలుస్తున్నదని తనగెలువుకు అవే బాసటగా నిలుస్తాయంటున్నారు. డాక్టర్ సంజయ్ , విద్య, వైద్యం సహా అన్నిరంగాల్లో గణనీయమైన వృాఎద్ధిని సాధించి పేదలకు స్వాంతన కలిగిస్తున్నది. మిషన్ భగీరథ కింద ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నారు. ల్లాల వునర్విభజనలో భాగంగా కొత్తగా మెట్పల్లి, కోరుట్ల కేంద్రాలుగా రెవెన్యూ డివిజన్లు ఏర్పటు కాగా పేద, మధ్యతరగతి పిల్లలకు ఉచితంగా నాణ్యమైన విద్యను అందించాలనే గొప్ప ఆలోచనతో ప్రభుత్వం గురుకుల విద్యాలయాలను ఏర్పాటు చేసింది. నియోజకవర్గంలో ఏడు గురుకుల విద్యాలయాలను ప్రారంభించింది.

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నిజాం షుగర్ ఫ్యాక్టరీలను వునరుద్ధరిస్తామని కోరుట్ల కాంగ్రెస్ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు హామీతో ముందుకు సాగుతున్నారు. బీఆర్ఎస్సర్కార్ కమీషన్ల ప్రభుత్వమని, ప్రతి పథకంలో ఆ పార్టీ లీడర్లు కమీషన్లు తీసుకుంటున్నారని, సీఎం కేసీఆర్ ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు.బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ డిస్కౌంట్ల డాక్టర్గా ప్రచారం చేసుకుంటున్నారని.. కానీ ఆయన కమీషన్ల డాక్టర్







అని ఆరోపించారు. 10 ఏళ్ల బీఆర్ఎస్పాలనతో ప్రజలు విసుగుచెందారని, మార్పు కోరుకుంటున్నారన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తోందని ధీమా వ్యక్తం చేశారు. నిజామాబాద్ నుంచి మూడుసార్లు కాంగ్రెస్ ఎమ్మెల్యేగా పనిచేసిన డి.శ్రీనివాస్ కుమారుడు అరవింద్ ప్రస్తుతం బిజేపి పార్లమెంటు సభ్యుడిగా ఉన్నారు. ఈ ఎన్నికలలో బిజేపి తరవున శాసనసభకు పోటీ చేస్తున్నారు. చెరకు ఫ్యాక్టరీలు తెరిపిస్తాం ! ఇథనాల్ ఫ్యాక్టరీలు పెట్టిస్తాం !! రైతులకు మంచి ధరలు ఇప్పిస్తాం ! యువతకు ఉపాధి కల్పిస్తాం !! తదితర హామీలో ప్రచారం లో దూసుకుపోతూ గెలువు ధీమాలో ఉన్నారు.

## చైనాలో అంతుబట్టని
# మరో మహమ్మారి ?

● అసాధారణంగా పెద్ద సంఖ్యలో ఆసుపత్రుల్లో చేరుతున్న పిల్లలు ● ప్రభావిత పిల్లల్లో ఊపిరితిత్తుల వాపు, తీవ్రమైన జ్వరం, అసాధారణ లక్షణాలు ● రోగులతో కిటకిటలాడుతున్న బీజింగ్, లియానింగ్ ప్రావిన్స్‌లలోని హాస్పిటల్స్ ● స్కూళ్లు మూసివేయాల్సిన పరిస్థితి ఏర్పడిందంటున్న చైనా మీడియా వర్గాలు



బీజింగ్ : కొవిడ్ మహమ్మారి సృష్టించిన విలయం నుంచి ఇప్పుడిప్పుడే ప్రపంచం తేరుకుంటున్న వేళ కరోనా పుట్టిల్లు చైనాలో మరొక కొత్త వైరస్ అలజడి రేపుతోంది. చైనా స్కూళ్ల ద్వారా గుర్తించని ఒక న్యుమోనియా వ్యాప్తి చెందుతోంది. ఊపిరితిత్తుల వాపు, తీవ్రమైన జ్వరంతో పాటు అసాధారణ లక్షణాలు పిల్లల్లో కనిపిస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. అయితే, సాధారణ దగ్గు, ఫ్లూ, ఆర్ఎస్వీ, ఇతర శ్వాసకోశ వ్యాధుల లక్షణాలు లేవని చెబుతున్నారు. ఈ వైరస్ కారణంగా ఆసుపత్రుల్లో చేరుతున్న పిల్లల సంఖ్యను చూస్తుంటే కొవిడ్ 19 నాటి పరిస్థితులు గుర్తుకు వస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. ఈ పరిస్థితి పట్ల చైనా ఆరోగ్య వ్యవస్థ కలవరం చెందుతోంది. ఒక్కసారిగా పెద్ద సంఖ్యలో పిల్లలు అనారోగ్యానికి గురి కావడంతో తల్లిదండ్రులు హాస్పిటల్స్‌కు తీసుకువెళుతున్నారు. రోగులు పెద్ద సంఖ్యలో వస్తుండడంతో బీజింగ్, లియానింగ్ ప్రావిన్స్‌లలోని ఆసుపత్రులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. ఆసుపత్రుల వనరులు అడుగంటే స్థితికి చేరుకుంటున్నాయని మీడియా రిపోర్టులు సూచిస్తున్నాయి.

కాగా, కొత్త రకం న్యుమోనియా వ్యాప్తి కారణంగా పాఠశాలలు మూసివేయవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయని స్థానిక మీడియా రిపోర్టులు పేర్కొంటున్నాయి. ప్రపంచవ్యాప్తంగా మనుషులు, జంతువులలో వ్యాధుల వ్యాప్తిని గుర్తించే ఓపెన్– యాక్సెస్ నిఘా ప్లాట్‌ఫారమ్ ప్రోమెడ్ ఈ విషయాన్ని వెల్లడించింది. చైనా ఇంకా నిర్ధారించని న్యుమోనియా పిల్లలను ప్రభావితం చేస్తోందని మంగళవారం అప్రమత్తత ప్రకటించింది. ఇది ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తోందని తెలిపింది. న్యుమోనియా విస్తృతంగా సోకుతోందని, వ్యాపించడం ఎప్పుడు ప్రారంభమైందో స్పష్టంగా చెప్పలేమని ప్రోమెడ్ రిపోర్ట్‌లో పేర్కొంది. చాలా మంది పిల్లలు ఇంత త్వరగా ప్రభావితం కావడం అసాధారణమని వివరించింది. అయితే, ఈ వైరస్ పెద్దలకు కూడా వ్యాపిస్తోందా? లేదా? అనేది పేర్కొనలేదు. ఇది మరొక మహమ్మారి అని అంచనా వేయడం తొందరపాటే అవుతుందని, కానీ, వైరాలజిస్ట్‌లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ప్రస్తావించింది. కాగా, కరోనాకు ముందు కూడా ప్రోమెడ్ ఇదే విధంగా హెచ్చరించింది. వైరస్ వ్యాపించక ముందే 2019 డిసెంబర్ చివరలో ఒక రిపోర్ట్ ద్వారా హెచ్చరించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థలోని వివిధ ఉన్నత స్థాయి అధికారులతో పాటు వైద్య నిపుణులు, శాస్త్రవేత్తలను అప్రమత్తం చేసింది. ఆ తరువాత దానిని కరోనాగా గుర్తించారు. ప్రపంచం మొత్తం ఏ విధంగా ఇబ్బంది పడిందో అందరికీ విదితమే.

## మోడీపై అనుచిత వ్యాఖ్యల ప్రభావం
# రాహుల్‌కు ఈసీ నోటీసులు

● మోడీపై పనౌతీ (దుష్టశక్తి) వ్యాఖ్యలు చేసిన రాహుల్ ● రాహుల్ వ్యాఖ్యలపై ఈసీకి బీజేపీ నేతల ఫిర్యాదు ● రేపటిలోగా వివరణ ఇవ్వాలని రాహుల్‌కు ఈసీ ఆదేశం




న్యూఢిల్లీ : రాజస్థాన్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముగిసే వేళ కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి షాక్ ఇచ్చింది. ప్రధాని మోడీని ఉద్దేశించి రాజస్థాన్ ఎన్నికల ప్రచారంలో ఆయన చేసిన వ్యాఖ్యలపై అందిన ఫిర్యాదుపై స్పందించింది. దీనిపై వివరణ ఇవ్వాలని కోరుతూ రాహుల్‌కు ఈసీ నోటీసులు పంపింది. వరల్డ్ కప్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌కు ప్రధాని మోడీ వెళ్లడంపై రాహుల్ చేసిన పరోక్ష వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి. రాజస్థాన్‌లో తాజాగా ప్రచారంలో పాల్గొన్న రాహుల్ గాంధీ ప్రధాని మోడీపై పరోక్ష వ్యాఖ్యలు చేశారు. అహ్మదాబాద్‌లో వరల్డ్ కప్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో కుర్రాళ్లు బాగా ఆడుతున్నారని, అదే సమయంలో అక్కడికి ఒక పనౌతీ (దుష్ట శక్తి) వచ్చిందని అన్నారు. అంతే భారత్ ఓటమి పాలైందని రాహుల్ వ్యాఖ్యానించారు. దీంతో రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈసీని ఆశ్రయించారు. ప్రధాని మోడీపై చేసిన పనౌతీ వ్యాఖ్యకు వివరణ ఇచ్చేందుకు శనివారం వరకు రాహుల్‌కు ఈసీ గడువు ఇచ్చింది. శనివారమే రాజస్థాన్‌లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగవలసి ఉంది. అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాజస్థాన్‌లో తన ప్రచారంలో రాహుల్ గాంధీ ఇతర అవమానకరమైన పదాలను ఉపయోగించారని, ధ్రువీకరించని ఆరోపణలు చేశారని బీజేపీ తన ఫిర్యాదులో పేర్కొన్నది. ఒక సీనియర్ నాయకుడికి ఇటువంటి పదజాలం తగదని ఈసీకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనితో ఈసీ రాజకీయ ప్రత్యర్థులపై నిర్ధారణ కాని ఆరోపణలు చేయడాన్ని ఎన్నికల నియమావళి నిషేధించిందని రాహుల్‌కు జారీ చేసిన నోటీసులో ఎన్నికల సంఘం పేర్కొంది. కనుక దీనిపై వివరణ ఇవ్వాలని ఆయనను ఈసీ ఆదేశించింది. ఈసీ నోటీసులకు రాహుల్ ఎలా స్పందిస్తారో శనివారం తేలనుంది.

## నేడు రూ.300/- ప్రత్యేక ప్రవేశ దర్శన,
# వసతి టికెట్ల కోటా విడుదల



తిరుమల మేజర్ న్యూస్: భక్తుల సౌకర్యార్థం 2024 ఫిబ్రవరి నెలకు సంబంధించిన రూ.300/- ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను శుక్రవారం ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్లైన్లో విడుదల చేయనుంది. అదేవిధంగా తిరుమల, తిరుపతిలోని గదుల కోటాను శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు ఆన్లైన్లో విడుదల చేస్తారు. భక్తులు ఈ విషయాన్ని దృాఎష్టిలో ఉంచుకుని వెబ్సైట్లో ముందస్తుగా దర్శన టికెట్లు, గదులను బుక్ చేసుకోవాలని ప్రకటనలో టిటిడి తెలియజేశారు.

**ఈనెల 27న శ్రీవారి సేవ కోటా విడుదల**

శ్రీ వెంకటేశ్వర స్వామి వారి మినీ బ్రహ్మోత్సవం 2024 ఫిబ్రవరి 16న రథసప్తమి పర్వదినానికి సంబంధించిన శ్రీవారి సేవ స్లాట్లను ఈనెల 27న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్లైన్లో విడుదల చేయనుంది. 18 నుండి 50 ఏళ్ల వరకు వయోపరిమితి ఉన్నవారు మాత్రమే ఈ స్లాట్లను బుక్ చేసుకునేందుకు అర్హులు. అదేవిధంగా, తిరుమల, తిరుపతిలో భక్తులకు స్వచ్ఛంద సేవ చేసేందుకు గాను 2024 జనవరి, ఫిబ్రవరి నెలలకు సంబంధించిన శ్రీవారి సేవ, నవనీత సేవ కోటాను ఈనెల 27న మధ్యాహ్నం 12 గంటలకు విడుదల చేస్తారు. అదేరోజు మధ్యాహ్నం 3 గంటలకు పరకామణి సేవ కోటాను టీటీడీ విడుదల చేయనుంది. ఈ సేవలను .. వెబ్సైట్లో భక్తులు బుక్ చేసుకోవచ్చని తెలిపారు.



# మేఘాకు గ్యారెంటీ పచ్చి అబద్ధం

**ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి**

గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : టీడీపీ దోపిడీ గురించి మాట్లాడటం గజదొంగే.. దొంగ, దొంగ అని అరిచినట్లుందని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్రెడ్డి అన్నారు. గురువారం ఆయన తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ మేఘా సంస్థకు ప్రభుత్వ గ్యారెంటీ ఆరోపణ ముమ్మాటికీ అబద్ధమన్నారు. రుణానికి సంబంధించిన పూర్తి బాధ్యత మేఘా సంస్థదే. ప్రభుత్వానికి సంబంధం లేదని మంత్రి స్పష్టం చేశారు. ఆరోగ్యశ్రీపై టీడీపీ వెచ్చించింది రూ.5,177 కోట్లు మాత్రమే. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం పెట్టిన ఖర్చు రూ.9,514.84 కోట్లు. చంద్రబాబు కళ్లల్లో పడటం కోసం ఓ వ్యక్తి ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారు. అర్థం లేని ఆరోపణలతో విమర్శిస్తున్నారు. మేఘా కంపెనీ ప్రభుత్వ గ్యారెంటీతో రూ. 2000 కోట్లు అప్పు తెచ్చుకుందని అర్థం లేకుండా ఆరోపించారు. దోచుకోవడానికే ఇలా చేశారని వితండవాదం చేశారు. గ్యారంటీ లెటర్ అంటే ఏంటో మీకు కనీస అవగాహన లేదని మంత్రి బుగ్గన మండపడ్డారు. ఈ విషయం తప్పు కాదనే ఆర్థిక అంశాలలో అవగాహన ఉన్న మాజీ ఆర్థిక శాఖ మంత్రి యనమల ఎందుకు మాట్లాడడం లేదు.?. ఏ పనీ చేయకుండా ఏదో చేస్తున్నామనేలా హైప్ చేసి స్కిల్ డెవలప్మెంట్లో రూ.241 కోట్లు దోచుకుందెవరు?. రాజధాని అమరావతి పేరుతో వేల కోట్లు సంపాదించిందెవరు?. ఇన్నర్ రింగడ్డును మెలికలు తిప్పి అక్రమాలకు పాల్పడిందెవరు?. మా ప్రభుత్వ సంక్షేమ విధానాలు, పరిపాలన మీద ఉన్న అభిమానాన్ని,నమ్మకాన్ని దెబ్బతీయాలనేకుట్రచేస్తున్నారు.

# బీఆర్ఎస్‌కు 70 నుంచి 82 సీట్లు

**● కాంగ్రెస్ అంతా గతం ● టిఆర్ఎస్ అంటే భవిష్యత్తు ● ఎవరైనా సుస్థిరమైన సర్కారులని కోరుకుంటారు ● మా పార్టీ వల్లే అది సాధ్యం ● బిజెపి, కాంగ్రెస్‌తో ఒరిగేది ఏమీ లేదు ● మా పాలన పరిపాలన బ్రహ్మాండం ● అలాంటప్పుడు మమ్మల్ని ఎందుకు ప్రజలు కాదనుకుంటారు ● రాష్ట్ర మంత్రి కేటీఆర్**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్రం అస్తవ్యస్తమవుతుందని శ్రీ కల్వకుంట్ల తారక రామారావు స్పష్టం చేశారు. ఒక రాష్ట్రం బాగుపడాలంటే రాజకీయ సుస్థిరత అనివార్యమని పేర్కొన్నారు. పరిపాలన సజావుగా సాగాలంటే, రాష్ట్ర అభివృద్ధి , సంక్షేమం గాడిన పడాలంటే రాజకీయ సుస్థిరత ఉండాల్సిందే అని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన గురువారం రాష్ట్రంలో జరిగిన వివిధ ప్రచార కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో పొరపాటున అధికారంలోకి వస్తే ఆరు నెలలకు ఒకసారి ముఖ్యమంత్రి మారతారని వ్యాఖ్యానించారు .రిమోట్ కంట్రోల్ ఢిల్లీలో ఉంటుందని వ్యాఖ్యానించారు.అలాంటప్పుడు తెలంగాణ ఆకాంక్షలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏ విధంగా అడ్డం పడుతుందని ప్రశ్నించారు. రాజకీయ అనిశ్చితి రాకుండా ఉండాలంటే భారత రాష్ట్ర సమితి పార్టీని మూడోసారి అధికారంలోకి తేవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనే తమ ప్రధాన ప్రత్యర్థి అని కేటీఆర్ అన్నారు. అయితే, చివరకు గెలిచేది మాత్రం బీఆర్ఎస్సే అని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్కు 70 నుంచి 82 సీట్ల మేర వస్తాయని చెప్పారు. తెలంగాణ సమాజం బీఆర్ఎస్ను కోరుకుంటోందని, కేసీఆర్ మరోసారి సీఎం పదవి చేపట్టి హ్యాట్రిక్ కొడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. పొరపాటున తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రియల్ ఎస్టేట్ ధమాల్ అవడం ఖాయమన్నారు. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ వాళ్లు ప్రతి ఆరునెలలకో సీఎంను మారుస్తుంటారని, అలాంటి పరిస్థితుల్లో స్థిరమైన పాలన ఎలా ఇవ్వగలరని ప్రశ్నించారు. అదే సమయంలో పాలనాపరమైన నిర్ణయాలను సైతం త్వరితగతిన తీసుకోలేరని వ్యాఖ్యానించారు. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బెంగళూరులో రియల్ ఎస్టేట్ రంగం 28 శాతం మేర పడిపోయినట్లు నివేదికలు చెబుతున్నాయన్నారు. అదే సమయంలో హైదరాబాద్లో రియల్ ఎస్టేట్ రంగం శరవేగంగా పెరుగుతోందని వెల్లడించారు. సంక్షేమాన్ని కడుపునిండా చేస్తూ పేదల్ని, పెద్దల్ని అందరినీ ఏకకాలంలో సంతృప్తి పరుస్తున్న ప్రభుత్వం అని పేర్కొన్నారు.పర్ఫార్మింగ్ గవర్నమెంట్ అనేది చాలా ముఖ్యమని మంచిగా పనిచేసే వాళ్లని వదులుకోవాలని ఎవరూ కోరుకోరన్నారు. కేసీఆర్ మీ జేబులో ఉన్న వంద రూపాయి నోటు లాంటోడని,కింద రోడ్డుమీద ఏదో చిల్లర కనిపిస్తే దాని కోసం ఆశపడితే జేబులో ఉన్నది పోతుందన్నారు. కొన్ని విషయాలు మన దగ్గర ఉన్నప్పుడు దాని విలువ తెలియదని ,ఇవాళ మొత్తం భారతదేశం పరిస్థితి చూసుకుంటే ఇంత వేగంగా మౌలిక వసతుల కల్పన చేసిన ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. తాగునీరు, కరెంట్, సాగునీరు ఇలా అన్నింటినీ ఎంతో వేగంగా ప్రజలకు అందించినది బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. ఏ రాష్ట్రమైనా ముందుకు పోవాలి.అందులోనూ ఓ కొత్త రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే బలమైన నాయకత్వం, స్థిరమైన ప్రభుత్వం ఉండాలి. అది ఏ కాంగ్రెస్ వల్లో, బీజేపీ వల్లో అయ్యే పని కాదు. కేవలం బీఆర్ఎస్ వల్ల మాత్రమే అది సాధ్యం. ఒక విజన్ ఉన్న నాయకత్వం కేవలం బీఆర్ఎస్ మాత్రమే.అన్నింటికీ మించి కాంగ్రెస్ అనేది గతం.బీఆర్ఎస్ భవిష్యత్తు. వర్తమానమూ భవిష్యత్తూ రెండూ ప్రత్యామ్నాయంగా అవగాహన ఉన్న పార్టీ బీఆర్ఎస్. భవిష్యత్తును ఆశించేవారు, భవిష్యత్తు మెరుగ్గా ఉండాలని కోరుకునే వారు బీఆర్ఎస్కు ఓటు వేయాలిఅంటూ కల్వకుంట్ల తారక రామారావు పిలువునిచ్చారు.



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో

# హోంమంత్రి తానేటి వనిత



కొవ్వూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : చాగల్లు మండలం చాగల్లు గ్రామంలో చాగల్లులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రాష్ట్ర హోం విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత నిర్వహించారు. గురువారం 164వ రోజు కార్యక్రమంలో భాగంగా చాగల్లు సచివాలయం – 4 పరిధిలో ఆమె పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా చాగల్లు మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల ను పరిశీలించారు. అక్కడ విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న జగనన్న గోరుముద్ద, అమ్మ ఒడి, విద్యా కానుక కార్యక్రమాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఫ్యామిలీ ఫిజిషియన్ విధానాన్ని పరిశీలించారు. వైద్యం అందుకుంటున్న రోగుల వైద్య పరిస్థితి పై ఆరా తీశారు. కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి సీఎం వైయస్ జగన్ నాలుగున్నరేళ్ల పాలనలో అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికుల నుంచి వచ్చిన మౌలిక వసతుల కల్పన, రోడ్లు, డ్రైన్ల సమస్యలపై సంబంధిత అధికారులను పిలిచి ఆదేశాలు జారీ చేశారు. ఇంటింటికి వెళ్లి జగనన్న ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను కుటుంబ సభ్యులకు వివరించారు. వారు పొందిన లబ్ధి వివరాలతో కూడిన సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన కరపత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా తానేటి వనితకు ప్రజలంతా హారతులు పట్టి, పూలతో స్వాగతాలు పలికారు. ఈ సందర్భంగా హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యతను ఇస్తుందని తెలిపారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా అర్హత ఉండి ఏ సంక్షేమ పథకం అందకపోయిన తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ప్రజల వద్దకు వెళ్తుంటే జగనన్న పాలన గురించి చాలా ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. అలాగే నియోజకవర్గాన్ని కూడా అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. అవినీతి రహిత పాలన అందించడమే కాకుండా మీకు అందరికీ తోడు నీడగా నిలుస్తున్నజగనన్నకి మీరంతా బాసటగా నిలవాలని, మీ అందరి దీవెనలు, ఆశీర్వాదాలు అందచేయాలని, మళ్లీ మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ని చేయాలని ఆమె కోరారు. గతంలో ఏ ప్రభుత్వంలో కూడా చూడని గొప్ప పరిపాలనను చూస్తున్నామని ఆనందాన్ని వ్యక్తం చేసారు. సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థ ద్వారా కుల, మత, ప్రాంత, రాజకీయాలకు అతీతంగా అందరికీ సంక్షేమం అందిస్తున్నామన్నారు. సంక్షేమ పథకాలను ఇళ్ల వద్దకే చేరుస్తున్న ఘనత జగన్ దే అని హోంమంత్రి తానేటి వనిత స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



# మావోయిస్టులపై పోలీస్ ఫోకస్

**● పోలింగ్‌కు ముందు విధ్వంసానికి పథక రచన ● పోలీసులకు అందిన సమాచారం ● కూంబింగ్ చర్యలు ముమ్మరం**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:: తెలంగాణ రాష్ట్రంలో హోరాహోరీ గా సాగుతున్న ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ పోలీస్ యంత్రాంగానికి కత్తి మీద సాము లాగా మారింది. ఎన్నికల కమిషన్ ఆదేశాల నేపథ్యంలో పోలీసులు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు పాటిస్తున్నారు. అయినప్పటికీ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ఘర్షణ పూరిత వాతావరణం నెలకొన్నది. ఎక్కడికక్కడ రంగంలోకి దిగుతున్న పోలీసులు నష్ట నివారణ చర్యలు చేపడుతున్నారు. ఈ పరిస్థితులు ఇలా ఉండగానే పోలీసులకు మావోయిస్టుల రూపంలో మరో సవాల్ ఎదురైంది. ఇప్పటికేఝ తెలంగాణ ఎన్నికల వేళ ఒకపక్క శాంతిభద్రతల పరిరక్షణపై దృష్టి సారించిన పోలీసులు, మరొక తెలంగాణ రాష్ట్రంలో మావోయిస్టుల కదలికల పైన ముమ్మరంగా ఫోకస్ పెట్టారు. ప్రస్తుతం ఎన్నికల సమయంలో మావోయిస్టుల కదలికలు తెలంగాణ రాష్ట్రంలో తీవ్ర కలకలం రేపాయి. దీంతో తెలంగాణ-ఛత్తీస్ గఢ్ సరిహద్దుల్లో పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. అటవీ ప్రాంతాలను, ఏజెన్సీ ప్రాంతాలను పోలీసులు జల్లెడ పడుతున్నారు.

రాజకీయ నేతలు, పోలీసులు టార్గెట్గా మావోయిస్టులు భారీ స్కెచ్ వేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఎన్నికల వేళ విధ్వంసం సృష్టించేందుకు ప్లాన్ వేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాలలో అడుగడుగూ క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు ఎన్నికలు జరుగుతున్న ఇతర రాష్ట్రాలలోనూ ఎన్నికలను బహిష్కరించాలని మావోయిస్టులు ఇప్పటికే పిలుపునిచ్చారు. తాజాగా పార్టీ యాక్షన్ టీ లను రంగంలోకి దింపినట్లు ములుగు జిల్లాలో కొన్ని పోస్టర్లు వెలిశాయి. ఈ నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఛతీస్గడ్‌లో ఎన్నికలకు మూడు రోజుల ముందు మావోయిస్టులు కౌసల్వార్ ప్రాంతానికి వచ్చిన బిజెపి నేత రతన్ దూబే ను పోలీస్ ఇన్ ఫార్మర్ అదే పార్టీకి చెందిన బిర్జు తారమ్ ను కాల్చి చంపారు.ఇక రాష్ట్రవ్యాప్తంగా 614 పోలింగ్ స్టేషన్లను మావోయిస్టు ప్రభావిత పోలింగ్ స్టేషన్ లుగా గుర్తించిన ఎన్నికల అధికారులు అక్కడ భద్రతను కట్టుదిట్టం చేశారు. మావోయిస్టులను పట్టుకునేందుకు కూంబింగ్ ఆపరేషన్లు కొనసాగిస్తూ, డ్రోన్ కెమెరాలతో అటవీ ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నారు.ఇప్పటికే పలువురు రాజకీయ నాయకులకు బెదిరింపు లేఖలు రాస్తున్న మావోయిస్ట్ పార్టీ యాక్షన్ టీమ్ కదలికలతో పోలీసులు అప్రమత్తం అయ్యారు. ఇటీవల మావోయిస్ట్ పార్టీ బీఆర్ఎస్కు వ్యతిరేకంగా పోస్టర్లు కూడా వేసింది. ఈ క్రమంలో మావోయిస్ట్ యాక్షన్ టీమ్ పేర్లను సైతం విడుదల చేశారు.ఎన్నికల హడావిడిలో భాగంగా ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్న నాయకులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా దండకారణ్యం అటవీ సరిహద్దు జిల్లాల రాజకీయ నాయకులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. ఏజెన్సీలో విస్తృతంగా పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు.

# అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?

**● రేవంత్‌కు మాధవరం కృష్ణారావు సవాల్ ● రేవంత్ రెడ్డి విమర్శలు తిప్పి కొట్టిన మాధవరం కృష్ణారావు ● ఎంపీగా గెలిపిస్తే ఏమి చేశావు? ● కనీసం నియోజకవర్గంలో ఎన్నిసార్లు అడుగు పెట్టావు? ● అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, నాపై విమర్శలా?**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అభివృద్ధిపై పిసిసి అధ్యక్షుడు, పార్లమెంట్ సభ్యుడు రేవంత్ రెడ్డి సిద్ధమా అని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సవాల్ విసిరారు. ఎన్నికల సందర్భంగా కూకట్ పల్లిలో ప్రచారం నిర్వహించి అసత్యపు ఆరోపణ చేస్తూ విమర్శలు చేశారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ఎంతగానో అభివృద్ధి చెంది దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు, గ్రేటర్ హైదరాబాద్ తోపాటు కూకట్ పల్లి నియోజకవర్గంలో సైతం 60 ఏళ్ల నుండి జరగని అభివృద్ధి సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్ హాయంలో జరిగిందన్నారు. దమ్ముంటే అభివృద్ధిపై చర్చకు రావాలని డిమాండ్ చేశారు. కూకట్ పల్లి చరిత్రలో బాలానగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి, కైతలాపూర్ ఫ్లైఓవర్ బ్రిడ్జిలు అభివృద్ధికి ఆనవాళ్లు అన్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యునిగా గెలుపొంది నాలుగున్నర ఏళ్లయినప్పటికీ రేవంత్ రెడ్డి ఏమి అభివృద్ధి చేశారు చెప్పాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ సభ్యునిగా గెలిపిస్తే కనీసం ప్రజల సమస్యలైనా విన్నావా అని ప్రశ్నించారు. అభివృద్ధి ఘనత దేవుడెరుగు కనీసం నియోజకవర్గంలోనైనా పర్యటించావా అని ప్రశ్నించారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు సైతం ఆదర్శనీయమని, ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరుందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో అభివృద్ధి చేసిన మహిళా చిల్డ్రన్స్ పార్కులు దేశంలో మరెక్కడ లేవని ఇవి అభివృద్ధికి ఆనవాళ్ళు అన్నారు. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమాల తోనే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో భారీ ఆదిక్యంతో గెలుపొందుతామని ఈ సందర్భంగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ధీమా వ్యక్తం చేశారు.

# రైతులకు ప్రభుత్వం అండ

**● వర్షాభావ పరిస్థితుల్లో రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదు ● డిశంబరు 1 కల్లా ఖరీఫ్ పంట నష్టపోయిన రైతుల జాబితా సిద్ధం ● రబీలో ప్రత్యామ్నాయ పంటలపై ప్రణాళిక సిద్ధం, రైతుల్లో అవగాహన కల్పిస్తాం ● రాష్ట్రంలో అమలు చేస్తున్న ఇ-క్రాప్ అప్లికేషన్‌కు తొలిసారిగా స్కాచ్ అవార్డు ● రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి**

వెలగపూడి సచివాలయం, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని రాష్ట్ర వ్యవసాయ,సహకార,మార్కెటింగ్, ఆహారశుద్ధి శాఖామాత్యులు కాకాణి గోవర్ధన రెడ్డి పేర్కొన్నారు. రైతు పక్షపాతి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్నంత వరకూ రాష్ట్రంలోని రైతులు ఎవరూ ఆంధోళన చెందాల్సిన పనిలేదని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులను ధీటుగా ఎదుర్కొనేందుకు అధికారులు అందరూ ఎంతో సమర్ధవంతంగా కృషిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. సాధారణ పరిస్థితుల కంటే విభిన్నమైన వర్షాభావ పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్న దృష్ట్యా వ్యవసాయ అనుబంద శాఖల ఉన్నతాధికారులతో గురువారం వెలగపూడి సచివాలయంలో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. కరువు పరిస్థితుల నేపథ్యంలో ఎటు వంటి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలి, రైతులకు ఏ విధంగా అండగా నిలవాలనే ప్రధానమైన అజెండాతో ఈ సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. రాష్ట్రంలో ఇప్పటికే ప్రకటించిన 7 జిల్లాలోని 103 కరువు మండలాల్లో నెలకొన్న పరిస్థితులు, కరువు పరిస్థితులను దీటుగా ఎదుర్కొనేందుకు అధికారులు చేపట్టిన చర్యలను, ఖరీఫ్ పంట నష్ట అంచనా పనుల ప్రగతిని, రబీలో ప్రత్యామ్నయ ప్రణాళికల అమలు తదితర అంశాలపై మంత్రి ఈ సమావేశంలో సమగ్రంగా సమీక్షించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రకృతి పరంగా రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు, కరువును నివారించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇటు వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుని రైతులకు అన్ని విధాలుగా అండగా నిలిచేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలను చేపట్టిందని ఆయన తెలిపారు. 7 జిల్లాల్లోని 103 కరువు మండలాల్లో పంట నష్టపోయిన రైతులకు పూర్తి స్థాయిలో న్యాయం చేయడం జరుగుతుంది, అదే సమయంలో కరువు మండలాలుగా ప్రకటించని మండలాల్లో జరిగిన నష్టాన్ని కూడా ఇన్పుట్స్ సబ్సిడీ ద్వారా భర్తీ చేయడం జరుగుతుందన్నారు. రైతు బాగుండాలి, రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది అనే సిద్దాంతాన్ని నమ్మిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి రైతులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తారన్నారు.



# బిఆర్ఎస్‌కు మద్దతు తెలిపిన జమా తుల్-ఉలేమా

**● సర్వ మతమే జనహితం అని నమ్మేది బీఆర్ఎస్ ● హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో మంత్రి హరీశ్ రావు కామెంట్స్ ● బీఆర్ఎస్ పార్టీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో లౌకిక తత్వం నడుస్తుంది ● తెలంగాణ మాదిరిగా దేశంలో మరే రాష్ట్రం లౌకికవిధానంతో కలిసి పాలించటం లేదు**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సర్వమత సామరస్యం.. సర్వజనహితమే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నదని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు అన్నారు. జమా తుల్ – ఉలేమా సమితి కి మద్దతు తెలిపిన సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నుంచి తొమ్మిదిన్నరేండ్ల పాలన దాకా బీఆర్ఎస్ పార్టీని, సీఎం కేసీఆర్ను ఒకవర్గానికి ప్రతినిధిగా ప్రజలు చూడటంలేదు. అందరివాడుగా స్వీకరించి ఆదరిస్తున్నది తెలంగాణ సమాజం. -మాటల్లో తీయదనం.. చేతల్లో మోసం బీఆర్ఎస్ పార్టీ విధానం కాదని కేసీఆర్ ప్రతీ సందర్భంలోనూ నిరూపించారు. రాష్ట్రంలోని ముస్లిం మైనారిటీ సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేసింది. దేశంలో ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్న ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, కర్నాటక, ఛత్తీస్గడ్ రాష్ట్రాల బడ్జెట్ కేటాయింపులు, ఖర్చులకు తెలంగాణ కేటాయింపులు, ఖర్చులను పోల్చిచూడండి.. ఏ రాష్ట్రం కూడా తెలంగాణలాగా ముస్లిం సమాజ అభ్యున్నతికి పాటుపడింది లేదు. -కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీలు బీఆర్ఎస్తో లేదని చేస్తున్న విషప్రచారాన్ని దయచేసి తిప్పకొట్టాలన్నారు. మూడేండ్లుగా గవర్నర్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వాన్ని పాలన సవ్యంగా సాగకుండా చేస్తున్నది బీజేపీ. -కాంగ్రెస్ చెప్తున్నట్టు బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అయితే అసెంబ్లీ ఆమోదించిన ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనాన్ని, యూనివర్సిటీ బిల్లు, మెడికల్ బిల్లులను గవర్నర్ ఎందుకు ఆపుతారు? -బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే గతంలో కౌశిక్ రెడ్డి ఇటీవల దాసోజు శ్రవణ్, సత్యనారాయణ ఎమ్మెల్సీ పదవులను రాష్ట్ర మంత్రివర్గం తీర్మానం చేసి పంపితే గవర్నర్ ఎందుకు ఆమోదించలేదు? కేంద్రం నుంచి తెలంగాణకు రాజ్యాంగబద్ధంగా దక్కాల్సిన ప్రయోజనాలను కూడా దక్కకుండా బీజేపీ ఎందుకు చేస్తుందన్నారు.

వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టాలని కేంద్రం ఆదేశించినా రైతు ప్రయోజనాలే మాకు ముఖ్యమని, కేంద్రం ఇవ్వకపోయినా ఫర్వాలేదని కేంద్రంతో బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ ప్రభుత్వం బీజేపీతో ఎందుకు పోరాటం చేస్తుంది? కేంద్రం విధించిన షరతులకు తెలంగాణ ఒప్పుకోకపోవడం వల్లే దేశంలో అన్ని రాష్ట్రాలకు నిధులు ఇచ్చాం.. తెలంగాణ ఒప్పుకోలేదు కాబట్టే నిధులు ఇవ్వలేదని నిర్మలా సీతారామన్ ఎందుకు చెప్తారు? కాంగ్రెస్ పార్టీ కావాలనే బీఆర్ఎస్ పార్టీ నుంచి ముస్లిం సమాజాన్ని దూరం చేయటం కోసం బీజేపీతో సంబంధాలున్నాయని అసత్యప్రచారాలు చేస్తున్నది. ఇది పచ్చి అబద్ధం అని స్పష్టం చేశారు. ఆర్ఎస్ఎస్ మూలాలున్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడై బీజేపీ విధానాలను కాంగ్రెస్లో అమలు చేస్తున్నాడు. నిర్మల్, గోషామహల్, దుబ్బాక, ముథోల్ సహా అనేక నియోజకవర్గాల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం బలహీనమైన అభ్యర్థులను కాంగ్రెస్ పోటీలో దించింది. ఇదీ రేవంత్ రెడ్డి పన్నాగం అని అన్నారు. బీజేపీతో, కాంగ్రెస్ పార్టీ లోపాయికారి ఒప్పందం పెట్టుకొని బీఆర్ఎస్ను దెబ్బతీయటానికి ఈ ఎన్నికల్లోనే కాదు గతంలో జరిగిన ఉప ఎన్నికల ఫలితాలు చూస్తే తెలుస్తుంది. జూరాబాద్, దుబ్బాక, జూర్నగర్ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ డిపాజిట్లు కోల్పోయింది. లోపాయికారి ఒప్పందం లేకపోతే ఇదెలా సాధ్యం అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని, సంక్షేమ కార్యక్రమాలు, గంగా జమునా తెహ్జీబ్గా సహజసాన్నిహిత్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఆశీర్వదించండని కోరారు.

# కేసీఆర్‌తోనే గిరిజనులకు సాధికారత

**● రిజర్వేషన్ల పెంపుతో విద్యా సంస్థల్లో గిరిజన బిడ్డలకు పెరిగిన అడ్మిషన్లు ● సబ్ ప్లాన్ నిధులను సమర్థవంతంగా వినియోగిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ ● 3300 తండాలను గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దిన ఘనత సీఎం కేసీఆర్‌ది ● అంతర్జాతీయ గిరిజన విద్యార్థుల జూమ్ కాన్ఫరెన్సులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సీఎం కేసీఆర్ తోనే గిరిజనులకు సాధికారత కలిగిందని, రిజర్వేషన్ల పెంపుతో విద్య సంస్థల్లో గిరిజన బిడ్డలకు అడ్మిషన్లు పెరిగాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గారు తెలిపారు. సబ్ ప్లాన్ నిధులను సమర్థవంతంగా వినియోగిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, 3300 తండాలను గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దిన ఘనత సీఎం కేసీఆర్ దని స్పష్టం చేశారు. జూమ్ యాప్ ద్వారా అంతర్జాతీయ బంజారా విద్యార్థుల సమావేశంలో కవిత గారు మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతోందని చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా పూర్తి స్థాయి నిధులను వినియోగించలేదని, కానీ సీఎం కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా వినియోగిస్తోందని స్పష్టం చేశారు. ఒకవేళ ఒక ఏడాది నిధులు పూర్తిగా వినియోగంకాకపోతే ఆ నిధులు వచ్చే ఏడాదికి కూడా బదిలీ అయ్యేలా సీఎం కేసీఆర్ సబ్ ప్లాన్ కు రక్షణ కల్పిస్తూ చట్టాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీలే కాకుండా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని, అన్ని సామాజిక వర్గాల సాధికారతకు పాటుపడుతున్నామని చెప్పారు. గిరిజనులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు సీఎం ఎస్టీ ఎంటర్ ప్రేన్యూవర్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని, రూ. 2 కోట్ల రుణం కూడా ప్రభుత్వం అందజేస్తున్నదని పేర్కొన్నారు.



తెలంగాణలో గిరిజన జనాభా పెరిగినందున ఎస్టీ రిజర్వేషన్లను పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని తాము విజ్ఞప్తి చేశామని, కానీ కేంద్రం పట్టించుకోకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వమే రిజర్వేషన్లను పెంచిందని స్పష్టం చేశారు. దాంతో మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీల్లో ఎస్టీ విద్యార్థుల ప్రవేశాల సంఖ్య పెరిగిందని అన్నారు. సీఎం కేసీఆర్ తండాలను గ్రామ పంచాయతీలను చేయడం విప్లవాత్మక చర్య అని అన్నారు. 3300 తండాలను గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ పదవుల్లో, ప్రభుత్వ కాంట్రాక్టుల్లో, మెడికల్ షావుల స్థాపనలో రిజర్వేషన్లు కల్పించామని వివరించారు. స్కాలర్ షిప్ లను అందిస్తునే ఉన్నామని, ఈ విషయంలో కేంద్రం మాత్రం అనేక ఆంక్షలు విధిస్తున్నదని, అయినా స్కాలర్ షిప్ లను కొనసాగిస్తున్నామని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో వైద్య, విద్య సౌకర్యాలను మెరుగుపర్చడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తూనే ఉందని స్పష్టం చేశారు. తెలంగాణ నుంచి అనేక మంది విద్యార్థులు విదేశాలకు వెళ్లి చదువుకుంటుండడం సంతోషకరమన్నారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో అగ్రగామిగా ఎదిగిందని తెలిపారు. హైదరాబాద్ కు అనేక పెట్టుబడులు, పరిశ్రమలు వస్తున్నాయని, జిల్లాల్లో కూడా ఐటీ పరిశ్రమలు వస్తుండడం సంతోషకరమన్నారు. మౌలిక సదుపాయాలను వికేంద్రీకరణ చేస్తున్నామని చెప్పారు. వివక్ష లేకుండా పరిపాలన చేస్తున్నామని, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాలకు కూడా అభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు ఇస్తోందని, ఇలా బీఆర్ఎస్ పార్టీ సానుకూల రాజకీయాలు చేస్తున్నదని స్పష్టం చేశారు.



# ఆద్యంతరం రసవత్తరం కరీంనగరం







## చొప్పదండిలో పోటా పోటీ





ఉమ్మడి కరీంనగర్‌లోని ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానాల్లో చొప్పదండి ఒకటి. సిట్టింగ్ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్.. కారు పార్టీ అభ్యర్థిగా మరోసారి బరిలోకి దిగారు. 'నా ఊపిరి ఉన్నంత కాలం ప్రజల వెంటే ఉంటా' అని చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రచారం చేస్తున్నారు. స్థానిక బిడ్డనని, అందుబాటులో ఉండి నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నానని, ఆశీర్వదించాలని,. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులను చూసి మోసపోవద్దని,. 60 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ ఏమీ చేయలేదని . కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇక్కడిలాంటి పథకాలు ఎందుకు లేవని ప్రశ్నిస్తూ ప్రచారం సాగుతోంది. కేసీఆర్ పథకాలే తనని గెలిపిస్తాయన్న ధీమాలో ఉన్నారాయన

ఇక కమలం పార్టీ తరఫున అభ్యర్థిగా బోడిగె శోభ రంగంలో ఉన్నారు. బొడిగె శోభ 2014లో బీఆర్ఎస్ టికెట్‌పై పోటీ చేసి గెలుపొందారు కానీ ఇప్పుడు బీజేపీ అభ్యర్థిగా బరిలో ఉన్నారు.. ప్రస్తుతం నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగడం లేదు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చాలా చేశాను. ప్రజలు ఇప్పుడు మార్పు కోరుకుంటున్నారని రాష్ట్రప్రభుత్వం సమస్యలను పరిష్కరించడంఆరోపిస్తూ ప్రచారం చేస్తున్నారు.

.కాగా, , కాంగ్రెస్ నుంచి మేడిపల్లి సత్యం అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. కాంగ్రెస్ ఆరు హామీలపై ప్రజల నుంచి వచ్చిన స్పందన ఎంతో ప్రోత్సాహకరంగా ఉందని సత్యం అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గంలోని ఎండిపోయిన పొలాలకు సాగునీటి సౌకర్యాన్ని మెరుగుపరిచేందుకు కృషి చేస్తామన్నారు.

## అందరి చూపు సిరిసిల్లవైపు





ఉరిశాల నుంచి సిరిశాలగా మారుతున్న నియోజకవర్గం 'సిరిసిల్ల'. 1952లో ఏర్పడిన ఈ నియోజకవర్గంలో 16 సార్లు ఎన్నికలు జరగగా, నాలుగు సార్లు సీపీఐ, నాలుగు సార్లు టీఆర్ఎస్, మూడు సార్లు కాంగ్రెస్, రెండుసార్లు పీడీఎఫ్, రెండు సార్లు టీడీపీ, ఒకసారి ఇండిపెండెంట్ గెలిచారు. ఈ నియోజకవర్గం నుంచి సీనియర్ నాయకుడు చెన్నమనేని రాజేశ్వరరావు ఇక్కడి నుంచి ఐదు సార్లు విజయం సాధించారు. బీఆర్ఎస్ నుంచి కేటీఆర్ ఐదవ సారి బరిలో ఉండగా.. కాంగ్రెస్ నుంచి కొండం కరుణ మహేందర్ రెడ్డి, బీజేపీ నుంచి రాణి రుద్రమ రెడ్డి బరిలో ఉన్నారు.

ఉపాధి లేక నేతన్నల ఆర్తనాదాలు ఆత్మహత్యలతో మార్మోగిన సిరిసిల్ల దశదిశ మార్చేందుకు నడుం కట్టిన నేత కేటీఆర్ మరోసారితో ఆయన ఐదో సారి ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. కేటీఆర్ 2014 నుంచి 2018 వరకు, 2018 నుంచి 2023 వరకు రెండు సార్లు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు మంత్రివర్గంలో పట్టణాభివృద్ధి, ఐటీ శాఖ మంత్రిగా ఉన్నారు. మరోసారి ఆయన బీఆర్ఎస్ అభ్యర్థిగా ఇక్కడి నుంచి బరిలో ఉన్నారు. కేటీఆర్ రాకతో సిరిసిల్ల దశ తిరిగింది. చేనేతల జీవితాల్లో కొత్త వెలుగు వచ్చింది. శ్రీరాజరాజేశ్వర, అన్నపూర్ణ ప్రాజెక్టులతోపాటు మల్కపేట రిజర్వాయర్‌తో బంగారు పంటలకు నెలవైంది. అన్ని రంగాల్లో నియోజకవర్గం ప్రగతి పరుగులు పెట్టింది. మొత్తంగా సిరిసిల్ల.. సిరులఖిల్లాగా మారిందన్న నినాదంలో ప్రచారం సాగుతోంది. సిరిసిల్ల నియోజకవర్గాన్ని దేశంలోనే అత్యుత్తమ నియోజకవర్గంగా తీర్చిదిద్దారు. నియోజకవర్గంలో ఆయన చేసిన అభివృద్ధే ఆయన బలంగా చెప్పుకోవచ్చు. తాను చేసిన పనులే తానను గెలిపిస్తాయని కేటీఆర్ పూర్తి విశ్వాసంతో ఉన్నారు విద్యార్థి దశలోనే వామపక్ష భావజాలంతో ఉద్యమాల్లో పాల్గొన్నారు కేకే మహేందర్ రెడ్డి. సిరిసిల్ల నియోజకవర్గానికే చెందిన మహేందర్ రెడ్డి.. తొలి నుంచి తెలంగాణ కోసం కొట్లాడారు. ఆ క్రమంలోనే టీఆర్ఎస్‌లో చేరి.. చాలా కాలం కీలక పాత్ర పోషించారు. కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడిగా ఉండేవారు. కానీ, సిరిసిల్ల సీటు ఇస్తానని మాట ఇచ్చి మోసం చేశారనే ఆగ్రహంతో పార్టీని వీడారు. సిరిసిల్ల సీటును కేసీఆర్ తన కొడుకు కేటీఆర్‌కు ఇవ్వడంతో.. స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగారు. 2009లో స్వల్పంగా 171 ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఆ తరువాత కాంగ్రెస్ పార్టీలో చేరిన మహేందర్ రెడ్డి.. నాటి నుంచి నేటి వరకు కూడా ఆయన సిరిసిల్ల నుంచి కేటీఆర్‌పై పోటీ చేస్తూనే ఉన్నారు. ఈసారి ఖచ్చితంగా గెలిచి తీరుతానని మహేందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేస్తున్నారు.వరంగల్‌లోని నర్సింపేటకు చెందిన రాణి రుద్రమ రెడ్డి.. టీవీ న్యూస్ యాంకర్‌గా కెరీర్ స్టార్ట్ చేశారు. ఆ తరువాత కేసీఆర్ ఆహ్వానం మేరకు ఆమె తెలంగాణ ఉద్యమంలో కీలక పోషించారు. అయితే, విభేదాల కారణంగా.. టీఆర్ఎస్‌కు దూరమయ్యారు. కొంతకాలం తరువాత భువనగిరికి చెందిన జిట్టా బాలకృష్ణా రెడ్డి, రాణి రుద్రమదేవి రెడ్డి ఇద్దరూ కలిసి యువ తెలంగాణ పార్టీ ఏర్పాటు చేశారు. ఆ పార్టీకి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పని చేశారు. నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం స్థానానికి యువ తెలంగాణ పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు. ఆ తరువాత చోటు చేసుకున్న పరిణామాలతో ఆమె బీజేపీలో చేరారు. పార్టీలో చేరిన నాటి నుంచి చురుకైన పాత్ర పోషిస్తున్నారు. అందుకే బీజేపీ అధిష్టానం.. ఆమెను కేటీఆర్‌పై పోటీకి దింపింది. 2023 ఎన్నికల్లో సిరిసిల్ల బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నారు రాణి రుద్రమ దేవి రెడ్డి. ఉద్యమకారిణిగా, టీవీ న్యూస్ ప్రజెంటర్‌గా, బీజేపీ నాయకురాలిగా సుపరిచితమైన రాణి రుద్రమ.. ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తుంది. కేటీఆర్‌ను ఓడించి తీరుతానంటూ సవాళ్లు విసురుతోంది.

## సమరానికి కరీంనగర్ సై




ఉత్తర తెలంగాణ రాజకీయాలకు కేంద్ర బిందువు.. రాజకీయ చైతన్యానికి కేరాఫ్.. స్మార్ట్ సిటీ ప్రాజెక్టుతో సరికొత్త అందాలను సంతరించుకుని సుందరంగా రూపుదిద్దుకుంటున్న నగరం.. ఇప్పుడీ నియోజకవర్గంలో గెలుపు గుర్రమెవ్వరనేది సర్వత్రా ఆసక్తి కలిగిస్తోన్న అంశం. రాజకీయ చైతన్యానికి కేరాఫ్‌లా కనిపించే నియోజకవర్గం కరీంనగర్. కౌన్సిలర్ గా ,కార్పొరేటర్ గా నగర రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటూ 2009లో టీడీపీ నుంచి గంగుల కమలాకర్ తొలిసరిగా అసెంబ్లీకి ఎన్నికయ్యారు. తెలంగాణా ఉద్యమ నేపథ్యంలో టీడీపీ నుంచి వీడి బీఆర్ఎస్ లో చేరి 2014లో పోటీచేసి విజయం సాధించారు. 2009, 2014, 2018 లో వరుసగా గెలిచి... హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా ప్రస్తుతం బీఆర్ఎస్ నుంచి గంగుల కమలాకర్ టికెట్ బరిలో ఉండగా.. 4వ సారి సమరానికి సై అంటున్నారు.



నాలుగోసారి పోటీ చేస్తున్న గంగులకు.. బీజేపీ నుంచి బండి సంజయ్ పోటీనిస్తున్నారు . బీజేపీ నుండి బండి సంజయ్, ఆయన రాజకీయ గురువు పొల్సాని సుగుణాకర్ రావు ఉన్నారు. బండి సంజయ్ కుమార్, అధికార పార్టీకి ప్రధాన ప్రత్యర్థిగా ఉన్నారు. గత ఎన్నికల్లో హోరాహోరీగా సాగిన పోరులో 14 వేల ఓట్ల తేడాతో ఓటమి చెందారు. బండి సంజయ్ కార్పొరేటర్ స్థాయి నుండి ఎంపీ వరకు ఎదిగారు. యూత్‌లో యమ క్రేజ్ సంపాదించుకున్నారు బండి. కరీంనగర్ అసెంబ్లీ స్థానం నుంచి 2018 ఎన్నికల్లో హోరాహోరీ పోరులో 14 వేల ఓట్ల ఓటమి చవిచూసిన తర్వాత సానుభూతి పవనాలు బలంగా వీచాయి. ఆ తర్వాత వచ్చిన పార్లమెంట్ ఎన్నికల్లో అనుహ్య విజయం సాధించారు. అగ్ర నాయకుల దృష్టిలో పడ్డ బండి సంజయ్‌ని ఏకంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా చేసి పార్టీ పగ్గాలాయన చేతిలో పెట్టారు. ఆ తర్వాత ఆయన మూడు విడుతలగా జరిపినటువంటి మహా సంగ్రామ పాదయాత్ర బిజెపికి కొత్త ఊపును తెచ్చిపెట్టింది. కీలకంగా మారే మైనార్టీ ఓట్లతోపాటు కాంగ్రెస్ అభ్యర్థి చీల్చే ఓట్లపై.. గెలుపు ఓటములు ఆధారపడి ఉంటాయని రాజకీయ పరిశీలకుల విశ్లేషణ. కరీంనగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్ విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. బుధవారం కరీంనగర్‌లో 59వ వార్డులో పర్యటించిన ఆయన బడుగు బలహీన వర్గాలకు అందుబాటులో ఉండి సేవ చేసేందుకు అవకాశం ఇవ్వాలని నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. దేశంలోని పెద్దపెద్ద సర్వేలు తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ అని చెప్తున్నాయన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ కార్డులో అభ్యర్థి సంతకం పార్టీ ప్రెసిడెంట్ సంతకాలు ఉంటాయని తెలిపారు. గ్యారెంటీ కార్డు అనేది అప్పు పత్రం లాంటిదని, రేపు ఎలాంటి తప్పిదం జరిగిన గల్ల పట్టి అడిగే హక్కు ప్రజలకు ఉంటుందన్నారు కరీంనగర్‌లో ఒకరికి మూడుసార్లు.. మరోకరికి ఒకసారే అవకాశం ఇచ్చారని.. ఈ ఒక్కసారి తనకు అవకాశం ఇవ్వాలని పురుమల్ల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

## మానకొండూరు మహారాజ్ ఎవరో?





మానకొండూరు నియోజకవర్గం 2009లో జరిగిన నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా ఎస్సీ రిజర్వుడ్‌గా ఉంది. ఇక్కడ గత రెండు ఎన్నికల్లోనూ గెలుపొంది సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న రసమయి బాలకిషన్.. బీఆర్ఎస్ నుంచి హ్యాట్రిక్ కొట్టాలని ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే మ్ముకున్న క్యాడర్ ఓవైపు పార్టీని వీడుతుంటే మరోవైపు అధికారంలోకి వచ్చి పదేళ్లు గడిచినా ఇంకా పలు హామీలు నెరవేరకపోవడం రసమయి గెలుపునకు ఆటంకంగా మారుతున్నాయనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఓవైపు పార్టీ క్యాడర్ ఇతర పార్టీలకు వలస వెళ్తుండగా మరోవైపు గత ఎన్నికల్లో ఇచ్చిన పలు హామీలు పూర్తిస్థాయిలో నెరవేరకపోవడం బీఆర్ఎస్ పార్టీకి ప్రతికూలంగా పరిణమించే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సీఎం కేసీఆర్ పైనే అన్ని ఆశలు పెట్టుకుని ప్రచారం చుఏస్తున్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎండగడుతూ బీజేపీ ఛార్జ్‌షీట్ మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ బీజేపీ నుంచి. పోటీలో ఉన్నారు. 2009లో ఆరెపల్లి మోహన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మానకొండూర్ అసెంబ్లీ స్థానంలో పోటీకి నిలిచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత 2014లో జరిగిన ఎన్నికల్లో ఆయన ఓడిపోయారు. 2019 పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ లో చేరారు. అయితే ఈ సారి పార్టి టిక్కెట్ ఇచ్చే అవకాశాలు లేక పోవటంతో బిజేపి కండువా కప్పుకున్నారు. అయితే 'తెలంగాణ సమాజం' బీజేపీకి మద్దతు ఇస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నుంచి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ రసమయికి పోటీగా బరిలో నిలిచారు. అ సెంబ్లీ ఎన్నికల్లో ఒక్కసారి ఆశీర్వదిస్తే ప్రజల కష్ట నష్టాలలో వెన్నంటి ఉంటానని చెప్తూ ప్రచారం చేస్తున్నారాయన. అభివృద్ధే ధ్యేయంగా ఆరు గ్యారంటీ పథకాలను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావటం ఖాయమని ప్రచారం హోరెత్తిస్తున్నారు.

## హుజురాబాద్‌లో త్రిముఖ పోరు ఎవరికి లాభం





గతంలో కమలాపూర్‌గా ఉండి 2009 డీలిమిటేషన్‌లో భాగంగా ఏర్పడిన నియోజకవర్గం హుజురాబాద్. రాజకీయాల్లో అపార అనుభవం ఒకరిది...అధికార పార్టీ అండదండ మరొకరిది...వారసత్వ రాజకీయాలు మరొకరివి.. వెరసి కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో రాజకీయాలు రోజుకో కొత్తమలుపు తిరుగుతున్నాయి. 2004 నుంచి వరుసగా ఏడుసార్లు విజయం సాధించిన ఈటల రాజేందర్. 2021 వరకు కేసీఆర్ కేబినేట్ లో మంత్రిగా పనిచేసిన అనుభవంతో పాటు బీఆర్ఎస్ లో నంబర్ 2 గా పేరుతెచ్చుకున్న ఈటెల ,కేసీఆర్ తో వచ్చిన విభేధాలతో తన పదవికి రాజీనామ చేసి పార్టీ మారి బీజేపీలో చేరి ఉపఎన్నికల్లో మళ్లీ గెలుపొందారు. . బీజేపీలోనూ అదే టెంపో కొనసాగిస్తున్నారు.

క్రికెట్ క్రీడాకారుడిగా రాష్ట్ర ప్రజలకు సుపరిచితుడైన పాడి కౌశిక్ రెడ్డి,2018 సంవత్సరంలో హుజురాబాద్ నియోజకవర్గం నుండి కాంగ్రేస్ పార్టీ అభ్యర్థిగా ఈటెల రాజేందర్ పై పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అనంతరం జరిగిన రాజకీయ సమీకరణల్లో ఈటెల బీఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేయగానే కౌశిక్ రెడ్డి కేసీఆర్ సమక్షంలో ఆ పార్టీలో చేరి 2021 లో జరిగిన హుజురాబాద్ ఉపఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి మద్దతుగా నిలిచి ఎన్నికల్లో తన వంతు పాత్ర పోషించారు. కౌశిక్ రెడ్డి చేసిన కృషికి ప్రతిఫలంగా కేసీఆర్ ఎమ్మెల్సీ పదవిని కట్టపెట్టడంతో ఈటెలకు సరైన పోటీ పాడి.. అనే పేరుతెచ్చుకున్నారు.ఈటెల మాటలకు వెనువెంటనే కౌంటర్ ఇస్తు బీఆర్ఎస్ క్యాడర్ ఇతర పార్టీలకు వెళ్లకుండా కృషి చేస్తున్న పాడిని ఈ అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థిగా బీఆర్ఎస్ ప్రకటించింది. ఈటలకు సరైన పోటీ అనేది ఒక అంశమైతే, స్థానికంగా రెడ్డి సామాజిక వర్గానికి ఉన్న బలాబాలలు, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి సహకారం,అధికార పార్టీ అండదండలతో ఈ సారి ఖచ్చితంగా బయటపడతామనే ఊహల్లో పాడి కౌశిక్ రెడ్డి ముందుకు సాగుతున్నారు. హా

కాంగ్రెస్ నుంచి మూడు తరాలుగా హుజురాబాద్ నియోజకవర్గంలో సుపరిచితులైన ఒడితెల కుటుంబం నుండి ఈ సారి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అధిష్టానం ప్రణవ్ బాబును బరిలో నిలిపింది. కేసీఆర్‌కు ఎంతో సన్నిహితంగా ఉండే కెప్టెన్ లక్ష్మీకాంతరావు అన్న రాజేశ్వర రావు మనవడే ప్రణవ్ బాబు. హుజూరాబాద్‌తో పాటు హుస్నాబాద్ నియోజకవర్గంపై వొడితల కుటుంబానికి మంచి పట్టుంది. ప్రణవ్ తాత వొడితల రాజేశ్వర రావు హుజూరాబాద్ నుంచి ఓ సారి ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, రాజ్యసభ సభ్యుడిగానూ సేవలందించారు. లక్ష్మీకాంతరావు కుమారుడు సతీష్‌బాబు ప్రస్తుతం హుస్నాబాద్ ఎమ్మెల్యేగా ఉండటం విశేషం. . త్రిముఖ పోటీ కారణంగా ఎవరికి ప్రయోజనం కలుగుతుందనే అంశం చర్చనీయాంశంగా మారింది.

## హుస్నాబాద్ లో పోరు గరం గరం





2009లో పునర్విభజన తర్వాత ఇందుర్తి.. హుస్నాబాద్ నియోజకవర్గంగా మారింది. రెండు సార్లు బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యే సతీష్ కుమార్.. హ్యాట్రిక్ దిశగా అడుగులు వేస్తున్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంను అభివృద్ధి చేశాను.. ఆశీర్వదించాలని తన ప్రచారంలో హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి,ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ ప్రజలను కోరుతున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధికి నోచుకోలేదు, వేలమంది బలిదానాలు చేసుకున్నారు, కొట్లాడి తెలంగాణ తెచ్చుకున్నాం, అప్పుడు తెలంగాణ వచ్చేది కాదు సచ్చేది కాదని కాంగ్రెస్, బిజెపి పార్టీలు హేళన చేశాయి.ఇప్పుడు కల్లబొల్లి మాటలతో ఓట్లు దండుకోవడానికి మీ ముందుకు వస్తున్నారు. వారి మాటలు నమ్మి ఓట్లు వేస్తే రాష్ట్రం అంధకారంలోకి వెళ్తుందని ఎమ్మెల్యే సతీష్ కుమార్ ప్రజలను హెచ్చరించారు. దేశాన్ని 60 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ అలాగే బిజెపి పార్టీలు ఉమ్మడి రాష్ట్రంలో ఎందుకు అభివృద్ధి చేయలేదన్నారు.ాంగ్రెస్ నుంచి బరిలో నిలిచిన మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ హౌతీష్‌కు పోటీ ఇస్తున్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది ఏం అభివృద్ధి చేశావు అంటూ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌ను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌గౌడ్ ప్రచారం జోరుగా సాగుతోంది. హౌంగ్రెస్ కార్యకర్తలు అధైర్యపడొద్దని సూచించారు. ప్రజలు ఆశీర్వదిస్తే హుస్నాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురడం ఖాయమన్నారు. తెలంగాణ కోసం కొట్లాడిన వ్యక్తిగా హుస్నాబాద్ నియోజకవర్గ కార్యకర్తలు, ప్రజల ఆకాంక్ష మేరకు ఇక్కడి నుంచి పోటీకి చేస్తున్నట్లు వెల్లడించారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ కార్డులో అభ్యర్థి సంతకం పార్టీ ప్రెసిడెంట్ సంతకాలు ఉంటాయని తెలిపారు. గ్యారెంటీ కార్డు అనేది అప్పు పత్రం లాంటిదని, రేపు ఎలాంటి తప్పిదం జరిగిన గల్ల పట్టి అడిగే హక్కు ప్రజలకు ఉంటుందన్నారు హుస్నాబాద్ లో కాషాయ జెండాను ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్త ఓ బండి సంజయ్, ఈటెల రాజేందర్ కావాలంటూ హుస్నాబాద్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ప్రచారం చేస్తున్నారు. హౌఆనాటి నుండి ఇప్పటి వరకు హుస్నాబాద్లో జరిగిన అభివృద్ధి ఏమి లేదన్నారు. గత ఎమ్మెల్యేకు అప్పటి ముఖ్యమంత్రి ప్రవీణ్ రెడ్డికి జేబులో దోస్తు అని చెబుతుండేవారు అన్నారు. ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యేకు ఎప్పుడొచ్చిన ఇంటికి వచ్చి భోజనం చేసివేళ్ళే ముఖ్యమంత్రి మీ ఆత్మీయుడు మీకు ఈ ప్రాంతం పట్ల ఎందుకింత వివక్ష అన్నారు. ఎందుకు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేదంటూ గ్రామ గ్రామాన మౌలిక వసతులు లేక ప్రజలు అల్లాడుతున్నారంటూ చేస్తున్న ప్రచారం ఆలోచింప చేస్తోంది. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే వందకు వంద శాతం అమ్ముడుపోతారు అన్నారు. అమ్ముడుపోకుండా మిగిలేది బిజేపీ పార్టీ అభ్యర్థినేనని ఆయన తెలిపారు. హుస్నాబాద్లో కాషాయజెండా రెపరెపలాడుతుందన్నారు.

## త్రిముఖ పోరుకు వేదిక వేములవాడ





ఉద్యమాల పురిటిగడ్డగా, రాజకీయ చైతన్యానికి మారుపేరుగా ఉన్న వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గం మూడు ప్రధాన పార్టీల అభ్యర్థుల మధ్య త్రిముఖ పోరుకు వేదికగా మారింది. ప్రముఖ పుణ్యక్షేత్రంగా అందరికీ సుపరిచితమైన వేములవాడ పట్టణం తొలుత సిరిసిల్ల నియోజకవర్గంలో అంతర్భాగంగా కొనసాగింది. నియోజకవర్గాల పునర్విభజన కారణంగా 2009లో శాసనసభ నియోజకవర్గంగా రూపాంతరం చెందింది. 2009 నుంచి ఒక ఉప ఎన్నికతోపాటు మూడు సాధారణ ఎన్నికల్లోనూ అధికార బీఆర్ఎస్ పార్టీకి చెందిన సిట్టింగ్ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ వరుసగా విజయాలు సాధించి నియోజకవర్గంపై తన పట్టును నిరూపించుకున్నారు. పౌరసత్వ వివాదం కోర్టులో పెండింగ్‌లో ఉన్న కారణంగా అధికార పార్టీ ఆయన స్థానంలో చల్మెడ లక్ష్మీనరసింహారావును అభ్యర్థిగా బరిలోకి దించింది. కాంగ్రెస్ నుంచి ఆది శ్రీనివాస్ , భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా చెన్నమనేని వికాస్‌రావు పోటీ చేస్తున్నారు. వివిధ పార్టీల అభ్యర్థులతోపాటు స్వతంత్రులు కలిపి మొత్తం 16 మంది ఎన్నికల బరిలో ఉన్నప్పటికీ ముగ్గురు ప్రధాన పార్టీల అభ్యర్థుల మధ్య త్రిముఖ పోటీ నెలకొంది. రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబానికి చెందిన చల్మెడ లక్ష్మీనరసింహారావు కోనరావుపేట మండలం మల్కపేట గ్రామానికి చెందినవారు. ఆయన తండ్రి ఆనందరావు గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ న్యాయశాఖ మంత్రిగా పనిచేశారు. లక్ష్మీనరసింహారావు కాంగ్రెస్ తరఫున కరీంనగర్ నుంచి రెండుసార్లు అసెంబ్లీకి, ఒకసారి శాసన మండలికి పోటీ చేసినా విజయం దక్కకపోవడంతో ఈసారి వేములవాడ నుంచి బీఆర్ఎస్ తరఫున అదృష్టం పరీక్షించుకుంటున్నారు. హౌగ్రామాల్లో తిరుగుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించి, కుల సంఘాలను చల్మెడ లక్ష్మీనరసింహారావు కలుస్తున్నారు. ఇతర పార్టీల నుంచి చేరికలపై కూడా ప్ర౽ దాన దృష్టి పెట్టిన నాయకులు పార్టీలో యువతను, ఓటర్లను చే ర్చుకుంటున్నారు..రాష్ట్రంలో ప్రతి పక్షాలకు చోటు లేదన్నారు. సాగుకు మూడు గంటల కరెంట్ చాలన్న కాంగ్రెస్‌ను బొందను పెట్టాలన్నారు. ఎన్నికల కోసమే కాంగ్రెస్ పార్టీ అలవి కానీ హామీలనిస్తూ ప్రజలను మోసం చేస్తుందని మండిపడ్డారు. రైతుబంధు వద్దంటున్న ఆ పార్టీని వచ్చే ఎన్నికల్లో చిత్తుగా ఓడించి బుద్ధిచెప్పాలని చల్మెడ లక్ష్మీనరసింహారావు పిలుపునిచ్చారు.2018లో కాంగ్రెస్ తరఫున పోటీ చేసిన ఆది శ్రీనివాస్ తన చిరకాల ప్రత్యర్థి చెన్నమనేని రమేశ్ చేతిలో నాలుగోసారి ఓటమి పాలయ్యారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ వ్యతిరేకత వెలువెత్తుతున్నదని, దీనికి తోడు ఇప్పటికి నాలుగుసార్లు ఓడిపోవడంతో ఏర్పడిన సానుభూతి, తనపై పోటీ చేస్తున్న ఇద్దరు ప్రధాన అభ్యర్థులు వెలమ సామాజిక వర్గానికే చెందిన వారు కావడంతో బీసీ నినాదం తనను ఈసారి కచ్చితంగా గట్టెకిస్తుందని ఆది శ్రీనివాస్ ఆశాభావంతో ఉన్నారు. స్థానికంగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటాడని పేరుండడం, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులు కొత్తవారు కావడం తనకు కలిసివస్తాయని నమ్ముతున్నారు. బీసీ బిడ్డనైన తనకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరుతు ఆది శ్రీనివాస్ తనకే పట్టం కట్టాలని ప్రజల్లోకి వెళ్తున్నారు.వేములవాడ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న భారతీయ జనతా పార్టీ బలగానికి తోడు కొంతకాలంగా తాను చేస్తున్న సేవా కార్యక్రమాలు తనకు విజయం సాధించి పెడతాయని బీజేపీ అభ్యర్థి డాక్టర్ చెన్నమనేని వికాస్‌రావు ఆశాభావంతో ఉన్నారు. మహారాష్ట్ర మాజీ గవర్నర్, కేంద్ర మాజీ మంత్రి చెన్నమనేని విద్యాసాగర్‌రావు తనయుడైన వికాస్‌రావు తండ్రి బాటలోనే రాజకీయ రంగప్రవేశం చేస్తూ వేములవాడ నుంచి అసెంబ్లీకి పోటీ చేసే లక్ష్యంతో ఇటీవల బీజేపీలో చేరారు. గత పార్లమెంటు ఎన్నికలలో నియోజకవర్గవ్యాప్తంగా బీజేపీకి భారీగా ఓట్లు రావడంతోపాటు పార్టీకి బలమైన క్యాడర్ ఉండడం తనకు కలిసి వస్తాయని వికాస్‌రావు ధీమాతో ఉన్నారు.

## పెద్దపల్లి పెద్దరాయుడెవరు?






వ్యవసాయం, పరిశ్రమ సమ్మిళితం పెద్దపల్లి నియోజకవర్గం. గత రెండు పర్యాయాలుగా ఇక్కడి నుంచి గెలుపొందిన ట్రినిటి విద్యా సంస్థల ఛైర్మన్ సిట్టింగ్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.. హాట్రిక్ విజయం సాధిస్తామనే ధీమాతో ఉన్నారు. హౌప్రజల బాగుకోసం అభివృద్ధికి పాటుపడే వారు కావాలా? కొట్లాలు, పచ్చని పల్లెల్లో వైషమ్యాలు రగిలించే వ్యక్తులు కావాలో విజ్ఞులైన ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని . తొమిదిన్నరేళ్లలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అగ్రస్థానంలో నిలిపానని హౌప్రచారం చేస్తున్నారు. తొమ్మిదిన్నరేళ్ల క్రితం నియోజకవర్గం ఎట్లా ఉండే.. నేడు ఎట్లా ఉందో ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేస్తున్నాం. సర్ మీరు గెలవాలి.. మీరు గెలిస్తేనే అభివృద్ధి జరుగుతుందని ప్రజలు చెబుతున్నారంటున్నారాయన. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలతో ప్రజల్లోకి వెళ్తున్నారు. తన గెలుపు ఎవరూ ఆపలేరని అంటున్నారు. అయితే ఇటీవల బీఆర్ఎస్ నుంచి పలువురు నేతలు, కాంగ్రెస్ కండువా కప్పుకుంటున్నారు. దీంతో బీఆర్ఎస్‌కు కొంత మైనస్ గా మారిపోయింది. నేతలు వెళ్లినా, కేడర్ మొత్తం తమతోనే ఉన్నారని మనోహర్ రెడ్డి చెబుతున్నారు.హౌంగ్రెస్ నుంచి బరిలో నిలిచిన చింతకుంట విజయ రమణారావు.. హెూరాహెూరీ తలపడుతున్నారు. హౌదాసరి మనోహర్‌రెడ్డి మట్టి, ఇసుక, రేకు, వడ్లను దోచుకెళ్తున్నాడని రైతుబంధు ఇస్తున్నా ప్రభుత్వం, అంతకంటే ఎక్కువ విలువైన ధాన్యాన్ని కటింగ్ చేస్తూ రైతులను మోసం చేస్తుందని కేసీఆర్ రాష్ట్రాన్ని, దాసరి మనోహర్‌రెడ్డి నియోజకవర్గాన్ని దోచుకుంటున్నారంటూ పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు హౌచారం సాగుతోంది. ఇసుక రవాణాతో గ్రామాల్లో రోడ్లు అధ్వానంగా మారాయని విజయరమణారావు పాదయాత్ర కూడా నిర్వహించారు. మొత్తానికి నియోజకవర్గంలో ఇసుక రాజకీయం వేడెక్కింది.. హౌంగ్రెస్ చెందిన ఇద్దరు, ముగ్గురు కీలక నేతలు బీఆర్ఎస్‌లో చేరారు. అయినప్పటికీ ఈసారి పెద్దపల్లిపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తానని విజయ రమణారావు అంటున్నారు.బీజేపీ నుంచి దుగ్యాల ప్రదీప్ రావు, పోటీలో ఉన్నారు. ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త గెలుపే లక్ష్యంగా పట్టుదలతో పని చేయాలని అవినీతిలో కురుకుపోయిన బీఆర్ఎస్ పార్టీని గద్దె దించి కాషాయ జెండాను ఎగరవేయాలని . పేద ప్రజల భవిష్యత్తు కోసం రామరాజ్యం తీసుకొచ్చేందుకు కార్యకర్తల ఆశయం, సంకల్పం గట్టిగా ఉండాలని కోరుతూ ప్రచారం చేస్తున్నారు. లంగాణలో సిద్ధాంతాలు, విధివిధానాలు లేని ఏకైక పార్టీ , ఏకపక్ష నిర్ణయాలు తప్ప ప్రజలకు ప్రయోజనం చేకూరే అంశాలు బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాల్లో లేవని ఎద్దేవా చేశారుహౌద్దపల్లి నుంచి బీఎస్పీ అభ్యర్థిగా దాసరి ఉష బరిలోకి దిగుతున్నారు. ఆమె ఖరగ్‌పూర్ ఐఐటీలో ఇంజినీరింగ్ పూర్తి చేశారు. ఐఐటీలో చదువుకొని రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. . బహుజనవాదంతో ప్రజల్లోకి వెళ్తున్నారు. సిసిల్స్ రాసి కలెక్టర్ కావాలని కలలు కన్నది. అయితే కరోనా మహమ్మారి ఆమె దృక్పథాన్ని మార్చి గ్రామానికి వచ్చేలా చేసింది. హౌగత రెండేళ్లుగా పెద్దపల్లి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్న వెనుకబడిన వర్గాలు, మహిళా ఉద్యమాలతో చురుగ్గా ఉంటున్నారు. బీసీలను అన్ని రాజకీయ పార్టీలు నిర్లక్ష్యం చేస్తున్నాయని.. దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్ కోసం పోరాడుతున్నామని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వ విధానాలు ఉన్నత వర్గాలకు, కార్పొరేట్లకు అనుకూలంగా ఉన్నాయే తప్ప పేదలకు అనుకూలంగా లేవని అన్నారు. బీఆర్ఎస్ కు ఓటేసినా.. కాంగ్రెస్ కు ఓటేసినా.. ఆ రెండు పార్టీలు ఒకటేనని, పెద్దపల్లిలో అగ్రవర్ణల ఆదిపత్యమే నడుస్తుందని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలను అనగదొక్కి వారిని పూర్తిగా రాజ్యాధికారానికి దూరం చేశారని దాసరి ఉష ప్రాచరం ఆకర్షిస్తోంది. ఎద్దపల్లిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య ప్రధాన పోరు ఉన్నప్పటికీ, బీఎస్పీ, బీజేపీ మాత్రం ఏదో అద్భుతం జరుగుతుందని ఆశతో ఉన్నాయి.

## నలుగురి మధ్య యుద్ధంలో రామగుండం






1957లో ఏర్పడిన మేడారం నియోజకవర్గం 2008 నియోజక వర్గాల పునర్విభజనలో రామగుండం నియోజకవర్గంగా ఏర్పడింది. 1957 ఏర్పడిన మేడారం నియోజకవర్గం జనరల్ కేటగిరిలో ఉండేది. ఆ తరువాత 1962 ఎన్నికల్లో కూడా ఈ నియోజవర్గం జనరల్ కేటగిరి కిందే ఉంది. అయితే 1967 ఎన్నికల్లో ఈ నియోజక వర్గం ఎస్సీ రిజర్వ్ అయింది. అప్పటి నుంచి 2008 ఉప ఎన్నికల వరకు ఈ నియోజకవర్గం ఎస్సీ రిజర్వ్ లోనే ఉంది. 2008 నియోజకవర్గాల పునర్విభజనలో మళ్లీ జనరల్ కేటగిరి కిందకు వచ్చింది. 2009 ఎన్నికల నుంచి ఈ స్థానం ఎస్సీ రిజర్వ్ రద్దు అయి, జనరల్ కేటగిరి స్థానం అయింది.రామగుండం నియోజకవర్గం.. పరిశ్రమలకు నిలయం. గత మూడు దఫాలుగా భిన్నమైన ఫలితాలు వచ్చా యి. రామగుండంలో ప్రధాన పార్టీల కంటే స్వతంత్ర అభ్యర్థులే గెలిచిన చరిత్ర ఎక్కువ. బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రస్తుత శాసనసభ్యుడు కోరుకంటి చందర్, కాంగ్రెస్ నుంచి మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్, కమలం నుంచి కందుల సంధ్యారాణి, స్వతంత్ర అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే సోమారం సత్య నారాయణ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. స్కీములంటే బీఆర్ఎస్ పార్టీ.. స్కాములంటే కాంగ్రెస్ అంటూ బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రస్తుత శాసన సభ్యుడు కోరుకంటి చందర్ ప్రచారం లో దూసుకుపోతున్నారు. ప్రజల స్పందన చూస్తేనే బీఆర్ఎస్ పార్టీ రామగుండంలో అఖండ మెజారిటీతో గెలువబోతోందని, కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్ కూడా దక్కదని , రామగుండం నియోజకవర్గంలోని ప్రజలు చైతన్యానికి మారుపేరని, ఉద్యమ నేపథ్యం కలిగిన వారని, ఉద్యమ నేలపై ఉద్యమద్రోహులు, టూరిస్టులు, దొంగల దొంగ మాటలు నమ్మబోరన్నారు..కాంగ్రెస్ నుంచి మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ పోటీ చేస్తున్నారు. నిత్యం ప్రజల మధ్యనే ఉండేందుకు పార్టీ వివిధ కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న సమస్య లపైనే ప్రధానంగా దృష్టి సారించారు వరి ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు గురించి రైతులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. అకాల వర్షాల వల్ల కలిగిన నష్టంతో పాటు ధాన్యం కొనుగోళ్లలో పెడుతున్న కోతల వల్ల మరింత నష్ట పోతున్నారు. దీనిని జీర్ణించుకోలేక పోతున్న రైతులు కొందరు ప్రభుత్వ తీరు గురించి బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రధానంగా దృష్టి సారించారుపాలకుర్తి జడ్పీటసీ సభ్యురాలు కందుల సంధ్యారాణి, బిఆర్ఎస్‌కి రాజీనామా చేయటంతో పాటు బిజెపిలో చేరి టిక్కెట్ అందు కున్నారు. ఎమ్మెల్యే కోరంటిచందర్ ఓటమే లక్ష్యంగా పనిచేస్తున్న ఆమె సామాన్య మహిళగా బిజెపి పార్టీ తరఫున పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు. అలాగే నా రాజకీయ జీవితంలో ఎప్పుడు ప్రజల కోసమే పని చేశానని గ్రామాల అభివృద్ధికి కృషి చేశానని ఇంతకు ముందు గెలిచిన నాయకులు ఏమి అభివృద్ధి చేశారో ఒకసారి ఆలోచించాలని , బిజెపి తరఫున పోటీ చేస్తున్న తనను గెలిపించి మహిళ నాయ కత్వం తీసుకురావాలని పిలుపునిచ్చారు. నేను గెలిస్తే నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసి ఇచ్చిన హామీలను అమలు చేస్తానన్నారు. బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు.. . ఇప్పుడు బిజెపికి రాజీనామా చేసిన సోమారపు సత్యనారాయణ ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్నారు.రామగుండం మొదటి మున్సిపల్ మేయర్ గా ఎమ్మెల్యేగా రామగుండం ప్రజలు నన్ను ఆశీర్వదించారని ఇప్పుడు కూడా రామగుండం ప్రజల ఆశీర్వాదంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి ఎమ్మెల్యేగా గెలుస్తానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మరి ప్రధాన పార్టీలకు అవకాశమివ్వని సింగరేణి కార్మికులు.. ఈసారి ఎవరికి పట్టం కడుతుందని చర్చ జరుగు తోంది. పూర్వ, ప్రస్తుత నియోజకవర్గంలో చూసుకుంటే.. ఇప్పటి వరకు నాలుగుసార్లు ఇండిపెండెంట్లే గెలుపొందారు. ఏం జరగనుందో చూడాలి

## జగిత్యాల పీఠం ఎవరిది?





జగిత్యాల అంటేనే చైతన్యం. ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గం. ఇది పెద్దపల్లి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోకి వస్తుందిప్రతిసారీ విలక్షణ తీర్పునిచ్చే జగిత్యాలలో ఈ సారి హెూరాహెూరీ పోరు జరిగేలా కనిపిస్తోంది. ఒక ఎమ్మెల్యే, ఇద్దరు ఎమ్మెల్సీలు ఉన్న ఈ నియోజకవర్గంలో ప్రధాన ప్రత్యర్థులపై క్లారిటీ వచ్చేసింది. రాజకీయ భీష్ముడి వంటి జీవన్‌రెడ్డి.. జగిత్యాలను కాంగ్రెస్‌కు కంచుకోటగా మార్చుకున్నారు. కానీ గత ఎన్నికల్లో.. కేసీఆర్ తనయ ఎమ్మెల్సీ కవిత స్వయంగా రంగంలోకి దిగి.. జగిత్యాలలో గులాబీ జండా ఎగిరెలా చేశారు. కాంగ్రెస్ నుంచి జీవన్‌రెడ్డి, బీఆర్ఎస్ నుంచి డాక్టర్ సంజయ్‌కుమార్, బీజేపీ నుంచి బోగ శ్రావణి బరిలో ఉన్నారు. మూడు ప్రధాన పార్టీలు నువ్వా నేనా అంటూ.. పోరాటాన్ని రక్తి కట్టిస్తున్నాయి. ఈసారి కూడా ధర్మపురి నియోజకవర్గంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యే పోటీ కనిపిస్తోంది. ఈసారి ఎన్నికల్లో త్రిముఖ పోరు నెలకొంది. బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ మరోమారు రంగంలో ఉన్నారు. అభివృద్ధి పనుల్లో ఫర్వాలేదనిపించినా స్థానిక పరిస్థితులు మాత్రం జగిత్యాల ఎమ్మెల్యే ఎం.సంజయ్కుమార్కు అనుకూలంగా కనిపించడం లేదు. ఇటీవల మున్సిపల్మాజీ చైర్పర్సన్బోగ శ్రావణి ఎమ్మెల్యేపై వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ పదవికి రాజీనామా చేయడం సంజయ్ఇమేజ్ ను కొంతవరకు దెబ్బతీసినట్లయింది, గత ఎన్నికల్లో టీఆర్ఎస్ చేతిలో 60 వేల ఓట్ల భారీ తేడాతో ఓడిన జీవన్ రెడ్డి అనంతరం గ్రాడ్యుయేట్ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచారు. స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ నిత్యం ఏదో ఒక కార్యక్రమంలో పాలుపంచుకుంఊ కాంగ్రెస్ తరపున రంగంలో ఉన్నారు. దీర్ఘకాలిక లక్ష్యాలతో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ రంగాలను జోడుగుర్రాల్లా పరిగెత్తించడమే కాంగ్రెస్ లక్ష్యమని జగిత్యాల కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. వైఎస్సార్ హయాంలో తాను ఎమ్మెల్యేగా ఉంటూ జగిత్యాలను ఎంతో అభివృద్ధి చేశానని చెప్పారాయన.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కాళేశ్వరం ప్రాజెక్ట్ పునర్నిర్మాణం చేసి తీరుతామని.. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఈసారి పది నుంచి పదకొండు సీట్లు కాంగ్రెస్‌వేనని ధీమా వ్యక్తం చేశారు జీవన్‌రెడ్డి. జగిత్యాల మున్సిపల్చైర్పర్సన్ పదవికి రాజీనామా చేసిన బోగ శ్రావణి బీజేపీ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. హౌహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, అప్పుడే మహిళా సాధికారత సాధించిన వారౌతారని, బీఆర్ఎస్ నిరుద్యోగ యువతను వాడుకొని మోసం చేసిందని ఆమె ప్రచారంలో ప్రముఖంగా చెపుతున్నారు.

## మంథని మహరాజు ఎవరో?

వేద భూమి, జ్ఞాన భూమిగా పేరొందిన నాటి మంత్రపురి.. నేటి మంథని నియోజకవర్గం.వరసగా మూడుసార్లు గెలుస్తూ వచ్చిన ఈయన టిఆర్ఎస్ ప్రభంజనానికి ఓటమి పాలు కాక తప్పలేదు అయితే 2019లో తిరిగి గెలుపొందిన శ్రీధర్ బాబు కాంగ్రెస్ నుంచి , బీఆర్ఎస్ నుంచి పుట్ట మధు, బీజేపీ నుంచి చందుపట్ల సునీల్ రెడ్డి బరిలో ఉన్నారు.

నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని, రెండు సార్లు ప్రతిపక్ష ఎమ్మెల్యేగా నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశానంటూ కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం చేస్తున్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఎక్సయిజ్ పాలసీని పునఃపరిశీలించి బెల్ట్ షాప్‌ల విషయంలో మహిళల అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి ప్రజలు అభివృద్ధి దిశగా పయనించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

మంథని నియోజకవర్గాన్ని కాంగ్రెస్ అరవై ఏండ్లు పాలించినా చేసిందేమీ లేదు. తండ్రీ కొడుకులు నలభై ఏండ్లు ఎమ్మెల్యేలుగా ఉన్నా చెప్పుకోదగ్గ పనులు చేయలేదు. కానీ, నాకు నియోజకవర్గ ప్రజలు ఒక్క అవకాశం ఇవ్వడం వల్ల ఎంతో అభివృద్ధి చేశాం. పోయినసారి నేను ఓడిపోయినా జడ్పీ చైర్మన్‌గా అవకాశం రావడం వల్లే మళ్లీ ఈ ప్రాంత అభివృద్ధి సాధ్యమైంది. అరవై ఏండ్లలో జరగని అభివృద్ధిని గడిచిన తొమ్మిదేండ్ల పాలనలో చేసి చూపించాం. ప్రజలు నాటి కాంగ్రెస్ పాలనకు.. నేటి బీఆర్ఎస్ పాలనకు తేడా గుర్తించాలి. పనిచేసే ప్రభుత్వానికి అండగా నిలువాలి. మీ మధ్యన ఉండే ఈ పేదింటి బిడ్డకు అవకాశమివ్వండి. మీ కష్టాల్లో తోడుంటా. మీ కలలను సాకారం చేస్తా.' అని మంథని అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ప్రచారంచేస్తున్నారు

నరేంద్ర మోడీ గారు, అమిత్ షా గార్ల ఆశీర్వాదంతో మంథని ప్రాంతానికి ఇండస్ట్రీస్ తీసుకొస్తా నంటూ బిజేపి అభ్యర్థి చందుపట్ల సునీల్ రెడ్డి ప్రచారం చేస్తున్నారు. మంథని ఎమ్మెల్యే గా ఈసారి గెలిపిస్తే కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ, అమిత్ షా ల సహకారంతో ఇక్కడికి ఇండస్ట్రీస్ తీసుకొస్తా,ఇక్కడి ప్రజలకే ఉపాధి కల్పిస్తా.. 20ఏండ్ల నుండి మనల్ని పట్టించుకోని కాంగ్రెస్ నాయకుడు శ్రీధర్ బాబుకి ఎందుకు మళ్ళీ ఓటు వేయాలో ఒకసారి ఆలోచించాలనోరుతున్న...కాంగ్రెస్,బి.ఆర్.స్ లను మళ్ళీ నమ్మి ఓటేస్తే మళ్ళీ మోసపోవుడే,అభివృద్ధి శూన్యం. గెలిచాక వాళ్ళు హైదరాబాద్ లో ఉంటారు,ఇక్కడేమో వాళ్ళనుచరులు రాజ్యమేలుతారు మిమ్ములను భయభ్రాంతులకు గురి చేస్తారు..





కాంగ్రెస్,బి.ఆర్.స్ హత్య రాజకీయాలు మీ కళ్ళముందే కన్పిస్తున్నాయి కావున ప్రజలు ఈసారి ఆలోచించి బిజెపి కి ఓటు వేసి మంథని అభివృద్ధి కి తోడ్పడలని విజ్ఞప్తి చేస్తున్న.. అంటూ ఆతని ప్రచారం సాగుతోంది.

